## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్ నియాజ్
**ఉపసంపాదకులు:**
ముహమ్మద్ అక్బర్

# బదర్
(Telugu)వార పత్రిక
Weekly **BADAR**
**Qadian**

సంపుటి 6
సంచిక 16
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**22 ఏప్రిల్ 2021 క్రీ, శ.**   **22 షహాదత్ 1400 హి, శ.**
**09 రమజాన్ 1442 హి, ఖ.**

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡۤا اَوۡفُوۡا بِالۡعُقُوۡدِ

ఓ విశ్వాసులారా! ఒప్పందములను పాటింపుడు . (మాయిదాహ్:2)

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡا لَا تُحِلُّوۡا شَعَآئِرَ اللّٰہِ

ఓ విశ్వానులారా! అల్లాహ్ సంకేతములను అవమాన పరచకుడు. (మాయిదాహ్:3)

**మన జమాఅత్ సభ్యులు స్వచ్ఛమైన ధార్మికతను మరియు పవిత్రతను అనుసరించుటకు నేను ఏమి చేసినచో బాగుండును అనే బాధ తీవ్రముగా నా మనస్సును కలిచివేస్తున్నది.**
**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

దేవుడు తన దాసుడికి ఎన్నడు అన్యాయం చేయడని గుర్తుంచుకొనుము. ఏ కార్యసిద్ధి కోసం తన దాసుడు వచ్చాడో ఆ కార్యము అతని ద్వారా పూర్తి గానంతవరకు అతన్ని ఈ లోకం నుండి తీసుకవెళ్ళడు. అతనికి ఒకరి శత్రుత్వం, ఒకరి శాపం ఎలాంటి నష్టాన్ని చేకూర్చలేవు.

ఈ ప్రేరణ ఇలా కల్గింది. ఎవరో ఒక + దైవవాణి తిరస్కరుడు "ఈ పరంపర అతి త్వరలోనే అంతమవుతుంది " అని అన్నట్లుగా ఒకరు నాకు తెలిపారు. **కబురత్ కలిమతన్ తఖ్రుజు మిన్ అఫ్వాహిహిం ఇన్యఖూలూన ఇల్లా కజిబ** (కహ్ఫ్: 6) ఆపై ఎంతో బాధతో ఇలా అన్నారు.

నిన్న (అనగా 22 జూన్, 1899) "మీరు ధార్మికులు కండి, ధార్మికపు అతి సూక్ష్మమార్గాలను అనుసరించినప్పుడే అల్లాహ్ మీతో ఉండును " అనే దైవవాణి పదే పదే అల్లాహ్ తాలా నుండి అవతరించినది. కావున మన జమాఅత్ సభ్యులు స్వచ్ఛమైన ధార్మికతను మరియు పవిత్రతను అనుసరించుటకు నేను ఏమి చేసినచో బాగుండును అనే బాధ తీవ్రముగా నా మనస్సును కలిచివేస్తున్నది. నేను ఎంతగా దుఆలు చేస్తున్నాననగా, దుఆలు చేస్తూ, చేస్తూ నేను బలహీనుడినై పోతుంటాను. కొన్ని సందర్భాలలో నేను సృహతప్పిపోతుంటాను, మరి కొన్ని సందర్భాలలో మరణ ఘంటికల చేరువకు వెళ్ళుతుంటాను. ఒక సమాజం దేవుని దృష్టిలో నిష్టాపరులుగా గుర్తించబడనంత కాలం వారికి దేవుని సహాయ సహకారములు ఏమాత్రం లభించవు. పవిత్ర పుటలన్నింటికి మరియు తౌరాత్, ఇంజీల్ల బోధనల సారంశం నిష్టాపరతయే. పవిత్ర ఖుర్ఆన్ ఒకే ఒక పదంలో దేవుని వైభవోపేతమైన ప్రీతిని, అభిష్టమును గూర్చి తెలిపింది. నా ఈ సమాజంలో స్వచ్ఛమైన విశ్వాసులను, ధర్మమునకు ప్రపంచంపై ప్రాధాన్యత నిచ్చువారిని, అదే విధముగా అల్లాహ్ తాలాతో దూరంగా ఉండువారిని వేరు చేయాలనే చింతనలో నేను ఉన్నాను. ఆపై కొందరికి ధార్మిక బాధ్యతలను అప్పగించి, ప్రాపంచిక సాధనలో నిమగ్నమైన మరియు రాత్రింభవళ్ళు ఈ మృత్య ప్రపంచమును పొందుటకు ప్రాణాలను సైతం లేక్కచేయని వారిని గూర్చి ఏమాత్రం ఆలోచించకూడదను కుంటున్నాను.

ఆః! నేడు దేవుడు తప్ప మరెవ్వరు కూడ మనకు తోడు లేరు. అయినవారు, అన్యులు అందరు మమ్ములను అవమానపర్చు కార్యములో తలమునకలై ఉన్నారు. మాకు ఎలాంటి కష్టాలు, ఇబ్బంధులు వస్తాయో అని రాత్రింభవళ్ళు ఎదురు చూస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో దేవుడు మనకు సహాయం చేయనిచో మనకు స్థావర మెక్కడుండును?.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 276, ప్రచురణ ఖాదియాన్ 2018)

+ మున్షి ఇలాహి భక్ష్ అకౌంటెంట్, అసాయే మూసా రచయిత.

**తమ గౌరవ మర్యాదలను పట్టించుకోకుండా తమ విద్యుక్త ధర్మమును నెరవేర్చుకుంటూ వెళ్ళినచో అప్పుడది వారిది చాలా గొప్ప త్యాగమన బడుతుంది.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు ఇలా తెల్పుచున్నారు: హజ్రత్ యూసూఫ్ అలైహిస్సలాం ను చక్రవర్తి పిలిచినప్పుడు వారి ముందు కేవలం రెండు మార్గాలే ఉండెను. ఒకటి వెంటనే వెళ్ళడం లేదా తమ సత్యం బయటపడిన తరువాత వెళ్ళడం. ఈ రెండు చర్యలు చూడడానికి భిన్నముగా ఉన్నప్పటికి అవి రెండు వివిధ కోణాల దృష్ట్యా సత్కార్యములు కావచ్చును లేదా దుష్కార్యముల కావచ్చును. అదిఎలా అనగా, ముందుగా ప్రజలు ముందుగా తమ తప్పును అంగీకరించిన తరువాతే నేను వెళ్ళుతానని హజ్రత్ యూసూఫ్ అలైహిస్సలాం తమ ఉన్నత స్థాయిని, గౌరవాన్ని ప్రదర్శిస్తూ భీష్మించి వెళ్ళకుండా కూర్చున్నచో అది కూడ దుష్కార్యము అవుతుంది. అలా కాకుండా వారు తమ స్థాయికి, గౌరవానికి భంగం కలుగకూడదని భావించి ఎలాంటి ధార్మిక ప్రయోజనం లేకున్న కూడ వెంటనే వెళ్ళినచో అది కూడ దుష్కార్యమే అనబడుతుంది. కాని వారు బయటికి రావడానికి తిరస్కరించారు. అందుకు కారణం వారు గర్వితులని కాదు. వాస్తవమేమనగా, వారు (అ) చెప్పనట్లుగానే అనగా యూసూఫ్ అలైహిస్సలాం తమ అధికారికి ద్రోహం తలపెట్టాడనే అపోహకు ఆ అధికారి గురి కాకూడదనే ఉద్దేశంతోనే వెంటనే రాలేదు. వారి(అ)లో ఉన్నటు వంటి ఈ గొప్ప భావన వలన వారి ఇట్టి చర్య ఉత్తమోత్తమ సత్కార్యమన బడుతుంది. కాని ఇందుకు మరోక కోణం కూడ గలదు. దాని దృష్ట్యా వారు వెంటనే వెళ్ళడం ఒక గొప్ప సత్కార్యముగా గుర్తించబడుతుంది. ఆ విధానాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరించారు. ఆ కోణమేమనగా, తమ విద్యుక్తధర్మమును నెరవేర్చాలనే ఆలోచనయే. ఒక ప్రవక్త లేదా ముఅల్లిమ్ ప్రజలకు ప్రచారం చేయడం కోసమే అల్లాహ్ తాలా వైపు నుండి అవతరించ బడుతారు. కావున వారు ఈ లక్ష్యము కొరకు తమ కోరికల న్నింటిని త్యాగం చేయవలసి ఉంటుంది. చివరికి ఒకవేళ గౌరవ మర్యాదలు, పేరు ప్రతిష్టలను త్యాగం చేయవలసి వచ్చినచో అందుకు కూడ వెనుకాడకూడదు. ఒక దైవ ప్రవక్త ఒకవేళ ఖైది చేయబడినచో వారు ప్రచారం చేయలేక పోతారు లేదా వారి ప్రచార పరిధి తక్కువైపోతుంది. ఈ కోణం దృష్ట్యా ఒకవేళ వారు తమ స్వేచ్ఛను చూసుకొని, నిర్దోషితత్వం నిరూపించుకోకుండానే జైలు నుండి బయటికి వచ్చి, తమ గౌరవ మర్యాదలను పట్టించుకోకుండా తమ విద్యుక్త ధర్మమును నెరవేర్చుకుంటూ వెళ్ళినచో అప్పుడది వారిది చాలా గొప్ప త్యాగమన బడుతుంది. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ యూసూఫ్ అలైహిస్సలాం ఘటనను తెల్పుచూ తమ కొరకు చివరి విధానంను ఇష్టపడ్డారు. హుజూర్ (స) ఇలా తెలిపారు: లౌ లబిస్తు ఫిల్ సిజ్న మా లబిత యూసూఫు లఅజబ్తుద్దాయి యూసూఫ్ (అ) జైలులో ఉన్నంత కాలం ఒకవేళ నేను కూడ జైలులో ఉన్నచో విడుదలకు పిలువగానే వెంటనే వచ్చేవాడని. (బుఖారి మరియు ముస్లిం, కథకుడు అబూహురైరహ్ రజియల్లాహ్ అన్హు).

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(1216) హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ రజి ఇలా ఉల్లేఖించారు: హుజూర్ (స) నమాజ్ సల్పుచున్న సమయంలో నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంను తెలుపే వాడిని, అందుకు హుజూర్ (స) నాకు సమాధానం కూడ ఇచ్చేవారు. కాని మేము ఎబిసీనియా ప్రస్థానం నుండి తిరిగి వచ్చిన తరువాత మరల నేను హుజూర్ (స) నమాజ్లో ఉండగా సలాంను తెలుపగా, ఈ సారి హుజూర్ (స) సమాధానం ఇవ్వలేదు. కాని (తరువాత) " నమాజ్ కూడ భక్తి శ్రద్ధలతో కూడినది" అని అన్నారు.

(1217) హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒక పనిమీద నన్ను పంపించారు. నేను వెళ్ళాను. నేను ఆ పనిని పూర్తి చేసుకొని వచ్చాను. ఆపై దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు చేరుకొని సలాంను తెలుపగా, హుజూర్ (స) నాకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అప్పుడు నా మనస్సులో కల్గిన ఆలోచనలు అల్లాహ్కే తెలియును. నేను నా మనస్సులో " నేను ఆలస్యం చేసినందుకే బహుశా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాపట్ల కోపంగా ఉన్నారు కావచ్చును" అని భావించాను. ఆ తరువాత మరల నేను హుజూర్ (స)కు సలాంలు తెలిపాను. అయినా కూడ హుజూర్ (స) ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. అప్పుడు నా మనస్సు ఇంకా ఎక్కువ బాధపడింది. ఆ తరువాత నేను మరల సలాంను తెలుపగా, అప్పుడు హుజూర్ (స) నాకు సమాధానం ఇచ్చారు. ఆపై " నేను నమాజ్ సల్పుచున్నాను, అందుకే సమాధానం ఇవ్వలేదు" అని తెలిపారు.

వివరణ: హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ వలి ఉల్లాహ్ షా గారు రహ్మ ఇలా తెలిపారు. కొందరు ధర్మశాస్త్రజ్ఞుల అభిప్రాయం ప్రకారం సలాంకు సమాధానంను దుఆ రూపంలో మనస్సులో ఇచ్చుకోవచ్చును. అనగా నోటి నుండి వ అలైకుం అస్సలాం అని ఉచ్చరింకుండా మనస్సులో గాని, సంకేతాల ద్వారా గాని సమాధానం ఇవ్వవచ్చును. కాని ఈ విధానాన్ని కూడ ఇమాం బుఖారి గారు పూర్తిగా ఖండించారు. కథనపు సంఖ్య 1216, 1217ల ద్వారా తెలియునదేమనగా, ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ను పూర్తి చేసిన తరువాతనే సమాధానం ఇచ్చారు. ఇదే సరైన విధానమని అధికుల అభిప్రాయం. (సహి బుఖారి,సంపుటి 2, ఖాదియాన్ 2006).

**జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్**

# జుమా ప్రసంగము

హ్రజత్ ఉస్మాన్ రజి తమ మరణానికంటే లేదా అల్లరులు ఉద్భవించడానికి ఒక సంవత్సరం ముందు చివరిసారిగా హజ్ చేశారు. మొత్తానికి ఆ చివరి హజ్ సమయంలో ఆ ద్రోహులు అల్లరులను సృష్టించడం ప్రారంభించారు. ఈ విషయాన్ని హ్రజత్ అమీరే ముఆవియా రజి అర్థం చేసుకో సాగారు.

హ్రజత్ ఉస్మాన్ రజియల్లాహు తాలా అన్‌హు తమ ఇంటిని చుట్టు ముట్టిన వారిని ఇంటిలో నుండి తొంగిచూస్తూ ఇలా అన్నారు. ఓ నాజాతి ప్రజలారా! మీరు నన్ను హతమార్చకండి. ఎందుకనగా నేను మీ అధికారిని, ముస్లిం సోదరుడిని. దేవుని ప్రమాణం! నేను ఎల్లప్పుడు న్యాయబద్ధమైన సంస్కరణలకే అధికముగా ప్రయత్నించాను. ఈ ప్రయత్నంలో నా నిర్ణయము సరైనదే కావచ్చును లేదా నాతో ఏదేని పొరపాటు జరుగవచ్చును. మరల గుర్తుంచుకొనుము, ఒకవేళ మీరు నన్ను హతమార్చినచో మీరు ఎన్నడుకూడ కలసి కట్టుగా నమాజ్ చదువుకోలేరు. కలసి కట్టుగా జిహాద్ చేయలేరు. యుద్ధ సంపధ మీలో ధర్మబద్ధముగా పంపిణి కాదు.

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ ఇలా ఉల్లేఖించారు. ముట్టడి రోజులలోనే నేను హ్రజత్ ఉస్మాన్ రజితో ఇలా విన్న వించుకున్నాను. ఓ అమీరుల్ మోమినీన్! వారితో మీరు యుద్ధం చేయండి. ఎందుకనగా అల్లాహ్ తాలా వారితో యుద్ధం చేయుటకు మీకు సరైన కారణంను చూపాడు. అందుకు వారు రజి దేవుని ప్రమాణం! నేను ఎన్నడు కూడ వారితో యుద్ధం చేయను అని అన్నారు.

ఆ రోజు రాత్రి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి దైవస్వప్నంలో కనిపించి, హ్రజత్ ఉస్మాన్ రజికు కనిపించి ఉస్మాన్ ఈ రోజు ఉపవాసంను మాతో పాటు విరమించుము అని చెప్పారు. ఆ దైవ స్వప్నం ద్వారా ఆ రోజు అమరుడిని అవుతాననే నమ్మకం హ్రజత్ ఉస్మాన్ రజికు కల్గింది.

సౌదాన్ అనే పేరు గల వ్యక్తి ముందుకు వచ్చి తన ఖడ్గముతో హ్రజత్ ఉస్మాన్ రజిపై మొదటి దాడి చేయాలని ప్రయత్నించాడు. కాని హ్రజత్ ఉస్మాన్ రజి తమ చేతులతో ఆ దాడిని అడ్డుకున్నారు. ఫలితముగా వారి చేయి తెగిపోయింది. ఆ సమయంలో హ్రజత్ ఉస్మాన్ రజిఇలా అన్నారు. దేవుని ప్రమాణం! ఈ చేయి నిజానికి అందరి కంటే ముందుగా పవిత్ర ఖుర్‌ఆన్ లిఖించిన చేయి.

ఆ దుష్టులు హ్రజత్ ఉస్మాన్ రజి ఇంటిపై దాడి చేసినప్పుడు వారు అనుచరులను తమ ఇంటికి కాపలాగా నియమించుటకు బదులుగా వారు దేవునిపై ప్రమాణం చేసి, తమ ప్రాణాలను కాపడడం కోసం మీరు మీ ప్రాణాలను ఆపదలో పడవేసుకోవద్దని నచ్చజెప్పి అనుచరులను వారి వారి ఇళ్ళకు పంపించారు. అమరత్వంకు భయపడు వ్యక్తి ఎవరైనా ఇలా చేస్తారా?. నా గురించి ఆలోచించకండి మీరు మీ ఇళ్ళకు వెళ్ళిపోండి అని వారు ప్రజలకు ధైర్యాన్నిచ్చేవారు. కావున హ్రజత్ ఉస్మాన్ రజికు వారి అమతర్వం పట్ల వారికి ఎలాంటి చింతన లేకుండెను అని అర్థమవుతుంది.

హ్రజత్ ఉస్మాన్ రజి 35 హిజ్రి సంవత్సరములో జుల్‌హజ్జహ్ 17 లేదా 18వ తేదీన శుక్రవారము రోజున అమరులైరి. అబూ ఉస్మాన్ నహ్దీ ప్రకారము హ్రజత్ ఉస్మాన్ రజి తష్‌రీఖ్ రోజుల మధ్యలో అనగా జుల్ హజ్జహ్ 12వ తేదీన కాని ఇబ్నె అస్‌హాఖ్ ప్రకారము హ్రజత్ ఉమర్ రజి మృతి చెందిన 11 సంవత్సరములు 11 నెలలు 22 రోజుల తర్వాత హ్రజత్ ఉస్మాన్ రజి అమరులైనారు. అనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన 25 సం॥ల తర్వాత అమరులైనారు.

హ్రజత్ ఉస్మాన్ రజి శనివారము రాత్రి మఘ్రిబ్ ఇషా మధ్య హష్షే కౌకబ్‌లో సమాధి చేయబడ్డారు. రబీ బిన్ మాలిక్ తమ తండ్రి మాధ్యముతో ఇట్లు ఉల్లేఖించారు. తమ మృతులను హష్షే కౌకబ్‌లో సమాధి చేయాలని ప్రజలు కోరుచుండెను. హష్ అనగా చిన్న తోట. ఈ తోటకు యజమాని అయిన ఒక అన్సారి పేరు కౌకబ్. జన్నతుల్ బఖీకి అతి సమీపములో ఈ తోట వున్నది.

హ్రజత్ ఉస్మాన్ రజి జనాజను తీసుకెళ్ళి హష్ కౌకబ్‌లో సమాధి చేశారు. అమీర్ ముఆవియహ్ పరిపాలన సమయము వచ్చినప్పుడు దాని ప్రహారీ గోడను కూల్చివేయాలని వారు ఆదేశించారు. తద్వారా అది జన్నతుల్ బఖీ అనగా ఖబ్రస్తాన్‌లో కలిసి పోయినది. తమ మృతులను హ్రజత్ ఉస్మాన్ రజి చుట్టు ప్రక్కల సమాధి చేయాలని వారు ప్రజలను ఆదేశించారు. అలా ఆ ప్రాంతము మొత్తం ముస్లిముల సమాధులతో నిండి పోయినది.

మొదటి ప్రస్తావన మౌల్వీ ముహమ్మద్ ఇద్రీస్ ముబల్లిఘ్ సిల్సిలహ్ అయూరికోస్ట్ గారిది. 27-28 ఫిబ్రవరి తేదీన మధ్య రాత్రి కొంచెం అనారోగ్యము తర్వాత మృతి చెందారు. రెండవ జనాజ గౌ॥ అమీనా నాయిగాకారె గారిది. వీరు ముహమ్మద్ అలీ కారె అమీర్ మిష్నరి ఇంచార్జి యుగాండా గారి సతీమణి. ఫిబ్రవరి 20వ తేదీన మృతి చెందారు. మరో జనాజ గౌ॥ నూహీ ఖజఖ్ సిరియా నివాసులది. డిసంబర్ 10వ తేదీన 48 సం॥ల వయసులో మృతి చెందారు. మరో జనాజ గౌ॥ ఫర్‌హత్ నసీమ్ రబ్వా గారిది. వీరు గౌ॥ ముహమ్మద్ ఇబ్రాహీమ్ హనీఫ్ గారి భార్య. మాస్టర్ గారు చౌద్రీగా ప్రసిద్ధి చెందిరి. డిసంబర్ 26వ తేదీన 86 సం॥ల వయసులో వీరు మృతి చెందారు.ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 12 మార్చి 2021, (12 అమాన్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హ్రజత్ ఉస్మాన్ రజియల్లాహు తాలా ప్రస్థావన కొనసాగుతున్నది. హ్రజత్ ఉస్మాన్ రజి తమ మరణానికంటే లేదా అల్లరులు ఉద్భవించడానికి ఒక సంవత్సరం ముందు చివరిసారిగా హజ్ చేశారు. మొత్తానికి ఆ చివరి హజ్ సమయంలో ఆ ద్రోహులు అల్లరులను సృష్టించడం ప్రారంభించారు. ఈ విషయాన్ని హ్రజత్ అమీరే ముఆవియా రజి అర్థం చేసుకో సాగారు. హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఇలా తెలిపారు: హజ్ నుండి తిరుగు ప్రయాణంలో హ్రజత్ ముఆవియా హ్రజత్ ఉస్మాన్ రజితో పాటు మదీనాకు వచ్చారు. కొన్ని రోజులు మదీనాలో బస చేసిన తరువాత తిరిగి సిరియా వెళ్ళుచున్నప్పుడు వారు హ్రజత్ ఉస్మాన్ రజితో ఏకాంతంలో భేటి అయ్యారు. ఆపై ఇలా విన్నవించుకున్నారు. చూస్తున్నకొద్ది అల్లరులు పెరిగిపోతున్నాయి. ఒకవేళ మీరు అనుమతి ఇచ్చినచో ఈ విషయంలో నేను కొన్ని విషయాలను మీతో చర్చించుకోవాలని భావిస్తున్నాను అని తెలిపారు. అందుకు హ్రజత్ ఉస్మాన్ రజి అనుమతినిచ్చారు. అప్పుడు వారు ఇలా సలహాలు ఇచ్చారు. నా మొదటి సలహా ఏమిటనగా: మీరు నాతో సిరియాకు రండి. ఎందుకనగా అక్కడ ఎలాంటి అలజడులు లేవు, సిరియాలో ప్రశాంతమైన వాతవరణం నెలకొనియున్నది. పొరపాటున ఈ అల్లరులు ఒక్కసారిగా ఉద్రిక్తను దాటినచో అదుపు చేయడం చాలా కష్టమవుతుంది. అందుకు హ్రజత్ ఉస్మాన్ రజి నన్ను ముక్కలు ముక్కలు చేసిన కూడ నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యంను వదులు కొనుటకు ఏ మాత్రం సుముఖముగా లేను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హ్రజత్ ముఆవియా అలా అయినచో నాకు అనుమతి నిచ్చినచో నేను సిరియాకు చెందిన ఒక సైనిక పటాలమును మీ రక్షణ కొరకు నియమిస్తాను, వారి పర్యవేక్షణలో ఎవరు కూడ ఎలాంటి అల్లరులకు పాల్పడరు అని విన్నవించుకున్నారు. అందుకు హ్రజత్ ఉస్మాన్ రజి నేను ఉస్మాన్ ప్రాణాల కోసం బైతుల్ మాల్ వ్యవస్థపై అంత భారంను మోపుటకు సిద్ధముగా లేను, పైగా మదీనాలో ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసి ఇక్కడి ప్రజలకు ఇబ్బంది కల్గించుట నాకు ఏ మాత్రం ఇష్టంలేదు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హ్రజత్ ముఆవియా మూడవ సలహా ఇలా ఇచ్చారు. గొప్ప గొప్ప అనుచరులు ఉండడం వలన ఒకవేళ హ్రజత్ ఉస్మాన్ రజి లేకున్నచో మరొకరిని ఖిలాఫత్ స్థానంలో కూర్చోబెట్ట వచ్చుననే ఆలోచనలు ప్రజలలో ఉన్నందున మీరు అనుచరులను ఇతర ప్రాంతాలకు పంపించగలరు అని విన్నవించుకున్నారు. అందుకు హ్రజత్ ఉస్మాన్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏకం చేసిన వారిని నేను ఎలా చెల్లాచెదురు చేయగలను? ఎలా వారిని ఇతర ప్రాంతాలకు పంపగలను ? అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హ్రజత్ ముఆవియా హ్రజత్ ఉస్మాన్ రజితో నేను మీ సురక్షితము కొరకు ఇచ్చిన సలహాలు ఒకవేళ మీకు అమోదయోగ్యంగా లేకున్నచో చివరిగా ఒకవేళ నా ప్రాణాలకు ఏదైన నష్టం వాటిల్లినచో అందుకు పరిహారపు బాధ్యత ముఆవియాపై ఉంటుందని ఒక్కసారి ప్రజలలో ప్రకటన చేయండి. తద్వారా ప్రజలు భయాందోళనలతో ఎలాంటి అల్లరులు చెలరేగించుటకు ముందుకు రారు అని విన్నవించుకున్నారు. అందుకు హ్రజత్ ఉస్మాన్ రజి ముఆవియా ఏది ఎలా జరుగాలని నిశ్చయించబడునో అలాగే జరుగుతుంది. నేను మాత్రం అలా ప్రకటించలేను. ఎందుకనగా నీవు కొద్దిగా కఠిన స్వభావం కల్గినవాడవు అని సమాధానం ఇచ్చారు. హ్రజత్ ఉస్మాన్ రజి హ్రజత్ ముఆవియాతో మీరు కఠిన స్వభావులు కావున మీరు ముసల్మానుల పట్ల కఠిన వ్యవహరించ వచ్చును కావున నేను అలా ప్రకటించలేను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హ్రజత్ ముఆవియా ఏడుస్తూ వారి వద్ద నుండి లేచి నిలబడ్డారు. ఆపై బహుశా ఇది చివరి భేటి అని నేను భావిస్తున్నాను అని అన్నారు. అలా వారు బయటికి వచ్చి అనుచరులతో ఇస్లాం బరువు బాధ్యతలు మీపైనే ఉన్నాయి. హ్రజత్ ఉస్మాన్‌రజి పూర్తిగా వృద్ధులు. మరోవైపు అల్లరులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. కావున మీరు ప్రజలపై కన్నువేసి ఉంచండి అని తెలిపి వారు సిరియాకు వెళ్ళిపోయారు. (ఇస్లాం మే ఇఖ్తిలాఫాత్‌కా ఆఘాజ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 4, పుట 285-286).

హ్రజత్ ఉస్మాన్ రజి పటిష్టత, సంకల్ప దక్షిత, సహాసంను గూర్చి ఒక కథనములో ఈ విధముగా గలదు. ముజాహిద్ ఇలా తెలియపర్చారు. హ్రజత్ ఉస్మాన్ రజియల్లాహు తాలా అన్‌హు తమ ఇంటిని చుట్టు ముట్టిన వారిని ఇంటిలో నుండి తొంగిచూస్తూ ఇలా అన్నారు. ఓ నాజాతి ప్రజలారా! మీరు నన్ను హతమార్చకండి. ఎందుకనగా నేను మీ అధికారిని, ముస్లిం సోదరుడిని. దేవుని ప్రమాణం! నేను ఎల్లప్పుడు న్యాయబద్ధమైన సంస్కరణలకే అధికముగా ప్రయత్నించాను. ఈ ప్రయత్నంలో నా నిర్ణయము సరైనదే కావచ్చును లేదా నాతో ఏదేని పొరపాటు జరుగవచ్చును. మరల గుర్తుంచుకొనుము, ఒకవేళ మీరు నన్ను హతమార్చినచో మీరు ఎన్నడుకూడ కలసి కట్టుగా నమాజ్ చదువుకోలేరు. కలసి కట్టుగా జిహాద్ చేయలేరు. యుద్ధ సంపధ మీలో ధర్మబద్ధముగా పంపిణి కాదు. కథకుడు మరల ఇలా తెలిపెను. ముట్టడి చేసిన వారు పై విన్నపాలను

తిరస్కరించిన ప్పుడు హ్రజత్ ఉస్మాన్ రజి ఇలా అన్నారు. దేవుని సాక్షిగా నేను మిమ్ములను ప్రశ్నించునదేమనగా, మీరు అమీరుల్ మోమినీన్ హ్రజత్ ఉమర్ రజి మృతి చెందిన సమయంలో మీరందరు ఏకమై ధర్మబద్ధముగా, న్యాయబద్ధముగా ఉంటూ మీరు ఆ రోజు దుఆ చేయలేదా? అనగా ఖిలాఫత్ కొరకు. మరి ఇప్పుడు మీ దుఆను అల్లాహ్ తాలా ఆమోదించలేదు అని నిరూపించాలని చూస్తున్నారా? లేకా అల్లాహ్ తాలాకు ఇకపై ధర్మము పట్ల ఎలాంటి చింతన లేదని భావిస్తున్నారా? లేకా నేను దానిని అనగా ఖిలాఫత్‌ను ఖడ్గపు బలంతో లేదా అక్రమణలతో ఆధీనపర్చుకున్నాను అని, ముసల్మానుల సలహాలు సంప్రదింపులతో ఎన్నుకోబడలేదని నిరూపించదలిచారా?. లేకా అల్లాహ్ తాలా నా ఖిలాఫత్ కాలంలోని ప్రారంభ సమయంలో గుర్తించని విషయాలు ఏమైన నా ఖిలాఫత్ కాలం యొక్క రెండవ దశలో గుర్తించాడా?. ఇది సరి కాదు. నిజానికి అల్లాహ్ తాలా సర్వజ్ఞుడు. ఆ సమయంలో కూడ ముట్టడి చేసిన వారు వారి రజి మాట విననందున హ్రజత్ ఉస్మాన్ రజి అల్లాహ్ తాలాతో దుఆ చేశారు. ఓ అల్లాహ్! నీవు వీరిని లెక్కపెట్టుకో, ఒక్కొక్కరిని పట్టుకొని హతమార్చుము. వీరిలో ఏ ఒక్కరిని కూడ క్షమించకుము. మరల ముజాహిద్ ఇలా తెలిపారు: ఈ అల్లరులలో ఎవరైతో పాల్గొన్నారో వారందరిని అల్లాహ్ తాలా నాశనం చేశాడు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 38, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ అహ్యా అత్తారాసుల్ అరబి బెహ్రూత్ 1996).

అబూ లైలా ఖింది ఇలా ఉల్లేఖించారు: హ్రజత్ ఉస్మాన్ రజి ముట్టడి చేయబడి నప్పుడు నేను వారిని చూశాను. వారు ఒక వెంటిలెటర్‌లో నుండి త్రొంగి చూసి ఇలా అన్నారు: ఓ ప్రజలారా! నన్ను హతమార్చకండి. ఒకవేళ నాతో ఏదైన పొరపాటు జరిగినచో నాకు ప్రాయశ్చిత్తం చేసుకొని అవకాశంను కల్పించుము. దేవుని ప్రమాణం! ఒకవేళ మీరు నన్ను హతమార్చినచో మీరు ఎన్నడు కూడ ఐక్యమత్యముగా నమాజ్ సల్పలేరు. ఎన్నడు కూడ మీరు ఐక్యమత్యంతో శత్రువులను ఎదుర్కొనలేరు. తరువాత కాలంలో మీరు తప్పకుండ విభేదాలలో చిక్కుకుంటారు. మీరు ఎంతగా సమస్యలలో చిక్కుకొందు రనగా, కథకుడు ఇలా చూపాడు, తన ఒక చేతి వ్రేళ్ళలలో మరొక చేతి వ్రేళ్ళను వేసి చూపడమైనది. ఆ తరువాత ఇలా అన్నారు. యా ఖౌమి లా యజ్‌రిమన్నకుం షిఖాఖి అన్ యుసీబకుం మిస్‌లు మా అసాబ ఖౌమ నూహిన్ అవ్ ఖౌమ హూదిన్ అవ్ ఖౌమ స్వాలిహన్ వమా ఖౌము లూథిన్ మిన్‌కుం బి బఈద్. (హూద్ :90) ఓ నా జాతి ప్రజలారా! మీకు నాపై ఉన్న శత్రుత్వం వలన మీరు కూడ నూహ్ జాతి, హూద్ జాతి, స్వాలిహ్ జాతి ప్రజలు ఎదుర్కొన్నటు వంటి కష్టాలను ఎదుర్కొనకుండా ఉందురు గాకా! లూథ్ జాతి ప్రజలు కూడ మీ నుండి దూరంగా లేరు.

హ్రజత్ ఉస్మాన్ రజి అబ్దుల్లాహ్ బిన్ సలామ్‌కు ఒక సందేశాన్ని పంపించారు. వెంటనే వారు హ్రజత్ ఉస్మాన్ రజి చెంతకు చేరి పరిస్థితులు ఇలా చేజారిపోతున్నాయి కావున ఈ విషయంలో మీ ఉద్దేశం ఏమిటి? అని అడిగి తెలుసుకున్నారు. అందుకు హ్రజత్ ఉస్మాన్ రజి యుద్ధం జరుగకుండ చూడండి, యుద్ధం జరుగకుండ చూడండి అని ఆదేశించారు. ఎందుకనగా అప్పుడే మీరు సత్యం వైపు ఉన్నారని ఈ అంశం బలమైన సాక్ష్యమిచ్చును అని సమాధానం ఇచ్చారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 39, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ అహ్యా అత్తారాసుల్ అరబి బెహ్రూత్ 1996).

ముహమ్మద్ బిన్ సిరియన్ ఇలా తెలిపారు: హ్రజత్ జైద్ బిన్ సాబిత్ అన్సారి రజి హ్రజత్ ఉస్మాన్ రజి సన్నిధికి చేరుకొని ఇలా విన్నవించుకున్నారు. ఈ అన్సారుల్ మీ గుమ్మం ముందు ఉన్నారు. ఒకవేళ మీరు అనుమతి ఇచ్చినచో వారు మరొక సారి దేవుని సహాయకులమని నిరూపించుకొనుటకు సిద్ధముగా ఉన్నాము అని అంటున్నారు. అందుకు హ్రజత్ ఉస్మాన్ రజి వద్దు వద్దు మీరు యుద్ధం చేయకూడదు అని అడ్డుకున్నారు. హ్రజత్ అబూహురైరహ్ రజి ఇలా తెలిపారు: హ్రజత్ ఉస్మాన్ రజిను అమరుడిని చేసిన రోజు ఉదయం వేళ హ్రజత్ ఉస్మాన్ రజి వద్దకు చేరుకొని ఓ అమీరుల్ మోమినీన్! ఈ రోజు యుద్ధం తప్పక చేయవలసి ఉంటుంది అని విన్నవించు కున్నాను. అందుకు హ్రజత్ ఉస్మాన్ రజి ఓ అబూహురైరహ్! ప్రజలందరిని, నన్ను హత్య చేయించాలని చూస్తున్నావా? అని అడిగారు. అప్పుడు నేను లేదు లేదు అని సమాధానం ఇచ్చాను. అందుకు మరల వారు దేవుని ప్రమాణం! ఒకవేళ మీరు ఒక వ్యక్తిని కూడ హత్య చేసిన కూడ ప్రజలందరిని హత్యచేసిన వారవుతారు అని అన్నారు. హ్రజత్ అబూహురైరహ్ రజిమరల ఇలా తెలిపారు: నేను అక్కడి నుండి వచ్చాను, ఆ తరువాత నేను యుద్ధంలో పాల్గొనలేదు. ముందుగా వారు ఈ రోజు యుద్ధం చేయవలసిన రోజు అని అన్నారు. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ ఇలా ఉల్లేఖించారు. ముట్టడి రోజులలోనే నేను హ్రజత్ ఉస్మాన్ రజితో ఇలా విన్న వించుకున్నాను. ఓ అమీరుల్ మోమినీన్! వారితో మీరు యుద్ధం చేయండి. ఎందుకనగా అల్లాహ్ తాలా వారితో యుద్ధం చేయుటకు మీకు సరైన కారణంను చూపాడు. అందుకు వారు రజి దేవుని ప్రమాణం! నేను ఎన్నడు కూడ వారితో యుద్ధం చేయను అని అన్నారు.

కథకుడు మరల ఇలా తెలిపాడు: అందుకు ఆ దుష్టులు హ్రజత్ ఉస్మాన్ రజి ఇంట్లోకి దూసుకొచ్చారు. ఆ సమయంలో వారు రజి ఉపవాస దీక్షను కొనసాగిస్తున్నారు. హ్రజత్ ఉస్మాన్ రజి తమ ఇంటి గుమ్మం వద్ద హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌ను కాపలగా నియమించారు. ఆపై ఎవరైతే నేను చెప్పినట్లుగా నడుచుకొనుటకు సిద్ధముగా ఉన్నారో వారు అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌కు అనుగుణముగా నడుచుకోండి అని ఆదేశించారు. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ ఇలా తెలిపారు. నేను హ్రజత్ ఉస్మాన్ రజితో ఓ అమీరుల్ మోమినీన్! నిశ్చయముగా మీ వద్ద మీ రక్షణ కొరకు మీ ఇంట్లోనే అల్లాహ్ తాలా సహాయ సహకారములను పొందునట్టి ఒక సైనిక బృందం ఉన్నది. వారు ఆ ముట్టడి చేసిన ద్రోహుల సంఖ్య దృష్ట్య తక్కువగా ఉన్నా కూడ మీరు మాకు ఆ ద్రోహులతో యుద్ధం చేయుటకు అనుమతిని ఇవ్వండి అని విన్నవించుకోగా, వారు రజి నేను అల్లాహ్ ప్రమాణ పూర్తిగా తెల్పుచున్నాను లేదా అల్లాహ్ పేరుపై మీకు హితబోధ చేస్తున్నాను. నా కొరకు ఎవరు కూడ తమ రక్తాన్ని చిందించవద్దు. లేదా నా కోసం ఇతరుల రక్తాన్ని చిందించకండి అని అన్నారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 39, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ అహ్యా అత్తారాసుల్ అరబి బెహ్రూత్ 1996).

హ్రజత్ ఉస్మాన్ రజి అమరత్వంను గూర్చి మరియు అమరత్వంనకు ముందు తలెత్తిన అల్లరులను గూర్చి హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెల్పినారు: బాహ్యముగా ద్రోహులు ఆధిక్యతను సాధించారు. వారు చివరి ప్రయత్నంగా మరొక వ్యక్తిని హ్రజత్ ఉస్మాన్ రజి వద్దకు పంపించి ఖిలాఫత్ నుండి తప్పుకొమ్మని సూచించారు. ఎందుకనగా ఒకవేళ వారు స్వయముగా తప్పుకున్నతో ముసల్మానులు వారిని శిక్షించలేరని, వారికి అవకాశం లభించదని భావించారు. అనగా ద్రోహులను శిక్షించు అవకాశం ఉండదు. హ్రజత్ ఉస్మాన్ రజి ఆ రాయబారితో ఇలా అన్నారు. నేను మూర్ఖత్వపు కాలంలో కూడ దురలవాట్ల నుండి పూర్తిగా దూరముగా ఉన్నాను. ఇస్లాంను స్వీకరించిన తరువాత కూడ నేను ఆయా ఆదేశాలను ఎన్నడు పాటించకుండా ఉండలేదు. అలాంటిది ఏ కారణం చేత, ఎందుకు నేను అల్లాహ్ తాలా అనుగ్రహించిన బహుమానము నుండి తప్పుకోవలెను. అల్లాహ్ తాలా నాకు తొడిగించిన ఆ చొక్కాను నేను ఎన్నడు విప్పను అని అన్నారు. ఆ వ్యక్తి ఈ సమాధానం విన్న తరువాత తిరిగి వచ్చాడు. ఆ తరువాత తమ మిత్రులతో ఇలా అన్నాడు. దేవుని ప్రమాణం! మనం చాలా ఇబ్బందులలో చిక్కుకున్నాము. దేవుని ప్రమాణం! ముసల్మానుల చేతిలో నుండి తప్పించుకోవడానికి హ్రజత్ ఉస్మాన్ రజిను హతమార్చడం తప్ప మనకు మరో మార్గమే లేదు. అలా చేసినచో ప్రభుత్వం తలక్రిందులు అవుతుంది. వ్యవస్థ మారిపోతుంది. ప్రశ్నించేవారు ఎవరు ఉండరు. వాస్తవానికి వారిని హతమార్చడం సమంజసం కాదు. పరిష్కారం ఇదే అయినా కూడ వారిని హతమార్చడం సరికాదు. ఆ వ్యక్తి మాటలు కేవలం వారి భయాందోళనలను తెలియజేయడమే గాకుండా అప్పటి వరకు హ్రజత్ ఉస్మాన్ రజి కూడ వారికి ఎలాంటి అవకాశంను కల్పించకుండా జాగ్రత తీసుకున్నారని కూడ తెలుపుతున్నాయి. పైగా హ్రజత్ ఉస్మాన్‌ను హత మార్చడం ఏ విధముగాను సబబు కాదనే విషయాన్ని వారి మనస్సులు కూడ అంగీకరించసాగాయి.

ఆ ద్రోహులు హ్రజత్ ఉస్మాన్ రజిను హతమార్చాలని ప్రయత్నాలు ముమ్మరం చేసుకున్నప్పుడు అవిశ్వాస స్థితిలో కూడ తమ జాతిలో అత్యంత గొప్ప గౌరవం మరియు యూదులు తమ నాయకుడిగా అంగీకరించిన, అసాధారణ పండితుడిగా భావించబడుచున్న హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ సలాం వచ్చి హ్రజత్ ఉస్మాన్ రజి గుమ్మం ముందు నిలబడి, ఆ ద్రోహులను ఉద్దేశిస్తూ హ్రజత్ ఉస్మాన్ రజిను హతమార్చకూడదని నచ్చజెప్పారు. ఓ నాజాతి ప్రజలారా! దేవుని ఖడ్గమును మీపై పడకుండా చూసుకోండి. ఒకవేళ మీరు ఖడ్గాలను బయటికి తీసినచో వాటిని ఒరలో పెట్టుటకు కూడ సమయం దొరకదు. అలా ముసల్మానులలో ఎల్లప్పుడు ఖడ్గపు పోరు కొనసాగుతూనే ఉంటుంది. ముసల్మానులలో ఎల్లప్పుడు యుద్ధాలు కొనసాగుతూనే ఉంటాయి. కావున బుద్ధితో ఆలోచించుము. ప్రస్తుతం మీరు కేవలం కొరడాలతోనే శిక్షించబడుతున్నారు. సాధారణముగా ధర్మశాస్త్రము ప్రకారము మిమ్ము కొరడాలతోనే శిక్షించడం జరుగుతుంది. ఒకవేళ మీరు ఆ మహాత్ముడిని అనగా హ్రజత్ ఉస్మాన్‌రజిను హతమార్చినచో ఇకపై పాలన వ్యవస్థ ఖడ్గాలతోనే కొనసాగుతుంది. అనగా చిన్న చిన్న తప్పిదాలకు కూడ ఖడ్గాలతో శిక్షించడం జరుగును. మరల గుర్తుంచు కొనుము. ప్రస్తుతం మదీనాను దేవదూతలు రక్షిస్తున్నారు. ఒకవేళ మీరు వారిని హతమార్చినచో ఆ దేవదూతలు మదీనాను వదిలి వెళ్ళిపోతారు. ఈ ఉపదేశం ద్వారా ఆ ద్రోహులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులైన అబ్దుల్లాహ్ బిన్ సలాంను దూషించడం ప్రారంభించారు. వారిని ముందుగా మతప్రాధిపదికన దూషించారు. అనగా ఓ యూదుల వారసుడా! నీవు ఈ విషయంలో ఎందుకు తలదూర్చుతున్నావు?అని. విచార కరమైన విషయమేమనగా వారికి అబ్దుల్లాహ్ బిన్ సలాం యూదసంతతికి చెందిన వారనే విషయం గుర్తున్నది, కాని వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హస్తాలపై విశ్వసించారని, వారు విశ్వసించినందున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హర్షంను వ్యక్తపర్చినారని, వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు అన్ని రకాల ఇబ్బందులను, దు:ఖాలను భరించారనే విషయాన్ని మర్చిపోయారు. అదే విధముగా వారిని ఈ విధముగా ప్రేరేపిస్తున్నటు వంటి వారి నాయకుడు, హ్రజత్ అలీ రజిను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతినిధిగా ప్రకటిస్తూ హ్రజత్ ఉస్మాన్ రజికు భిన్నముగా నిలబెట్టునట్టి అబ్దుల్లాహ్ బిన్ సబా కూడ యూదుల సంతతికి చెందినవాడని, స్వయముగా ఒక యూదుడని, కేవలం స్వప్రయోజనాల కోసం బాహ్యముగా ఇస్లాంను స్వీకరించారనే విషయాన్ని కూడ మర్చిపోయారు. మొత్తానికి హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ సలాం వారి మాటలకు బాధ పడుతూ అక్కడి నుండి వెళ్ళిపోయారు. మరోవైపు ఆ దుష్టులు ఇంటి గుమ్మం నుండి వెళ్ళి హ్రజత్ ఉస్మాన్ రజిను హతమార్చడం కష్టమని గ్రహించారు. ఎందుకనగా అక్కడ ఉన్నటు వంటి వ్యక్తులు వారిని అడ్డుకోవడానికి సిద్ధముగా ఉన్నారు. పైగా చావడానికైన, చంపడానికైన సిద్ధముగా ఉన్నారు. అందుకే వారు పొరుగు ఇంటి వారి గోడలు దూకి హ్రజత్ ఉస్మాన్ రజిను హతమార్చాలని నిర్ణయించుకున్నారు. కావున ఆ నిర్ణయం మేరకు కొందరు వ్యక్తులు పొరుగు వారింటి గోడలు దూకి హ్రజత్ ఉస్మాన్ రజి గదిలోకి ప్రవేశించారు. ఆ దుష్టులు లోనికి ప్రవేశించిన సమయంలో హ్రజత్ ఉస్మాన్ రజి ఖుర్ఆన్ మజీద్ పారాయణం చేస్తున్నారు. ముట్టడి చేసిన రోజు నుండి వారు కేవలం నమాజ్‌లు సల్పుచూ, ఖుర్ఆన్ పారాయణం చేస్తుండేవారు. ఈ పనులు తప్ప మరే పనులను గూర్చి ఆలోచించేవారు కాదు. మరియు వారు ఆ సమయంలో చేసిన మరొక ముఖ్యమైన పని ఏమిటనగా, ఆ దుష్టులు ఇంట్లోకి ప్రవేశించడానికి ముందే ఇద్దరు వ్యక్తులను వారు రజి కోశాగారానికి కాపలాగా నియమించారు. ఎందుకనగా ముందు నుండే తెల్సినట్లుగా ఆ రోజు రాత్రి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి దైవస్వప్నంలో కనిపించి, హ్రజత్ ఉస్మాన్ రజికు కనిపించి ఉస్మాన్ ఈ రోజు ఉపవాసంను మాతో పాటు విరమించుము అని చెప్పారు. ఆ దైవ స్వప్నం ద్వారా ఆ రోజు అమరుడిని అవుతాననే నమ్మకం హ్రజత్ ఉస్మాన్ రజికు కల్గింది. కావున తమ బాధ్యతగా వారు కోశాగారాన్ని కాపాడడానికి ఇద్దరు వ్యక్తులను నియమించారు. ఫలితముగా అల్లరులు, అలజడుల మధ్యలో ఎవరైన ధనాన్ని దోచుకోకుండా అడ్డుకోవచ్చును అని భావించారు. మొత్తాని ఈ దుష్టులు లోనికి ప్రవేశించినప్పుడు హ్రజత్ ఉస్మాన్ రజి ఖుర్ఆన్ మజీద్‌ను పారాయణం చేస్తుకూర్చున్నారు. ఆ దాడి చేయువారిలో ముహమ్మద్ బిన్ అబూబకర్ కూడ ఉన్నారు. ఆ దుష్టులలో వారికి ఉన్నటు వంటి ప్రాబల్యం వలన వారిలో తాను హ్రజత్ అబూబకర్ రజి కుమారుడైనందున వారికే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆశించేవారు. అందుకే ప్రతి పనిలో ముందుండాలనే ప్రయత్నించేవారు. ఆ ఆలోచనల వలనే అందరి కంటే ముందుగా అతడు ముందుకు వచ్చి హ్రజత్ ఉస్మాన్ రజి గడ్డమును పట్టుకొని బలంగా లాగాడు. హ్రజత్ ఉస్మాన్ రజి అతని ఈ దుశ్చర్యపై కేవలం ఓ నా సోదరుడి

కుమారా! ఒకవేళ నీ తండ్రి అనగా హజ్రత్ అబూబకర్ నేడు సజీవంగా ఉన్నచో నీవు ఎన్నడు ఇలాంటి పని చేసేవాడివి కాదు, నీకు ఏమైంది? దేవుని విషయంలో నీవు నాపై కోపంగా ఉన్నావా? లేకా మరేదైన కోపం నాపై ఉన్నదా? ఇంతకు మించి మరే విషయం లోనైన నీకు నాపై కోపం ఉన్నదా? నేను కేవలం మీతో దేవుని హక్కులను చెల్లింప జేశాను. దేవుని హక్కులను చెల్లించండి అని మాత్రమే కదా నేను మీతో అన్నాను అని అనగా, అందుకు ముహమ్మద్ బిన్ అబూబకర్ సిగ్గుతో తల దించుకొని అక్కడి నుండి వెళ్ళిపోయాడు. కాని అక్కడ మరో వ్యక్తి ఉన్నాడు. మరోవైపు బస్రా నుండి బయలు దేరిన సైన్యం ఆ రోజు రాత్రియే మదీనాకు చేరుకుంటుందనే ఖచ్చితమైన సమచారం ఉన్నందున వారు దీనినే చివరి అవకాశంగాఆ భావించారు. అందుకే వారు తమ పనిని పూర్తి చేయకుండా తిరిగి వెళ్ళకూడదని నిర్ణయించుకున్నారు. వారిలో ఒక వ్యక్తి ముందుకు వచ్చి ఒక ఇనుప సువ్వతో హజ్రత్ ఉస్మాన్ రజి తలపై దాడి చేశాడు. అంతేగాకా హజ్రత్ ఉస్మాన్ రజి ముందు ఉన్నటు వంటి పవిత్ర ఖుర్ఆన్‌ను తన కాలితో ప్రక్కకు తన్నాడు. ఖుర్ఆన్ మజీద్ దొర్లుకుంటూ దొర్లుకుంటూ హజ్రత్ ఉస్మాన్ రజి ముందు పడింది. ఆ సమయంలో హజ్రత్ ఉస్మాన్ రజి తలపై నుండి కారుచున్న రక్తపు చుక్కలు ఆ ఖుర్ఆన్ సూక్తులపై పడ్డాయి. ఖుర్ఆన్ కరీంను వారు అవమానించడంను ప్రక్కకు పెట్టినచో ఆ దుష్టుల ధార్మికత, న్యాయబద్ధత ఈ ఘటనయే స్పష్టముగా బహిర్గతపర్చింది. ఏ సూక్తిపై హజ్రత్ ఉస్మాన్ రజి రక్తపు చుక్కలు పడ్డాయో ఆ సూక్తి ఒక గొప్ప భవిష్యవాణిని కల్గియున్నది. ఆ భవిష్యవాణి దాని సమయంలో ఎంతో వైభవముగా పూర్తి చేయబడింది. ఆ సమయంలో బండరాయి లాంటి మనస్సును కల్గియున్న వారు కూడ ఆ రక్తపు మరకలు ఉన్నటు వంటి పదాలను చూసి భయంతో కన్నులు మూసుకున్నారు. ఆ సూక్తి ఏమనగా, ఫసయక్‌ఫీ కహుముల్లాహు వహువ స్సమీఉల్ అలీమ్. (బఖ్రాహ్: 138) అల్లాహ్ తాలా తప్పకుండా వారి నుండి నీ ప్రతీకారంను తీర్చుకొనును. అతడు శ్రావణసమర్థుడు, సర్వజ్ఞానుడు.

ఆ తరువాత సౌదాన్ అనే పేరు గల వ్యక్తి ముందుకు వచ్చి తన ఖడ్గముతో హజ్రత్ ఉస్మాన్ రజిపై మొదటి దాడి చేయాలని ప్రయత్నించాడు. కాని హజ్రత్ ఉస్మాన్ రజి తమ చేతులతో ఆ దాడిని అడ్డుకున్నారు. ఫలితముగా వారి చేయి తెగిపోయింది. ఆ సమయంలో హజ్రత్ ఉస్మాన్ రజిఇలా అన్నారు. దేవుని ప్రమాణం! ఈ చేయి నిజానికి అందరి కంటే ముందుగా పవిత్ర ఖుర్ఆన్ లిఖించిన చేయి. ఆ తరువాత అతడు రెండవ సారి దాడి చేసి వారిని హతమార్చాలని చూశాడు కాని ఆ సమయంలో హజ్రత్ ఉస్మాన్ రజి శ్రీమతి హజ్రత్ నాయిలా గారు అడ్డువచ్చారు. స్వయముగా వారే వచ్చి మధ్యలో నిలబడ్డారు. కాని ఆ దుష్టుడు మహిళపై కూడ దాఢి చేయకుండా ఉండలేకపోయాడు. మొత్తానికి ఖడ్గముతో దాడి చేయగా వారి చేతి వ్రేల్లు తెగిపోయాయి. అలా వారు ప్రక్కకు పడిపోయారు. ఆ తరువాత ఆ దుష్టుడు మూడవ సారి హజ్రత్ ఉస్మాన్ రజిపై బలంగా దాడి చేయగా వారు రజి తీవ్రముగా గాయపడ్డారు. ఆ తరువాత దుష్టుడు ఇంకా ప్రాణాలు పోలేదని భావించి, బహుశా బ్రతుకవచ్చుననే భయంతో ఒకవైపు గాయాలతో బాధపడుతూ సృహ తప్పిపడిపోయి, నొప్పులతో బాధపడుతున్న హజ్రత్ ఉస్మాన్ రజి గొంతును పట్టుకొని ఆ దుష్టుడు శ్వాస ఆగిపోవునంత వరకు గట్టిగా నొక్కిపెట్టాడు. అలా వారి రజి ప్రాణాలు వారి శరీరం నుండి వేరై పరలోకంలో ఉన్నటు వంటి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విందులో పాల్గొనునంత వరకు వారి గొంతును నులుముతూ ఉన్నాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. హజ్రత్ ఉస్మాన్ రజి శ్రీమతి ఆ దృష్యాన్ని చూసి ముందుగా భయంతో ఏమి మాట్లాడలేక పోయారు. కాని తరువాత ధైర్యం తెచ్చుకొని సహాయం కోసం పిలువ సాగారు. గుమ్మం వద్ద కాపాల కాసేవారు పరుగెత్తుకుంటూ లోనికి వచ్చారు. కాన్ని ఆ సమయంలో సహాయం అందించడానికి ఎలాంటి అవకాశం లేకుండెను. జరుగవలసింది అంతయు జరిగిపోయింది. సౌదాన్ చేతిలో ఉన్నటు వంటి రక్తపు మరకలు గల ఖడ్గమును చూసిన హజ్రత్ ఉస్మాన్ రజి సేవకుడు తట్టుకోలేక తన ఖడ్గముతో సౌదాన్‌పై దాడి చేసి తలను నరికివేశాడు. అంతలోనే సౌదాన్ మిత్రులలో ఒకరు ఆ సేవకుడిని కూడ హతమార్చినాడు. ఇక ఇస్లాం ప్రభుత్వపు అధికారంలో ఖిలాఫత్ సింహాసనం ఖాళి అయిపోయింది. మదీనా వాసులు ఇప్పుడు ఏమి చేసిన వ్యర్థమనే భావనలో మునిగిపోయారు. ప్రతి ఒక్కరు తమ ఇంటికి వెళ్ళి ఏడుస్తూ కూర్చున్నారు. ఆ దుష్టులు హజ్రత్ ఉస్మాన్ రజిను అమరుడిని చేసి వారి కుటుంబ సభ్యులపై దాడులు చేయసాగారు. కావున ఆ ఇంట్లో నుండి బయటికి వెళ్ళుచున్న హజ్రత్ ఉస్మాన్ రజి శ్రీమతిని గూర్చి ఆ దుష్టులలో ఒకడు తన మిత్రులతో చాల అసభ్యకరముగా మాట్లాడసాగారు. నిస్సంకోచముగా ఒక మానవత్వం గల వ్యక్తి, ఒక మతాన్ని అనుసరించుచున్న వ్యక్తి అలాంటి మాటాలను విని తట్టుకోలేడు. ఒక క్లిష్ట సమయంలో , రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక పాత మిత్రుడు, హుజూర్ (స) అల్లుడు, ముస్లిం సామ్రాజ్యానికి చక్రవర్తి, మరోవైపు వర్తమాన ఖలీఫాను వారు అప్పుడే అమరుడిని చేసి బయటకు వస్తున్నారు. వస్తూ వస్తూ నీచమైన ఆలోచనలను వారు బహిర్గతంచేశారు. వారు ఎంత దారుణంగా తయారైపోయారనగా వారు ఎలాంటి దుష్కార్యములను తలపెట్టుటకైన సిద్ధముగా ఉన్నారు. వీరు ఏదో పుణ్యకార్యమును తలపెట్టాలనే ఉద్దేశంతో లేరు. వారిలో ఉన్నవారు ఎవరు కూడ స్వచ్ఛమైన స్వభావాన్ని కల్గిలేరు. వారిలో అబ్దుల్లాహ్ బిన్ సబా యూదుడి మాయలోపడి, అతడి చిత్ర విచిత్రమైన ఇస్లాం వ్యతిరేక బోధనలకు అనుకూలముగా ఉన్నవారు గలరు. సోషలిజంలో హద్దులు మీరినవారు, ఒక విధముగా బోలిషోవిజానికి ఆకర్షితులైనవారు, శిక్షించబడిన వారు ఉన్నారు. వారు తమలో దాగి ఉన్న పగకు ప్రతీకారం తీర్చుకోవాలని అవకాశం కోసం ఎదురు చూశారు. వారిలో కొందరు దారి దోపిడులు, దొంగతనాలు చేయు వారు కూడ ఉన్నారు. ఈ అలజడులనే తమ అభివృద్ధికి కారణంగా భావించుకున్నారు. కావున వారి నీచమైన స్వభావంను చూసి ఆశ్చర్యపోవలసిన పని లేదు. వారు అలా వ్యవహరించకపోతే ఆశ్చర్యపోవాలి. ఈ దుష్టులు దోపిడి చేస్తుండగా హజ్రత్ ఉస్మాన్ రజి కుటుంబీకుల అరుపులు విని హజ్రత్ ఉస్మాన్ రజి మరోక స్వతంత్ర బానిస ముందుకు వచ్చి మొదటి సేవకుడిని హతమార్చిన దుష్టుడిని తమ ఖడ్గముతో హతమార్చినాడు. ఆ దృశ్యాన్ని చూసి మిగిలిన దుష్టులు ఆ సేవకుడిని కూడ పొట్టన పెటుకున్నారు. ఆపై మహిళ అభరణాలను దోచుకొని పరిహాసాలు ఆడుకుంటూ, హేళనలు చేస్తూ ఇంట్లో నుండి బయటికి వచ్చారు. (ఇస్లాం మే ఇఖ్తిలాఫాత్ కా ఆఘాజ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 4, పుట 327-331).


ఆ దుష్టుల దుశ్చర్యలను గూర్చి మరల తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఒక చోట ఇలా అన్నారు: ఆ దుష్టులు ఏమి చేశారనగా, హజ్రత్ ఉస్మాన్ రజిను హతమార్చినారు, వారు రక్తంలో కొట్టుమిటట్టాడు చుండగా, ఆ హంతకులు హజ్రత్ ఉస్మాన్ రజి శ్రీమతిని గూర్చిహేళనగా మాట్లాడుకోసాగారు. వారి శరీరంను గూర్చి తప్పుగా మాట్లాడారు. అంతేగాకా అంతకు మించిన మరోక దుర్మార్గంను వారు చేశారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా వ్రాసారు: వారు హజ్రత్ ఉస్మాన్ రజి శ్రీమతి విషయంలోనే కాకుండ అంతకు మించి దుర్మార్గముగా వ్యవహరించారు. అనగా హజ్రత్ ఆయిషా రజి గురించి కూడ చెడుగా మాట్లాడారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ మరల ఇలా తెల్పుచున్నారు. అల్లాహ్ తాలా నాకు చాలా గొప్ప స్థాయిని అనుగ్రహించాడు. ఈ విషయంలో నాకు గర్వంగా ఉన్నది. కాని నా మనస్సు కోరుకొనునదేమనగా, ఆనాటి విషయాలు తెలుసుకున్న తరువాత బహుశ నేను నేటి కాలంలో కాకుండా ఆ కాలంలో పుట్టినచో నేను వారిని ముక్కలు ముక్కలు చేసి వారిని వారి అంతమ యాత్రకు పంపించువాడిని. ఆ దుష్టులు హజ్రత్ ఆయిషా రజి ముసుగును తొలిగించి, వారు ఇంకా వయస్సు లోనే ఉన్నారని మాట్లాడుకోసాగారు. (రిపోర్ట్ మజ్లిస్ ముషావరత్, 11,12 ఏప్రిల్ 1925, పుట 32-33).

హజ్రత్ ఆయిషా రజిను గూర్చికూడ ఆ దుష్టులు చెడు వాక్యములు పలుకకుండా ఉండలేక పోయారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా వ్రాసారు: హజ్రత్ ఉస్మాన్ రజితో వారు వ్యవహరించిన విషయంను చూసినచో వారు ఏమాత్రం భయపడలేదని అర్థమవుతుంది. అనగా హజ్రత్ ఉస్మాన్ రజి తమ పట్ల ఎలా వ్యవహరిస్తారో అనే భయాన్ని కల్గి ఉండలేదు. చరిత్ర చెప్పు సత్యమేమనగా, దుష్టులు మదీనాను అధీపర్చుకున్న తరువాత వారు నమాజ్ కంటే ముందుగా మస్జిద్‌లో చేరి మదీనా వాసులను ఒకరితో మరొకరిని కలుసుకోకుండా వేరు వేరుగా ఉంచేవారు. అనుచరులు ఏకమై ఎక్కడ వారిని ఎదుర్కొంటారో అని భయపడేవారు. ఇంత అలజడులు, అల్లరులు కొనసాగుచున్నప్పటికి హజ్రత్ ఉస్మాన్ రజి నమాజ్ సల్పడం కోసం మస్జిద్‌కు ఒంటరిగానే వెళ్ళేవారు. కొంచం కూడ భయపడలేదు. ప్రజలు వారిని నిలువరించనన్ని రోజులు వారు మస్జిద్‌కు వచ్చేవారు. అల్లరులు మితిమీరిపోయి, ఆ దుష్టులు హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటిపై దాడి చేసినప్పుడు వారు అనుచరులను తమ ఇంటికి కాపలాగా నియమించుటకు బదులుగా వారు దేవునిపై ప్రమాణం చేసి, తమ ప్రాణాలను కాపడడం కోసం మీరు మీ ప్రాణాలను ఆపదలో పడవేసుకోవద్దని నచ్చజెప్పి అనుచరులను వారి వారి ఇళ్ళకు పంపించారు. అమరత్వంకు భయపడు వ్యక్తి ఎవరైనా ఇలా చేస్తారా?. నా గురించి ఆలోచించకండి మీరు మీ ఇళ్ళకు వెళ్ళిపోండి అని వారు ప్రజలకు ధైర్యాన్నిచ్చేవారు. కావున హజ్రత్ ఉస్మాన్ రజికు వారి అమతర్వం పట్ల వారికి ఎలాంటి చింతన లేకుండెను అని అర్థమవుతుంది. ఆయా ఘటనలను చూసి హజ్రత్ ఉస్మాన్ రజి ఏమాత్రం భయపడలేదు అనుటకు ఒక బలమైన ఆధారం గలదు. నేను జుమా ప్రసంగం ముందులోనే ఈ విషయాన్ని ప్రస్తావించాను. అదేమనగా, ఆ వ్యతిరేకతలు ప్రారంభమవుచున్న సమయంలో ఒకసారి హజ్రత్ ముఆవియా హజ్ యాత్ర కోసం వచ్చారు. ఆ తరువాత వారు సిరియాకు తిరిగి పోతూ మదీనాలో హజ్రత్ ఉస్మాన్ రజిను కలుసుకొనుటకు వచ్చారు. ఆపై మీరు సిరియాకు రండి, అక్కడ ఇలాంటి వ్యతిరేకతల నుండి మీరు సురక్షితముగా ఉంటారు అని అమీరే ముఆవియా హజ్రత్ ఉస్మాన్ రజితో విన్నవించుకోగా, అందుకు వారు ముఆవియా! నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యంను కాదని మరే విషయానికి ప్రాధాన్యత ఇవ్వను అని తెలిపారు. అప్పుడు హజ్రత్ ముఆవియా ఒకవేళ మీరు అందుకు సిద్ధముగా లేనిచో నేను సిరియా నుండి మీ రక్షణ కొరకు ఒక సైనిక బృందాన్ని పంపిస్తాను అని విన్నవించుకున్నారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి నేను నా రక్షణ కొరకు ఒక సైన్యాన్ని ప్రక్కన పెట్టుకొని ముసల్మానుల సంపదను ఖర్చుచేయాలని భావించడం లేదని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ ముఆవియా ఇలా అన్నారు: ఓ అమీరుల్ మోమినీన్! ప్రజలు మిమ్ములను మోసపూరితముగా హతమార్చేదరు. లేదా మీతో బహిరంగముగానే యుద్ధం చేయవచ్చును. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి ఈ విషయంలో నాకు ఎలాంటి భయాందోళనలు లేవు. నాకు నా దేవుడు ఒక్కడే చాలును అని సమాధానం ఇచ్చారు. మరల ముఆవియా ఇలా విన్నవించుకున్నారు. ఆ దుష్టులకు కొందరు గొప్పగొప్ప అనుచరుల విషయంలో గర్వం ఉన్నది. మీ తరువాత వారు బాధ్యతలను చేపట్టుతారని వారు భావిస్తున్నారు. కావున వారు వారి పేర్లను ప్రస్తావించుతూ ప్రజలను మోసం చేస్తారు. కావున మీరు ఏమి చేయలేక పోయినను చివరికి వారినైన మదీనా నుండి వెళ్ళగొట్టి, ఇతర దేశాలకు పంపించండి, తద్వారా ఆ దుష్టుల ఆగడాలు కొంత మేరకు తగ్గవచ్చును, అప్పుడు వారు మదీనాలో ఈ బాధ్యతను చేపట్టుటకు ఎవరు లేరని భావించి మిమ్ములను వ్యతిరేకించడం మానుకుంటారు అని సలహా ఇచ్చారు. అయినా కూడ హజ్రత్ ఉస్మాన్ రజి వారి మాటలను వినలేదు. పైగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏకంచేసిన అనుచరులను నేను మదీనా నుండి వెళ్ళగొట్టడం ఎలా సాధ్యమవుతుంది? అని అన్నారు. హజ్రత్ ముఆవియా ఆ సమాధానాలను విని ఏడ్చారు. ఒకవేళ మీరు ఏమి చేయలేకున్నచో కనీసం నా రక్తానికి ప్రతీకారం ముఆవియా తీసుకుంటాడు అని ప్రకటించండి అన్ని విన్నవించుకున్నారు. అందుకు కూడ హజ్రత్ ఉస్మాన్ రజి ముఆవియా! నీకు తొందరపాటు ఎక్కువ, ముసల్మానులతో కఠినముగా వ్యవహరిస్తావు అనే భయం నాకు ఉన్నది, కావున నేను ఆ ప్రకటన కూడ చేయలేను అని అన్నారు. ఇప్పుడు చెప్పండి హజ్రత్ ఉస్మాన్ రజి అధైర్యవంతులని అనేవారు అంటూ ఉంటారు. కాని మీరే చెప్పండి ఇంత గొప్ప సాహసాన్ని ఎవరు చూపగలరు. ఇలాంటి ఘటనలను చూసిన తరువత కూడ ఎవరైన వారు అనగా హజ్రత్ ఉస్మాన్ రజి పిరికివాడు అని అనగలరా?. ఒకవేళ వారికి భయం ఉన్నచో వెంటనే నీవు నా కొరకు ఒక సైన్యాన్ని పంపించుము, వారికి నేనే జీతం ఇస్తాను అని అనేవారు. ఒకవేళ వారికి భయం ఉన్నచో నాపైన ఎవరైన చేయి వేసినచో అందుకు ప్రతీకారం ముఆవియా తీసుకుంటాడు అని ప్రకటన చేసేవారు. కాని వారు రజి మాత్రం కేవలం ముఆవియా నీకు తొందరపాటు ఎక్కువ. కావున ఒకవేళ నేను నీకు అందుకు అవకాశంను కల్పించినచో నీవు ముసల్మానుల పట్ల కఠినముగా వ్యవహరిస్తావు అనే భయం నాకు ఉన్నది అని అన్నారు. అంతకు మించి చివరిలో శత్రువులు గోడలు దూకి వారి ఇంట్లోకి ప్రవేశించినప్పుడు కూడ వారు ఎలాంటి భయాందోళనలు లేకుండా ధైర్యముగా పవిత్ర

ఖుర్ఆన్ పారాయణం చేస్తున్నారు. చివరికి హజ్రత్ అబూబకర్ కుమారుడు అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా! ముందుకు వచ్చాడు. ఆపై హజ్రత్ ఉస్మాన్ రజి గడ్డంను పట్టుకొని గట్టిగా లాగాడు. హజ్రత్ ఉస్మాన్ రజి అతని వైపు చూస్తూ, ఓనా సోదరుడి కుమారా! ఒకవేళ నీ తండ్రి ఈ సమయంలో ఉన్నచో నీవు ఇలా చేసేవాడివి కావు అని అన్నారు. ఆ పదాలు వినడంతోనే తల నుండి పాదాల వరకు అతని శరీరం భయంతో వణుకసాగింది. సిగ్గుతో వెనుదిరిగి వెళ్ళిపోయాడు. ఆ తరువాత నేను ముందుగా తెల్పినట్లుగా మరొక దుష్టుడు ముందుకు వచ్చి ఇనుప రాడుతో హజ్రత్ ఉస్మాన్ రజి తలపై బలంగా దాడి చేశాడు. ఎదురుగా ఉన్న ఖుర్ఆన్ మజీద్‌ను కాలితో తన్నాడు. అతడు తప్పుకోగానే మరొక వ్యక్తి వచ్చి ఖడ్గముతో దాడి చేయగా హజ్రత్ ఉస్మాన్ రజి అమరులయ్యారు. ఆయా ఘటనలను చూసిన తరువాత ఎవరైన హజ్రత్ ఉస్మాన్ రజి భయభ్రాంతులకు గురైనారని చెప్పగలరా?. (ఖిలాఫతే రాషిదా, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 15, పుట 536-537).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు: ఏ విధముగానైతే హజ్రత్ నూహ్(అ), హజ్రత్ ఇబ్రాహీం(అ), హజ్రత్ దావూద్(అ), హజ్రత్ సులైమాన్ (అ) మరియు ఇతర ప్రవక్తలు అవతరించారో అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ అవతరించారు. మరియు ఏ విధముగానైతే పూర్వపు ప్రవక్తల తరువాత ఖిలాఫత్ కొనసాగినదో అదే విధముగా వీరి తరువాత కూడ ఖిలాఫత్ కొనసాగింది. ఒకవేళ మనం తెలివితో చూసినట్లైతే, దాని వాస్తవికతను అర్థం చేసుకొనుటకు ప్రయత్నించినచో ఇదొక అద్భుతమైన పరంపర అనే విషయం మనకు తెలుస్తుంది. అనగా ఖిలాఫత్ పరంపర ఒక అద్భుతమైన వ్యవస్థ. నేను తెల్పునదేమనగా, ఒకవేళ 10వేల వంశాలు ఈ ఖిలాఫత్ పరంపర స్థిరత్వం కోసం త్యాగాలు చేసినను ఏ మాత్రం గొప్పకాదు. ఇతరుల గూర్చి నాకు తెలియదు. కాని నాకు తెలుసునదేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలపు చరిత్రను చదివిన తరువాత హజ్రత్ ఉస్మాన్ రజిగారు అనుభవించిన కష్టాలను చూసినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించి వారిలో సృష్టింప జేసిన తేజస్సు మరియు ఆధ్యాత్మికత మనకు కనిపిస్తుంది. కావున ఈ సందర్భముగా నేను తెల్పునదేమనగా, ఒకవేళ ప్రపంచములో నాకు చెందిన 10వేల తరాలు జన్మించినను వారందరు ఏకమై ఆ ఆపదను తప్పించుటకు త్యాగాలు చేసినచో అది ఒక చిన్న ప్రాణికి బదులుగా ఏనుగును కొనుగోలు చేసుకున్నట్లు అవుతుంది. అనగా ఒక చిన్న పాటి వస్తువుతో ఒక పెద్ద వస్తువును పొందడం. చాలా తెలికైన వ్యాపారం. వాస్తవానికి మనకు ఒక వస్తువు విలువ తరువాత తెలుస్తుంది. (నభువ్వత్ అవుర్ ఖిలాఫత్ అప్నే వక్త్ మే జహూర్ పజీర్ హో జాతి హై. అన్వారుల్ ఉలూమ్ సంపుటి 18, పుట 246)

దాని ప్రాధాన్యత మనకు తరువాత అర్థమవుతుంది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి తరువాత ఖిలాఫత్‌పై అధిష్టించుటకు హజ్రత్ ఉస్మాన్ రజి అర్హులు అనియే అనుచర రజియల్లాహు అన్‌హుం అజ్మయీన్‌లు గుర్తించారు. వారు గొప్ప గొప్ప అనుచరుల అభిప్రాయం మేరకు ఎన్నుకోబడ్డారు. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అల్లుడు కూడ. తమ కుమార్తెలను ఒకరి తరువాత మరొకరిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికిచ్చి వివాహం జరిపించారు. రెండవ కుమార్తే మృతి చెందినప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఒకవేళ నాకు మరొక కుమార్తే ఉన్నచో ఆమేను కూడ నేను హజ్రత్ ఉస్మాన్ రజికు ఇచ్చివివాహం చేయుదును. దీని ద్వారా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దృష్టిలో వారి స్థాయి, విలువ ఏ విధముగా ఉండేదో మనకు అర్థమవుతుంది. హజ్రత్ ఉస్మాన్ రజి మక్కా వారి దృష్టిలో కూడ చాలా గొప్ప స్థాయిని గౌరవాన్ని కల్గియుండేవారు. ఆ కాలంలో అరబ్ దేశ పరిస్థితుల దృష్ట్యా వారే అత్యంత సంపన్నులు. హజ్రత్ అబూబకర్ రజి ఇస్లాంను స్వీకరించిన తరువాత ప్రత్యేకించి కొంత మందిని ఎన్నుకొని వారు ఇస్లాంను గూర్చి ప్రచారం చేశారు. వారిలో ఒకరు హజ్రత్ ఉస్మాన్ రజి కూడ ఉన్నారు. వారిపై హజ్రత్ అబూబకర్ రజికు ఉన్న నమ్మకం వమ్ము కాలేదు. కొన్ని రోజుల ప్రచారంతోనే హజ్రత్ ఉస్మాన్ రజి ఇస్లాంను స్వీకరించారు. అలా వారు అస్సాబిఖూనల్ అవ్వలూన్ అనగా ఇస్లాంలో ప్రవేశించిన అత్యంత మొదటి వర్గములో వారు పరిగణించబడ్డారు. వారిని గూర్చి పవిత్ర ఖుర్ఆన్ కూడ చాలా గౌరవ ప్రదమైన పదాలను ఉచ్చరించినది. అరబ్ దేశంలో వారికి ఉన్నటు వంటి గౌరవ మర్యాదలు మనకు ఈ ఘటన ద్వారా తెలుస్తాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక దైవ స్వప్నం మేరకు మక్కాకు బయలు దేరుతారు. మక్కావారు ఈర్ష్య, అసూయతో అంధులై ముసల్మానులకు ఉమ్రా చేయుటకు అనుమతించ లేదు. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయంలో మక్కావారితో చర్చలు జరుపుటకు ఒక గొప్ప వ్యక్తిని పంపాలని నిశ్చయించుకున్నారు. అందుకై హజ్రత్ ఉమర్ రజిను ఎంచుకున్నారు. అందుకు హజ్రత్ ఉమర్ ఇలా సమాధానం ఇచ్చారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నేను వెళ్ళుటకు సిద్ధముగానే ఉన్నాను. కాని మక్కా వారితో ఎవరైన సంభాషణలు జరుపు వారు ఉన్నచో అది కేవలం హజ్రత్ ఉస్మాన్ రజి గారే. ఎందుకనగా వారు అక్కడి ప్రజల దృష్టిలో చాలా గౌరవాన్ని కల్గి ఉన్నారు. కావున ఈ విషయంలో మరొకరు అక్కడి వెళ్ళినచో హజ్రత్ ఉస్మాన్ రజితో లభించునంత గొప్ప సఫలము బహుశా లభించకపోవచ్చును. అని తెలిపారు. హజ్రత్ ఉమర్ రజి అభిప్రాయమును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఆమోదించారు. వారినే ఈ లక్ష్యము కొరకు పంపించారు. ఈ ఘటన ద్వారా కూడ హజ్రత్ ఉస్మాన్ రజికు మక్కా ప్రజల దృష్టిలో చాలా గౌరవ మర్యాదలు ఉన్నాయని అర్థమవుతుంది.




రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని చాలా గౌరవించే వారు. ఒకసారి హుజూర్ (స) పడుకొని ఉండగా హజ్రత్ అబూబకర్ రజి వచ్చారు. ఆ సమయంలో హుజూర్ (స) ఆ విధముగానే పడుకొని ఉన్నారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి వచ్చారు. అయినా కూడ హుజూర్ (స) ఆ విధముగానే పడుకొని ఉన్నారు. ఆ తరువాత హజ్రత్ ఉస్మాన్ రజి వచ్చారు. అప్పుడు వెంటనే తమ వస్త్రాలను సరిచేసు కున్నారు. ఆపై ఇలా అన్నారు. హజ్రత్ ఉస్మాన్ చాలా బిడియస్తులు, కావున వారి భిడియంను దృష్టియందుంచుకొని ఇలా సరి చేసుకుంటున్నాను అని అన్నారు. వారు చాలా కొద్ది మందిలో ఒకరు. అనగా హజ్రత్ ఉస్మాన్ రజి ఇస్లాంను స్వీకరించుటకు ముందు కూడ ఎన్నడు మధ్యపానంను సేవించలేదు, వ్యభిచారపు దరిదాపులకు కూడ వెళ్ళలేదు. అలాంటి కొద్ది మంది గొప్పవారిలో హజ్రత్ ఉస్మాన్ రజి కూడ ఒకరు. అరబ్ దేశంలో మద్యం సేవించడంను గొప్పగా చెప్పుకునేవారు, వ్యభిచారం చేయడం అక్కడి ప్రజల రోజువారి పని. అలాంటి వాతవరణంలో ఇలాంటి ఉన్నత లక్షణాలు గలవారు ఇస్లాంకు పూర్వం అరబ్‌లో చాలా తక్కువ మంది ఉండేవారు. మొత్తానికి వారు ఒక సాధారణ వ్యక్తి కాదు. ఎన్నో ఉన్నతమైన గుణగణాలు వారిలో కనిపించును. ప్రపంచ పరంగా చూసినను వారు చాలా గొప్ప స్థాయిని కల్గియుండేవారు. ఇస్లాంలో ప్రాధాన్యతను పొందినవారు. వారిని చూసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా సంతోషించేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందునాటికి హుజూర్ (స) ప్రీతిని పొందిన ఆ ఆరుగురు అనుచరులలో వీరు ఒకరు అని హజ్రత్ ఉమర్ రజి తెల్పినారు. ఆపై వారు రజి అష్రా ముబష్షిరాలో ఒకరు. అనగా ఈ భూలోకంలోనే స్వర్గంలో ప్రవేశిస్తారనే శుభవార్తను పొందిన 10 అనుచరులలో వీరు ఒకరు. (ఇస్లాం మే ఇఖ్తిలాఫాత్ కా ఆఘాజ్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 4, పుట 251-253).

హజ్రత్ ఉస్మాన్ రజి అమరత్వము గురించి ఇట్లు చెప్పుకుంటారు. హజ్రత్ ఉస్మాన్ రజి 35 హిజ్రి సంవత్సరములో జుల్‌హజ్జహ్ 17 లేదా 18వ తేదీన శుక్రవారము రోజున అమరులైరి. అబూ ఉస్మాన్ నహ్దీ ప్రకారము హజ్రత్ ఉస్మాన్ రజి తష్‌రీఖ్ రోజుల మధ్యలో అనగా జుల్ హజ్జహ్ 12వ తేదీన కాని ఇబ్నె అస్‌హాఖ్ ప్రకారము హజ్రత్ ఉమర్ రజి మృతి చెందిన 11 సంవత్సరములు 11 నెలలు 22 రోజుల తర్వాత హజ్రత్ ఉస్మాన్ రజి అమరులైనారు. అనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన 25 సం॥ల తర్వాత అమరులైనారు. (అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 3, పుట 159, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బేహ్‌రూత్ 2002)

మరొక కథనము ప్రకారము అబ్దుల్లాహ్ బిన్ అమర్ బిన్ ఉస్మాన్ ఇట్లు తెలిపారు. హజ్రత్ ఉస్మాన్ రజి శుక్రవారము రోజున హిజ్రి 36వ సంవత్సరము జుల్ హజ్జహ్ 18వ తేదీన అస్ర్ నమాజ్ తర్వాత 82 సం॥ల వయసులో అమరులైనారు. అమరులైన రోజు వారు ఉపవాసముతో ఉన్నారు. అబూమ'షర్ ప్రకారము అమరులైనప్పుడు వారి వయసు 75 సం॥లు ఉండెను. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 43, జికర్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ అహ్‌యా అత్తారాసుల్ అరబి బెహ్‌రూత్ 1996)

హజ్రత్ ఉస్మాన్ రజి జనాజ, సమాధి చేయబడుట గురించి నియార్ బిన్ ముకర్రమ్ ఇట్లు ఉల్లేఖించారు. శనివారము సాయంత్రము మగ్రిబ్, ఇషా మధ్యలో హజ్రత్ ఉస్మాన్ రజి పార్థివ దేహమును మేము నలుగురు వ్యక్తులము అనగా జుబైర్ బిన్ ముత్అమ్ రజి, హకీమ్ హజామ్ రజి, అబూహజమ్ బిన్ హుజైఫ రజి ఎత్తుకున్నాము. హజ్రత్ జుబైర్ బిన్ ముత్అమ్ రజి వారి జనాజ నమాజ్ చదివించారు. ముఆవియహ్ ఈ విషయమును ధృవీకరించారు. వీరు నలుగురే వారి సమాధిలోకి దిగారు. మరొక కథనములో ఇట్లు గలదు. హజ్రత్ జుబైర్ బిన్ ముత్ఇమ్ రజి 16 మందితో కలిసి జనాజ నమాజ్ చదివించారు. అల్లామా ఇబ్నే సఅద్ అభిప్రాయము మేరకు మొదటి కథనమే చాలా వరకు సరైనది. అనగా నలుగురు వ్యక్తులు ఉన్నటు వంటి కథనము. నలుగురు వ్యక్తులు మాత్రమే హజ్రత్ ఉస్మాన్ రజి జనాజ నమాజ్ చదువినారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 43, జికర్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ అహ్‌యా అత్తారాసుల్ అరబి బెహ్‌రూత్ 1996).

అబ్దుల్లాహ్ బిన్ అమర్ బిన్ ఉస్మాన్ ఇట్లు ఉల్లేఖించారు. హజ్రత్ ఉస్మాన్ రజి శనివారము రాత్రి మగ్రిబ్ ఇషా మధ్య హష్షే కౌకబ్‌లో సమాధి చేయబడ్డారు. రబీ బిన్ మాలిక్ తమ తండ్రి మాధ్యముతో ఇట్లు ఉల్లేఖించారు. తమ మృతులను హష్షే కౌకబ్‌లో సమాధి చేయాలని ప్రజలు కోరుచుండెను. హష్ అనగా చిన్న తోట. ఈ తోటకు యజమాని అయిన ఒక అన్సారి పేరు కౌకబ్. జన్నతుల్ బఖీకి అతి సమీపములో ఈ తోట వున్నది. హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి ఇట్లనేవారు. ఒక సత్పురుషుడు త్వరలోనే మృతి చెందును. అప్పుడతడు అక్కడ సమాధి చేయబడును. అనగా హష్షే కౌకబ్‌లో సమాధి చేయబడును. ప్రజలు అతణ్ణి అనుసరింతురు. మాలిక్ బిన్ అబూ ఆమిర్ ఇట్లు ఉల్లేఖించారు. అందరికంటే మొదట అక్కడ హజ్రత్ ఉస్మాన్ రజి సమాధి చేయబడ్డారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట42-43, జికర్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ అహ్‌యా అత్తారాసుల్ అరబి బెహ్‌రూత్ 1996) (అల్ అసాబ ఫిత్తమీజ్‌స్సహాబ, సంపుటి 5, పుట 468, కౌకబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005).

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

హ్రజత్ ఉస్మాన్ రజి సమాధి చేయబడుటను గురించి ఇట్లు కూడ కథనము లభిస్తుంది. దుష్టులు, తిరుగుబాటుదారులు మూడు రోజుల వరకు వారిని సమాధి చేయకుండా అడ్డుకొన్నారు. తబ్రీ చరిత్ర పుస్తకములో ఇట్లు ప్రస్తావన గలదు. అబూబషర్ ఆబిది ఇట్లు ప్రస్తావించారు. హ్రజత్ ఉస్మాన్ రజి భౌతికకాయము మూడు రోజుల వరకు శవ వస్త్రము, సమాధి చేయకుండా ఉన్నది. వారిని సమాధి చేయకుండా అడ్డుకున్నారు. అనంతరం హ్రజత్ అలీరజితో హ్రజత్ ఉస్మాన్ రజిసమాధి చేయబడుట గురించి హ్రజత్ హకీమ్ బిన్ హజామ్ రజి, హ్రజత్ జుబైర్ బిన్ ముత్ఇమ్ రజి చర్చించారు. అనగా హ్రజత్ ఉస్మాన్ రజి కటుంబ సభ్యులతో వారిని సమాధి చేయుట గురించి అనుమతి తీసుకోవాలని కోరినారు. అందుకు హ్రజత్ అలీరజి అనుమతి కోరగా వారు హ్రజత్ అలీ రజికు అనుమతినిచ్చారు. దుష్టులు ఈ విషయము విన్నప్పుడు రాళ్ళు తీసుకొని దారిలో కూర్చొన్నారు. హ్రజత్ ఉస్మాన్ రజి జనాజతో వారి కుటుంబ సభ్యులు కొందరు బయలు దేరినారు. మదీనాలోని ఒక ప్రాంతము హష్షే కౌకబ్‌నకు వారు వెళ్ళుచున్నారు. యూదులు కూడ తమ మృతులను అక్కడే సమాధి చేసేవారు. హ్రజత్ ఉస్మాన్ రజి జనాజ బయటికి రాగానే ఆ దుష్టులు జనాజ మంచముపై రాళ్లు విసిరి జనాజను క్రింద పడవేయుటకు ప్రయత్నించారు. హ్రజత్ అలీ రజికు ఈ విషయము తెలియగా అలా చేయకూడదని హ్రజత్ అలీ రజి వారికి సందేశము పంపారు. తద్వారా వారు అలా చేయకుండా ఆగిపోయిరి. అనంతరం హ్రజత్ ఉస్మాన్ రజి జనాజను తీసుకెళ్ళి హష్ కౌకబ్‌లో సమాధి చేశారు. అమీర్ ముఆవియహ్ పరిపాలన సమయము వచ్చినప్పుడు దాని ప్రహారీ గోడను కూల్చివేయాలని వారు ఆదేశించారు. తద్వారా అది జన్నతుల్ బఖీ అనగా ఖబ్రస్తాన్‌లో కలిసి పోయినది. తమ మృతులను హ్రజత్ ఉస్మాన్ రజి చుట్టు ప్రక్కల సమాధి చేయాలని వారు ప్రజలను ఆదేశించారు. అలా ఆ ప్రాంతము మొత్తం ముస్లిముల సమాధులతో నిండి పోయినది. (తారీఖస్త్ర తబ్రీ, సంపుటి 2, పుట 687, జికర్ ఖబర్ అనిల్ మవాజి దఫను ఫిహి ఉస్మాన్. .... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1987).

కొన్ని చరిత్ర పుస్తకములలో ఇట్లు కూడ ప్రస్తావన గలదు. ఈ ప్రాంతమును హ్రజత్ ఉస్మాన్ రజి స్వయంగా కొనుగోలు చేసి దానిని జన్నతుల్ బఖీలో కలిపివేసారు.

(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 3, పుట 586, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)

ఇంకా కొంత భాగము అనగా ప్రస్తావన మిగిలి వున్నది. బహుశా ఇంకా కొనసాగును. తర్వాత ప్రస్తావించబడును. ఇన్‌షాఅల్లాహ్.

ప్రస్తుతం నేను కొన్ని జనాజ నమాజులను చదివిస్తాను. వారి గురించి ప్రస్తావింతును. మొదటి ప్రస్తావన మౌల్వీ ముహమ్మద్ ఇద్రీస్ ముబల్లిఘ్ సిల్సిలహ్ అయూరికోస్ట్ గారిది. 27-28 ఫిబ్రవరి తేదీన మధ్య రాత్రి కొంచెం అనారోగ్యము తర్వాత మృతి చెందిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు ఆయూరికోస్ట్ పౌరులు. ప్రాథమిక విద్యాభ్యాసం తర్వాత బుర్కీనాఫాసు వెళ్లిపోయిరి. అక్కడ ప్రాపంచిక విద్యతో పాటు అరబి భాషలో ప్రావీణ్యత సాధించిరి. 1960 దశకంలో వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. 1983వ సం॥లో తమ స్వంత సంతోషముతో పాకిస్తాన్ వెళ్లిపోయిరి. అక్కడ అనగా జామిఅహ్ అహ్మదియ్య రబ్వాలో విద్యాభ్యాసం పూర్తి చేసుకొని ఆయూరికోస్ట్‌లో ముబల్లిఘ్‌గా నియమితులైరి. మృతులు వయసియ్యత్ చేసి వుండిరి. వారు ప్రస్తావించిన పాకిస్తాన్ సంఘటన కూడ చాలా ఆసక్తికరంగా వుంది. వారి వద్ద వున్న నగదుతో వీరు విమాన టికెట్ కొనుగోలు చేసుకొనిరి. పాకిస్తాన్ చేరుకొనిరి. కాని ఇటు పాకిస్తాన్‌లో గాని అటు ఆయూరికోస్ట్‌లో గాని ఎవరికి సమాచారమివ్వలేదు. అక్కడికి చేరుకొని విమానాశ్రయము నుండి బయటికి వచ్చిరి. చాలా ఆందోళన చెందుతుండిరి. అక్కడ వున్న ఒక వ్యక్తి వద్దకు చేరుకొనిరి. కాదు ఆ వ్యక్తే స్వయంగా వీరి వద్దకు వచ్చెను. మీరెక్కడి నుండి వచ్చారు? ఎక్కడికి వెళ్లాలి అని అడిగిరి. వారికి ఇంగ్లిష్ రాదు, ఉర్దు కూడ రాదు. అరబి భాషలో అతి సంక్షిప్తంగా మాట్లాడుకొనిరి. అలా అతడు వారిని అహ్మదియ్య హాల్‌కు తీసుకొని వచ్చెను. ఒక విదేశి వ్యక్తి వచ్చాడు. మీరు అతణ్ణి తీసుకొని వచ్చారని నా భార్య రాత్రి స్వప్నములో చూసినట్లు చెప్పినది. అందుకే నేను విమానాశ్రయానికి వెళ్లానని వారు చెప్పిరి. విమానము నుండి దిగిన తర్వాత మీరు మాత్రమే ఆందోళన చెందుతున్నట్లు నేను చూసి నా భార్య స్వప్నములో చూచిన వ్యక్తి వీరే కావచ్చునని నేను భావించితిని. ఇలా అల్లాహ్ తఆలా తగిన ఏర్పాట్లు చేసెను. వారు ఈ సంఘటనను వినిపించి ఇట్లు చెప్పుకునేవారు. నేను ప్రయాణమంతా దిగిన తర్వాత అప్పుడు కూడ దుఆ చేస్తుంటిని. దుఆ మహిమ వల్లనే అల్లాహ్ తఆలా ఇలా ఏర్పాట్లు చేసెను. నేను వస్తున్నట్లు ఒక రాత్రి క్రితమే ఈ అహ్మదీయుని భార్యకు కరాచీలో స్వప్నము చూపించెను. ఇలా వారు మొదట అహ్మదియ్య హాల్ చేరుకొని, తర్వాత రబ్వా చేరుకొనిరి. సారాంశమేమనగా వీరు చాలా పుణ్యులు, దుఆ చేసే ధర్మమూర్తులు.

ఆయూరి కోస్ట్ మిష్నరి ఇంచార్జి ఖయ్యూమ్ పాషా గారిట్లు తెలిపిరి. బుర్కీనాఫాసులో కూడ మేము మూడు సంవత్సరములు కలిసి పని చేశాము. అనంతరం ఆయూరికోస్ట్‌లో కూడ కలిసి పని చేసే అవకాశము లభించినది. జమాఅత్‌తో, హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో వారికి అంతులేని ప్రేమ వుండెను. వీరాభిమానిగా వుండిరి. ప్రార్థనలు సలుపేవారు. దాతృత మనస్కులు. ప్రజలకు చాలా సహాయము చేసేవారు. పిల్లలను తమ ఇంట్లో పెట్టుకొని వారి విద్య ఖర్చులతో పాటు ఇతర ఖర్చులు భరించేవారు. ధార్మిక ప్రచారములో ఎల్లప్పుడు ముందు వరుసలో వుండేవారు. అతిథిమర్యాదలు కూడ వారి ప్రత్యేక గుర్తింపుగా నిలిచెను. ప్రచారము చేయు విధానము చాలా మంచిగా వుండెను. చాలా విద్యావంతులు కూడ. వారి విధానమును ప్రజలు ఇష్టపడేవారు. ప్రచారము ఎక్కడ కూర్చున్నా ప్రజలు వారి చుట్టు గుమికూడేవారు. తహజ్జుద్ నమాజ్ సలుపేవారు. నిజమైన స్వప్నములు చూసేవారు. నిస్వార్థ మనస్కులు. సిద్దీఖ్ జియాలు ఆయూరికోస్ట్ ముఅల్లిమ్ గారిట్లు తెలిపిరి. మౌల్వీ ఇద్రీస్ తీరు గారు జమాఅత్, ఖిలాఫత్ పట్ల అమితాభిమానము కలిగి వుండిరి. అనుక్షణం జమాఅత్ కొరకు త్యాగము చేయుటకు సిద్ధముగా వుండేవారు. ఇంకా ఇట్లు తెలిపిరి. జమాఅత్‌తో వారి కంటే ఎక్కువ ప్రేమ కలిగి వున్నట్లు నేను మరొకరిని చూడలేదు. మీ జాతీయత ఏమిటి అని వారిని అడిగినప్పుడు నేను ఆఫ్రీకన్ కాదు, యూరోపియన్ కాదు నా దేశీయత ఏమియును లేదు నా గుర్తింపు అహ్మదియ్యత్ అని సమాధానమిచ్చేవారు. ఆయూరికోస్ట్ ప్రారంభ అహ్మదీయులలో వారొకరు. ఆయూరికోస్ట్ ముబల్లిఘ్ బాసిత్ గారిట్లు వ్రాసిరి. ఖిలాఫత్‌తో ముడిపడివుండాలని ఎల్లప్పుడు వారు హితబోధ చేసేవారు. నేను పొందిన ప్రతి శుభము ఖిలాఫత్ వల్లనే లభించినదని చెప్పేవారు. విద్యాపరంగా సైతం వారు చాలా ఉన్నత స్థాయికి చేరుకొనిరి. వారి మాతృభాష జూలాతో పాటు ఫ్రెంచ్, అరబి, ఉర్దులో కూడ వారికి మంచి పట్టు వుండెను. లిటరేచర్‌లో నిపుణులు, వాదిగా వుండిరి. వహాబీ విద్యావంతులతో చర్చలు జరిపేవారు. సాన్‌పేద్రులో జరిగిన ఒక చర్చ సంఘటనను ఒక అహ్మదీ సోదరుడు అబ్దుల్లాహ్ గారిట్లు వినిపించిరి. వహాబీల మస్‌జిద్‌లోకి ప్రవేశించిన తర్వాత పవిత్ర ఖుర్‌ఆన్ నిదర్శనములు మాత్రమే ఇవ్వవలెనని నిబంధన కుదిరెను. ఉదయం ఎనిమిది గం॥ల నుంటి సాయంత్రం ఆరు గం॥ల వరకు చర్చ నిర్విరామంగా కొనసాగెను. మధ్యలో నమాజుల కొరకు మాత్రమే విరామం ఇవ్వబడెను. అప్పుడు మౌల్వీగారు ఇచ్చిన నిదర్శనములకు వ్యతిరేక మౌల్వీగారు సమాధానములు ఇవ్వలేక పోయిరి. వ్యతిరేకులు తమ ఓటమిని అంగికరించిరి. తద్వారా ఈ చర్చలో అహ్మదియ్యత్‌కు విజయము లభించెను. ఇంకా ఇట్లు వ్రాసిరి. వారొక గ్రంథాలయము మాదిరిగా వుండిరి. ప్రచార మైదానములో వారికి సూచనలు నోటికి గుర్తుండేవి. కావున వారు ఏ భాషలోనైనా అనగా ఉర్దు అయినా లేదా అరబిలో అయినా లేదా ఫ్రెంచ్‌లో అయినా తక్షణమే వినిపించేవారు. దుఆను సదా తమ ఆయుధముగా మలచుకునేవారు. దుఆలు చేయాలని అందరిని ఉపదేశించేవారు. వారి జ్ఞాపకార్థం భార్యతో పాటు నలుగురు కుమార్తెలు ఒక కుమారులున్నారు. వ్యవస్థతో చురుకుగా సంబంధము కలిగి వుండుటకు అల్లాహ్ తఆలా వారి పిల్లలను అనుగ్రహించుగాక! వారి కోరిక మేరకు వారిని వ్యవస్థలో భాగంగా చేయుగాక! ఎక్కువ సంబంధము లేదు. కనుక అల్లాహ్ తఆలా కరుణించుగాక! అల్లాహ్ తఆలా వారితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించి , వారి స్థాయి అంతస్థులను పెంచుగాక!

రెండవ జనాజ గౌ॥ అమీనా నాయిగాకారె గారిది. వీరు ముహమ్మద్ అలీ కారె అమీర్ మిష్నరి ఇంచార్జి యుగాండా గారి సతీమణి. ఫిబ్రవరి 20వ తేదీన మృతి చెందిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరొక నిరాడంబరురాలు, విద్యావంతులైన వీర వణిత. వీరి భర్త కారె గారిట్లు తెలిపిరి. నేను సఫలమైన మురబ్బి అగుటకు ప్రత్యేక కారణము నా భార్య. యుగాండా పౌరురాలు అయినను చాలా వినయము, విశ్వసనీయత కలిగి వుండిరి. వారిట్లు తెలిపిరి. మా వివాహము అయినప్పుడు వారి వయసు 19 సం॥లు వుండెను. వారికి పవిత్ర ఖుర్‌ఆన్ చదవరాకుండెను. కాని వారికి ఇటువైపు చాలా ఉత్సాహము, ఆసక్తి వున్నందున వారు పవిత్ర ఖుర్‌ఆన్ చదవడం నేర్చుకొనిరి. దాని అర్థములను గ్రహించుటకు ప్రయత్నించేవారు. వివిధ పదవులలో వుంటూ జమాఅత్ సేవ చేయు అనుగ్రహము వారికి లభించినది. 2005వ సం॥లో వారిని సదర్ లజ్నగా నియమించబడెను. వారికి ప్రచారము పట్ల ఆసక్తి వుండెను. ఏదో ఒక తప్పుడు నేరములో వారికి ఒకటి రెండు సార్లు కారాగారము కూడ వెళ్లవలసి వచ్చెను. అందులో వారి తప్పదమేమి లేకుండెను. అక్రమంగా వారిని కారాగారమునకు పంపబడెను. సంస్కరణ విషయములో వారు ఆదర్శంగా వుండిరి. వారు చాలా ధైర్యముతో అహ్మదియేతరుల విమర్శలకు సమాధానములిచ్చేవారు. వారి కుమార్తె ఇట్లు తెలిపిరి. వారు ఆరోగ్యముగా వున్నను అనారోగ్యముగా వున్నను ప్రతి స్థితిలో నమాజులకు కట్టుబడి వుండేవారు. ప్రతి సం॥ రమజాన్‌లో ఇతికాఫ్ కూర్చునేవారు. వ్యక్తిగత విమర్శలను భరించేవారు కాని మతము గురించి విమర్శలను సహించేవారు కాదు. వారికి రాజకీయ పరంగా వివిధ పదవులలో పని చేసే అనుగ్రహము లభించినది. మృతురాలు వసియ్యత్ చేసిరి. వీరి జ్ఞాపకార్థం భర్తతో పాటు ఆరుగురు పిల్లలున్నారు. ఇద్దరు కుమారులు మిష్నరీగా పని చేస్తున్నారు.

మరో జనాజ గౌ॥ నూహీ ఖజఖ్ సిరియా నివాసులది. డిసంబర్ 10వ తేదీన 48 సం॥ల వయసులో మృతి చెందిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. హ్రజత్ మౌలానా జలాలుద్దీన్ షంస్ దమిష్ఖ్ నుండి హైఫా వెళ్లినప్పుడు మృతుల వంశములో అహ్మదియ్యత్ 1928వ సం॥లో వచ్చినది. హైఫా ప్రప్రథమ అహ్మదీ గౌ॥ రాషిద్ బఖీస్ బుస్తి గారి ప్రచారముతో మృతుని ముత్తాత అలీ సాలిహ్ ఖజఖ్ గారు, వారి సోదరుడు ముహమ్మద్ ఖజఖ్ గారు తండ్రి తాహ్ ఖజఖ్ గారు మాజీ సదర్ జమాఅత్ ఉర్దన్ గారు కుటుంబ సభ్యులతో కలిసి బైఅత్ చేసిరి. (12వ పుటలో చదవండి)

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యాకాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

# జుమా ప్రసంగము

హ్రజత్ ఉస్మాన్ రజియల్లాహు తాలా అమరత్వం, ఆ తదుపరి ఘటనలు, రోజులను గూర్చి హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా వ్రాసారు:"ఇక మదీనా పూర్తిగా ఆ దుష్టుల ఆధీనంలోనే యున్నది, ఆ రోజులలో ఆ దుష్టులు చేసిన వికృతచేష్టలు చాలా ఆశ్చర్యాన్ని కల్గించాయి. హ్రజత్ ఉస్మాన్ రజిను హత్యచేశారు. అయినా కూడ వారి భౌతికదేహాన్ని సమాధి చేయడానికి కూడ అభ్యంతరాన్ని తెలిపారు. మూడు రోజుల వరకు వారిని సమాధి కాకుండా అడ్డుకున్నారు. చివరికి అనుచరుల ఒక బృందం ధైర్యము చేసి రాత్రివేళ వారి(రజి)ని సమాధి చేసింది.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉంగరం ముందుగా హుజూర్ (స) చేతికి ఉండేది, హుజూర్ (స) తరువాత హ్రజత్ అబూబకర్ రజి చేతికి ఉండేది, హ్రజత్ అబూబకర్ రజి తరువాత హ్రజత్ ఉమర్ రజి చేతికి ఉండేది. హ్రజత్ ఉమర్ రజి తరువాత ఆ ఉంగరం హ్రజత్ ఉస్మాన్ వద్దకు వచ్చినప్పుడు హ్రజత్ ఉస్మాన్ రజి ఒకసారి అరీస్ అనబడే ఒక బావి దిమ్మెపై కూర్చొని, కథకుడు ఇలా తెల్పుచున్నాడు, వారు ఆ ఉంగరాన్ని తీసి ఆడుతుండగా అది జారిపడి పోయింది. అనగా చేతి వ్రేళ్ళలో త్రిప్పుచుండగా జారి ఆ బావిలో పడిపోయింది.

హ్రజత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలోనే మస్జిద్‌ను పొడిగించడం, నూతనంగా నిర్మించడం వంటివి జరిగాయి. ఇది హిజ్రి 29వ సంవత్సరములో జరిగింది. హ్రజత్ ఉస్మాన్ రజి మస్జిద్‌ను పొడిగించినప్పుడు దానిని అందముగా తీర్చిదిద్దడం కోసం, పటిష్టముగా ఉంచడం కోసం కంకరను ఉపయోగిస్తూ, చిత్రలేఖనములను గీయించారు. హ్రజత్ ఉస్మాన్ రజి రాతి గోడలను నిర్మించారు. ఆ రాతి గోడపై కూడ చిత్రలేఖనమును గీయించారు. మస్జిదనబ్వీలో మొదటి సారిగా తెలుపుదనం కోసం సున్నంను ఉపయోగిం చారు. పై కప్పుకు కూడ కర్ర చెక్కలను ఉపయోగించారు.

హ్రజత్ ఉస్మాన్ రజి కాలంలో మస్జిద్‌కు ఆరు ముఖద్వారాలు ఉండేవి. మొదటి సారిగా మస్జిదనబ్వీకి చెందిన రాతి గోడలపై చిత్రలేఖనం గీయించారు. సున్నం వేశారు, హ్రజత్ ఖారిజా బిన్ జైద్ రజి కథనము ప్రకారం, హ్రజత్ ఉస్మాన్ రజి మస్జిదనబ్వీకి తూర్పు మరియు పశ్చిమ దిశలోని గోడలకు కిటికీలు అమర్చినారు. హిజ్రి 28వ సం॥లో హ్రజత్ ఉస్మాన్ కాలములోనే నావిక సైన్యమును కూడ సిద్ధము చేయబడెను. హ్రజత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలములో నావికా యుద్ధము చేసిన మొదటి వ్యక్తిగా అమీర్ ముఆవియహ్ బిన్ సుఫ్యాన్ నిలిచారు.

ప్రవర్తనల పరంగా అందరికంటే ఎక్కువ హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హ్రజత్ ఉస్మాన్ రజి పోలి వుండిరని కథనములలో హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపినట్లు గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో విషయమును పూర్తిగా చాలా అందముగా ప్రస్తావించుటలో హ్రజత్ ఉస్మాన్ రజి కంటే గొప్పవారిని నేను మరెవరిని చూడలేదు. కాని వారు ఎక్కువగా మాట్లాడక పోయేవారు.

మొదటి జనాజ ముబష్షిర్ అహ్మద్ రంగ్ ముఅల్లిమ్ గారిది. వీరు అహ్మద్ బఖ్ష్ గారి కుమారులు. మార్చి 10వ తేదీన సహజ మరణ ము పొందారు. మరో జనాజ అనగా ప్రస్తావన మునీర్ ఫరఖ్ గారిది. వీరు మాజీ అమీర్ జిల్లా ఇస్లామాబాద్. వీరు సుదీర్ఘ కాలము నుండి అనారోగ్యముతో బాధపడుతు మార్చి 9 వ తేదీన కెనడాలో 84 సం॥ల వయసులో మృతి చెందారు. ప్రస్తావించబడు జనాజ బ్రిగేడియర్ రిటైర్డ్ ముహమ్మద్ లతీఫ్ గారిది. వీరు రవాల్‌పిండి జిల్లాకు మాజి అమీర్‌లు. ఫిబ్రవరి 28న 77 సంవత్సరాల వయస్సులో మృతిచెందారు. ప్రస్తావించబడు జనాజ గౌ॥ కౌనక్ బెక్ ఉముర్ బైకొవ్ గారిది. వీరు ఖర్గజిస్తాన్‌కు చెందిన అహ్మదీయులు. ఫిబ్రవరి 22వ తేదినా 67 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.

## సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 19 మార్చి 2021, (19 అమాన్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

హ్రజత్ ఉస్మాన్ రజియల్లాహు తాలా ప్రస్థావన కొనసాగుచున్నది. వారి అమరత్వం, ఆ తదుపరి ఘటనలు, రోజులను గూర్చి హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు సంక్షిప్తముగా కొద్ది మేరకు రచించారు. వారు రజి ఇలా వ్రాసారు: "ఇక మదీనా పూర్తిగా ఆ దుష్టుల ఆధీనంలోనే యున్నది, ఆ రోజులలో ఆ దుష్టులు చేసిన వికృతచేష్టలు చాలా ఆశ్చర్యాన్ని కల్గించాయి. హ్రజత్ ఉస్మాన్ రజిను హత్యచేశారు. అయినా కూడ వారి భౌతికదేహాన్ని సమాధి చేయడానికి కూడ అభ్యంతరాన్ని తెలిపారు. మూడు రోజుల వరకు వారిని సమాధి కాకుండా అడ్డుకున్నారు. చివరికి అనుచరుల ఒక బృందం ధైర్యము చేసి రాత్రివేళ వారి(రజి)ని సమాధి చేసింది. వారి భౌతికదేహాన్ని తీసుక వెళ్ళుచున్న సమయంలో కూడ ఆ దుష్టులు ఆటంకాలను కల్గించసాగారు. కాని కొందరు అనుచరులు మాత్రం పూర్తి స్థాయిలో ఆ దుష్టులను ఎదురించుటకు ప్రయత్నించడంతో ఆ దుష్టులు తగ్గుముఖం పట్టారు. (ఇస్లాం మ్మే ఇఖ్తిలాఫాత్‌కా అఘాజ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 4, పుట 333).

హ్రజత్ ఉస్మాన్ రజియల్లాహ్ తాలా అన్‌హును గూర్చి ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక భవిష్యవాణి చేశారు. ఆ కథనము ఈ విధముగా గలదు: హ్రజత్ అబూమూసా అష్రీ రజి ఈ విధముగా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక తోటలోకి వెళ్ళారు, ఆపై తోట ప్రధాన ప్రవేశం ముందు కాపాల ఉండమని ఆదేశించారు. ఇంతలోనే ఒక వ్యక్తి వచ్చి లోనికి ప్రవేశించడానికి అనుమతిని కోరగా, అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని లోనికి అనుమతించుము, పైగా అతనికి స్వర్గపు సువార్తను తెలియజేయును అని ఆదేశించారు. ఆ వ్యక్తిని చూడగా వారు హ్రజత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హు. ఆ తరువాత మరొక వ్యక్తి వచ్చి, అనుమతిని కోరగా, అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని లోనికి అనుమతించుము, ఆపై అతనికి స్వర్గపు శుభవార్తను అందించువని ఆదేశించారు. ఆ వ్యక్తిని చూడగా వారు హ్రజత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు. ఆ తరువాత మరొక వ్యక్తి వచ్చి, అనుమతిని కోరగా, అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కొంత సమయం మౌనంగా ఉన్నారు. ఆ తరువాత వారిని లోనికి అనుమతించమని, ఆపై వారికి స్వర్గపు శుభవార్తను అందించమని, కాని అతడు ఒక పెద్ద సమస్యను ఎదుర్కొంటాడని తెలిపారు. ఆ వ్యక్తిని చూడగా వారు హ్రజత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజియల్లాహ్ అన్‌హు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్, అస్‌హాబున్నబియు (స) బాబు మనాకిబు ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్..హదీస్ 3699).

హ్రజత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ పర్వతంపై నిలబడ్డారు, హుజూర్ (స)తో పాటు ఆ సమయంలో హ్రజత్ అబూబకర్ రజి, హ్రజత్ ఉమర్ రజి, హ్రజత్ ఉస్మాన్ రజికూడ ఉన్నారు. అంతలోనే ఉహద్ పర్వతం కదలాడసాగింది. అప్పుడు హుజూర్ (స) ఇలా అన్నారు: ఉహద్ నిలబడుము. నా తెలిసినంత వరకు బహుశా హుజూర్ (స) తమ పాదాలతో ఆ పర్వతాన్ని త్రొక్కినట్లు ఉన్నారు. ఆపై ఇలా అన్నారు. నీపై ఒక దైవ ప్రవక్త, ఒక సత్యవంతుడు, ఇరువురు అమరులు ఉన్నారు.

(సహి బుఖారి కితాఅబుల్ ఫజాయిల్ అస్సహాబున్నబి (స) బాబ్ మనాకిబ్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్... హదీస్ 3699)

హ్రజత్ ఇబ్నే ఉమర్ రజిఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక విపత్తును గూర్చి తెలియజేస్తూ ఈ విధముగా అన్నారు. ఈ వ్యక్తి ఆ విపత్తు సమయంలో పీడితుడిగా హత్యచేయబడును. హుజూర్ (స) హ్రజత్ ఉస్మాన్ రజివైపు సైగ చేస్తూ పై పదాలను పలికారు. (సునన్ తిర్మిజి, అబ్వాబుల్ మనాకిబ్,......హదీస్ 3708).

హ్రజత్ ఉస్మాన్ రజిఆస్తులను గూర్చి ఈ విధమైన కథనాలు లభిస్తుంటాయి. ఉబైదుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఉత్బా ఈ విధముగా తెలియజేశారు. హ్రజత్ ఉస్మాన్ రజి హత్యచేయబడిన రోజునాటికి వారి ఖజానాలో మూడు కోట్లఐదు లక్షలదిర్హములు, లక్ష యాభై వేల దీనారులు ఉన్నాయి. ఆ ధనము మొత్తాన్ని దోచుకున్నారు. పైగా రబజ ప్రాంతంలో ఒకవేయ్యి ఒంటెలు ఉన్నాయి. హిజాజ్ ప్రాంతపు మార్గములో మదీనా నుండి మూడు రోజుల ప్రయాణ దూరంలో రబజ అనే నగరం గలదు. అదే విధముగా వారు రజి బరాదేస్ మరియు వాదిల్ ఖురాలో రెండు లక్షల దీనారులను సద్కా కొరకు బధ్రపరిచారు, ఆ ధనము నుండే సద్కా ఇచ్చేవారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 42, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ అహ్‌యా అత్తారాసుల్ అరబి, బెహ్‌రూత్ 1996)(ఫ్రాహాంగ్ సీరత్, పుట 130, జవాహిర్ అకాడవమి పబ్లికేషన్ కరాచి 2003)

గతంలో కూడ తెల్పబడిన విషయమేమనగా, నేను సంపన్నుడను, కాని ప్రస్తుతం నా వద్ద హజ్ యాత్ర కొరకు మాత్రమే రెండు ఒంటెలున్నాయని తెలిపారు. (ఇస్లాంలో ఇఖ్తిలాఫాత్‌కా ఆఘాజ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 4, పుట 294).

బహుశా ఈ ప్రస్తావన జాతి సంపదకు చెందినదై ఉండవచ్చును, కాని కథకుడు హ్రజత్ ఉస్మాన్ రజి సంపదగా పేర్కొనవచ్చును. లేదా ఒకవేళ వారి సంపాదనయే అయినను ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత తమ కోసం ఖర్చు చేసుకునేవారు కాకపోవచ్చును. మొత్తానికి ఇదొక కథనము దీనిని నేను ప్రస్తావించాను. ఇంతకు ముందు వారి ప్రస్తావనలో కూడ ఇందుకు సంబంధించిన ఒక కథనమును ప్రస్తావించడం జరిగింది. ఖజానాను కాపాడడం కోసం ఇద్దరు వ్యక్తులను నియమించినారు. దీని ద్వారా తెలియునదేమనగా అది జాతి సంపదయే, అందుకే దానిని కాపాడడం కోసం వారు రజి వ్యక్తులను కాపాలాగా నియమించారు. (ఇస్లాంలో ఇఖ్తిలాఫాత్‌కా ఆఘాజ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 4, పుట 329)

హ్రజత్ ఉస్మాన్ రజి హత్యను గూర్చి అనుచరులు ఈ విధముగా తెల్పుచున్నారు. హ్రజత్ ఉస్మాన్ రజిను గూర్చి మాకు తెలియజేయండని హ్రజత్ అలీరజిను కొందరు అడిగినప్పుడు వారు ఇలా తెల్పినారు: వారు ఎంత గొప్పవారనగా దేవదూతలు కూడ వారిని జున్నూరైన్ అని పిలుస్తుంటారు. (అల్ అసాబ ఫిత్తమీజ్జుస్సహాబ, సంపుటి 4, పుట 378, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005).

అల్లాహ్ తాలా దృష్టిలోకూడ వారు జున్నూరైన్ గానే పిలువబడేవారు.

హజ్రత్ అలీ రజి మరల ఇలా తెల్పినారు. హజ్రత్ ఉస్మాన్ రజి మా అందరిలో అందరి కంటే ఎక్కువ ఆప్యాయతలను చూపేవారు, హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హాకు హజ్రత్ ఉస్మాన్ రజి మరణ వార్త తెలియగానే వారు ఇలా అన్నారు. ఆ దుష్టులు వారిని హత్య చేశారు, వాస్తవానికి వారు అందరికంటే ఎక్కువ ఆప్యాయతలను చూపేవారు, అందరి కంటే ఎక్కువ ధైవభీతిని కల్గియుండేవారు. (అల్ అసబా ఫిత్తమీజుస్సహాబ సంపుటి 4, పుట 378, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005).

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అల్లుల్ల కోసం చేసిన దుఆలను గూర్చి ఒక కథనము ఇలా గలదు. అల్ ఇస్తియాబ్‌లో ఈ విధముగా వ్రాసిపెట్టియున్నది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు. నేను నా వైభవోపేతుడైన అల్లాహ్‌తో ఈ విధముగా దుఆ చేశాను. నా అల్లుల్లలో ఎవరిని కూడ మరియు నేను అల్లుడుగా ఉన్న వారి కుటుంబీకులలో ఎవరిని కూడ నరకంలో వేయకుము అని యాచించాను. (అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 3, పుట 156, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

హజ్రత్ ఉస్మాన్ రజి దుస్తువులు మరియు రూపురేఖలను గూర్చి మహ్‌మూద్ బిన్ లబీద్ ఇలా తెల్పుచున్నారు. వారు హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజిను పసుపు వన్నేతో కూడిన రెండు వస్త్రాలను కప్పుకొని ఒక కంచర గాడిదపై ప్రయాణిస్తుండగా చూసినట్లు తెలిపారు.

హకీం బిన్ సలత్ ఇలా తెల్పినారు: నా తండ్రి గారు నాకు ఈ విషయాన్ని తెల్పినారు. వారు హజ్రత్ ఉస్మాన్ రజి ప్రసంగించు చుండగా చూశారు. ఆ సమయంలో వారు నల్లటి వస్త్రాన్ని ధరించారు. గోరింటాకుతో రంగువేసుకున్నారు. సులైం అబూ ఆమర్ ఇలా తెల్పినారు. హజ్రత్ ఉస్మాన్ రజి యమన్‌కు చెందిన ఒక చాదర్‌ను కప్పుకొని ఉండగా నేను చూశాను. దాని విలువ 100 దిర్హములు ఉండును. ముహమ్మద్ బిన్ ఉమర్ ఇలా ఉల్లేఖించారు. నేను అమ్రూ బిన్ అబ్దుల్లాహ్, ఉర్వా బిన్ ఖాలిద్ మరియు అబ్దుర్రహ్మాన్ బిన్ అబూ జినాద్‌లను హజ్రత్ ఉస్మాన్ రజి రూపురేఖలను గూర్చి అడిగి తెలుసుకోగా, వారివురు ఎలాంటి భేధాభిప్రాయాలు లేకుండా వారిని గూర్చి చెప్పారు. వారు పొట్టిగా, పొడుగ్గా కాకుండా మధ్యస్థముగా ఉండేవారు. వారి ముఖము అందముగా, వారి చర్మము సున్నితముగా, గడ్డము ఒత్తుగా, పొడుగ్గా, గొదమ రంగు వర్ణములో, బలిష్టముగా, వేడల్పాటి చాతి, తల వెంట్రుకలు ఒత్తుగా ఉండేవి. వారు గడ్డానికి రంగు వేసుకునేవారు, వాఖిద్ బిన్ అబూ యాసిర్ ఇలా తెల్పినారు: హజ్రత్ ఉస్మాన్ రజి తమ దంతాలను బంగారపు దారంతో కట్టించుకున్నారు. మూసా బిన్ తల్హా ఇలా ఉల్లేఖంచారు: హజ్రత్ ఉస్మాన్ రజి జుమా రోజు మస్జిద్‌కు వచ్చునప్పుడు రెండు పసుపు వర్ణపు వస్త్రాములను ధరించేవారు, ఆపై మెంబర్‌పై నిలబడేవారు, ముఅజ్జన్ అజాన్ ఇచ్చేవాడు, అజాన్ పూర్తి కాగానే వారు ఒక చేతికర్ర సహాయముతో నిలబడేవారు, ఆ కర్ర సహాయముతోనే ప్రసంగించే వారు. వారు మెంబర్‌పై నుండి దిగి వచ్చిన తరువాత ముఅజ్జన్ అఖామత్ ఇచ్చేవాడు. హసన్ ఈ విధముగా తెల్పుచున్నాడు, హజ్రత్ ఉస్మాన్ రజి దుప్పటిని దిండుగా చేసుకొని తలక్రింద పెట్టుకొని మస్జిద్‌లో పడుకోవడాన్ని నేను చూశాను. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 32-34, జికర్ లిబాస్ ఉస్మాన్, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ 1996)

మూసా బిన్ తల్హా ఇలా ఉల్లేఖించేవారు, జుమా రోజు హజ్రత్ ఉస్మాన్ రజి ఒక చేతి కర్రను సహాయముగా తీసుకునేవారు. వారు అందరి కంటే అందముగా ఉండేవారు. వారు రెండు పసుపు వర్ణపు వస్త్రాలు ధరించేవారు. ఒకదానిని దుప్పటిగా కప్పుకునేవారు, మరొక దానిని లుంగీగా చుట్టుకునే వారు. ఆపై వారు మెంబర్‌పై కూర్చునేవారు. (మజ్మఅ జవాహిద్ వ మున్‌బఅల్ ఫవాహిద్ సంపుటి 7, పుట 57, కితాబుల్ మనాకిబ్ బాబ్ సిఫతు, హదీస్ 14493, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఒక ఉంగరం ఉండేది. దానిపై ముహమ్మద్ రసూలుల్లాహ్ అని వ్రాసి ఉండేది. ఆ ఉంగరాన్ని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపయోగించేవారు. దానిని గూర్చి కథనాలు ఇలా గలవు: హజ్రత్ అనస్ బిన్ మాలిక్‌రజి ఇలా ఉల్లేఖించేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రోమన్ చక్రవర్తి వైపు లేఖ వ్రాయాలని నిర్ణయించు కున్నప్పుడు ఆ లేఖపై ముద్ర లేనిచో ఆ లేఖను చదవరు అని తెలుపడం జరిగింది. అందుకు వారు ఒక వెండి ఉంగరాన్ని సిద్దము చేయించారు. దానిపై ముహమ్మద్ రసూలుల్లాహ్ అని లిఖించబడింది. కథకుడు మరల ఇలా తెలిపాడు. ఇప్పటికి కూడ ఆ ఉంగరపు తెలుపుదనాన్ని హుజూర్ (స) చేతిలో ఉన్నట్లుగా నా కళ్ళ ముందు కనిపించసాగింది. (సహి బుఖారి కితాబుల్ ల్లిబాస్, బాబ్ ఇత్తఖజుల్ ఖాతమ... హదీస్ 5875) ఆ విషయం నాకు ఇంకా గుర్తున్నది.

హజ్రత్ అనస్ రజి తెల్పుచున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉంగరం ముందుగా హుజూర్ (స) చేతికి ఉండేది, హుజూర్ (స) తరువాత హజ్రత్ అబూబకర్ రజి చేతికి ఉండేది, హజ్రత్ అబూబకర్ రజి తరువాత హజ్రత్ ఉమర్ రజి చేతికి ఉండేది. హజ్రత్ ఉమర్ రజి తరువాత ఆ ఉంగరం హజ్రత్ ఉస్మాన్ వద్దకు వచ్చినప్పుడు హజ్రత్ ఉస్మాన్ రజి ఒకసారి అరీస్ అనబడే ఒక బావి దిమ్మేపై కూర్చొని, కథకుడు ఇలా తెల్పుచున్నాడు, వారు ఆ ఉంగరాన్ని తీసి ఆడుతుండగా అది జారిపడిపోయింది. అనగా చేతి వ్రేళ్ళలో త్రిప్పుచుండగా జారి ఆ బావిలో పడిపోయింది. కథకుడు మరల ఇలా తెలిపాడు. మేము హజ్రత్ ఉస్మాన్ రజితో కలసి మూడు రోజుల వరకు వెతికాము, బావిలో ఉన్న నీటిని మొత్తాన్ని బయటికి తీశాము, అయినా కూడ ఆ ఉంగరం దొరకలేదు.

ఆ ఉంగరం పడిపోయిన తరువాత దానిని వెతికి తీసుకవచ్చిన వారికి చాలా పెద్ద మొత్తంలో బహుమానం ఇచ్చెదనని హజ్రత్ ఉస్మాన్ రజి ప్రకటన చేశారు. ఆ ఉంగరం పోయినందుకు వారు చాలా బాధపడ్డారు. ఎంత వెతికినా ఇక ఆ ఉంగరం దొరకడం లేదని తెలుసుకున్న తరువాత అలాంటి మరొక ఉంగరాన్ని తయారు చేయించమని ఆదేశించారు. కావున మరల అదే విధముగా ఒక వెండి ఉంగరాన్ని తయారు చేసి దానిపై ముహమ్మద్ రసూలుల్లాహ్ అని లిఖించడం జరిగింది. ఆ ఉంగరాన్ని వారు తమ చివరిక్షణాల వరకు వ్రేళ్ళకు పెట్టుకొనియే ఉన్నారు. వారు అమరుడైన తరుణంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తి ఆ ఉంగరాన్ని దొంగిలించాడు. (సహి బుఖారి, కితాబుల్ ల్లిబాస్, బాబ్ హల్ యుజ్‌అలు నఖ్‌షుల్ ఖాతమి సలాసత అస్‌తూరిన్, హదీస్ 5879) (తారీఖే తిబ్రి సంపుటి 5, పుట 111-112, సుమ్మ ...దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2002)

అష్రా ముబష్షిరాలో కూడ వారు రజి పరిగణించబడేవారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అఖ్నస్‌రజి ఇలా ఉల్లేఖించారు. వారు మస్జిద్‌లో ఉండగానే ఒక వ్యక్తి హజ్రత్ అలీరజిను గూర్చి అమర్యాదగా మాట్లాడసాగాడు. అప్పుడు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి నిలబడి ఇలా అన్నారు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను సాక్షిగా చేస్తూ తెల్పునదేమనగా, నిశ్చయముగా వారు ఈ విధముగా తెలిపారు. 10 మంది స్వర్గములోకి ప్రవేశించెదరు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వర్గంలో ఉంటారు, హజ్రత్ అబూబకర్ రజి స్వర్గంలోఉంటారు. హజ్రత్ ఉమర్ రజి స్వర్గంలో ఉంటారు, ఉస్మాన్ రజి స్వర్గంలో ఉంటారు, అలీ రజిస్వర్గంలో ఉంటారు. తల్హా రజి స్వర్గంలో ఉంటారు, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి స్వర్గంలో ఉంటారు. జుబైర్ బిన్ అవామ్ రజి స్వర్గంలో ఉంటారు, సయీద్ బిన్ మాలిక్ రజి స్వర్గంలో ఉంటారు. ఒకవేళ నేను కోరుకున్నచో 10వ వ్యక్తి పేరు కూడ చెప్పగలను అని తెలిపెను. అందుకు ప్రజలు 10వ వ్యక్తి ఎవరు అని అడుగగా, అందుకు హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజిఇ మౌనంగా ఉన్నారు. ప్రజలు మరల ఆ 10వ వ్యక్తి ఎవరు అని అడుగగా, అప్పుడు వారు సయీద్ బిన్ జైద్ రజి అని చెప్పారు. అనగా స్వయముగా నేనే. (సునన్ అబీ దావూద్, కితాబుస్సనత్ బాబ్ ఫిల్ ఖులఫాఅ, హదీస్ 4649) ఈ కథనాన్ని గతంలో కూడ ఒకచోట ప్రస్తావించాను.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ ఉస్మాన్ రజికు స్వర్గంలో ఉండే అనుబంధమును గూర్చి ఒక కథనము ఇలా గలదు: హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ప్రతి ప్రవక్తకు ఒక సన్నిహతుడు ఉంటాడు. నా సన్నిహితుడు అనగా స్వర్గంలో నా సన్నిహితుడు ఉస్మాన్ రజి అని తెలిపారు. (సునన్ తిర్మిజి, అబ్వాబుల్ మనాకిబ్, బాబ్ ..3698).

హజ్రత్ జాబిర్ రజి ఇలా ఉల్లేఖించారు. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు మేము, ముహాజిర్ల ఒక బృందం ఒకరి ఇంట్లో ఉన్నాము. వారిలో అబూబకర్‌రజి, ఉమర్‌రజి, ఉస్మాన్‌రజి , అలీ రజి, తల్హా రజి, జుబైర్ రజి, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, సఅద్ బిన్ అబీ వకాస్ రజిలు కూడ ఉన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ప్రతి ఒక్కరు తమకు సమానమైన స్థాయి గల వారితో నిలబడండి అని ఆదేశించారు. ఆపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ రజి ప్రక్కన నిలబడిపోయారు. వారిని కౌగిలించుకున్నారు. ఆపై అంత వలియ్యి ఫిద్దునియా వ వలియ్యి ఫిల్ ఆఖిరతి అనగా నీవు ఈ ప్రపంచంలో కూడ నా మిత్రుడవు, పరలోకంలో కూడ నాకు మిత్రుడవే అని అన్నారు. (మజ్మఅ అజ్జవాహిద్ వ మునిబఅల్ ఫవాహిదు సంపుటి 7, పుట 66, కితాబుల్ మనాకిబ్, బాబ్ మవాలాతు హదీస్ 14528, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

హజ్రత్ ఉస్మాన్ రజి స్వతంత్ర బానిస అబూ సహెలా ఇలా తెల్పినారు. యౌముద్దార్ రోజున అనగా ద్రోహులు ఏ రోజున హజ్రత్ ఉస్మాన్‌రజిను ఇంట్లోకట్టడి చేసి హత్యచేశారో ఆరోజున నేను హజ్రత్ ఉస్మాన్ రజి తో ఇలా విన్నవించుకున్నాను. ఓ అమీరుల్ మోమినీన్! మీరు ఆ విపత్కరులతో పోరాడండి!. హజ్రత్ అబ్దుల్లాహ్ కూడ వారితో ఓ అమీరుల్ మోమినీన్! మీరు ఆ విపత్కరులతో పోరాడండి. అని విన్నవించుకున్నారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి అల్లాహ్ ప్రమాణం నేను వారితో పోరాడను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాతో ఒక వాగ్దానం తీసుకున్నారు, కావున నేను దానిని పూర్తి చేయాలి అని అన్నారు. (ఉసదుల్ ఘాభా ఫి మాఅరుఫతుస్సహాబ లి ఇబ్నే అసీర్, సంపుటి 3, పుట 483-484, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2003).

హజ్రత్ ఉస్మాన్ రజి బదర్ యుద్ధంలో పాల్గొనలేక పోవడంపై, ఉహద్ యుద్ధంలో ప్రక్కకు వెళ్ళిపోవడంను గూర్చి, బైఅతే రిజ్వాన్‌లో లేకపోవడంను గూర్చి ఆరోపణలు చేస్తుంటారు. వారిపై ఆ దాంబికులు కూడ ఆరోపణలు చేశారు. ఉస్మాన్ బిన్ మౌహిబ్ ఇలా తెలిపారు. ఈజిప్ట్ నుండి ఒక వ్యక్తి హజ్ యాత్రకోసం వచ్చాడు. అతడు కొంత మందిని ఒక చోట కూర్చొని ఉండడంను చూసి అపోహలు సృష్టించుటకై ఆ వ్యక్తి పద్ధతి రహితముగా మాట్లాడుటకు ప్రయత్నించెను. ముందుగా మీరు ఎవరు అని అక్కడ కూర్చున్న వారిని అడుగగా, వారు ఖురైష్‌లమని చెప్పారు. అందుకు ఆ వ్యక్తి మరల ఆ వృద్దుడు ఎవరు? అని అడుగగా, వారు అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి అని ప్రజలు సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆ వ్యక్తి ఓ ఇబ్నే ఉమర్! రజి నేను అడిగిన దానికి సరైన సమాధానం ఇవ్వుము అని విన్నవించుకున్నాడు. హజ్రత్ ఉస్మాన్ రజి ఉహద్ రోజున పారిపోయిన విషయం నిజమా? కాదా? చెప్పండి అని అడిగాడు, అందుకు అవును అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత వారు రజి బదర్ యుద్ధంలో కూడ పాల్గొనని విషయం మీకు తెలియదా? అని ఆ వ్యక్తి అడుగగా, అందుకు అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి తెలుసు అని సమాధానం ఇచ్చారు. ఆపై ఆ వ్యక్తి వారు రజి బైఅతే రిజ్వాన్‌లో కూడ పాల్గొనలేదు ఈ విషయం మీకు తెలియదా? అని అడిగాడు. అందుకు అవును పాల్గొనలేదు అని సమాధానం ఇచ్చారు. ఆ వ్యక్తి ఆశ్చర్యమును వ్యక్త పరుస్తూ అల్లాహ్ అక్బర్ అని నినాదించాడు. అప్పుడు హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి అతనితో నీవు మా వద్దకు వచ్చి కూర్చొనుము, నీవు ఆరోపణలైతే చేశావు, కాని వాటి వెనుక ఉన్నటు వంటి వాస్తవాలను నీకు తెలియజేస్తాను అని అన్నారు. ఉహద్ యుద్ధంలో వారు ప్రక్కకు తప్పుకున్నందుకు అల్లాహ్ తాలా వారిని క్షమించినట్లు ప్రకటించాడు. వారితో కరుణాప్రపూర్ణతో వ్యవహరించాడు అని నేను సాక్ష్యాన్ని ఇవ్వగలను. ఆ యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవిశ్వాసులు హతమార్చినారని ప్రచారం చేశారు, కావున అప్పటి దు:ఖ పరిస్థితులలో వారు ఏమి చేయాలో తెలియక బాధతో ప్రక్కకు వెళ్ళిపోయారు. ఇకపోయినచో బదర్ యుద్ధంలో పాల్గొనలేకపోవడానికి గల కారణమేమనగా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తెను వారు రజి వివాహం చేసుకున్నారు, ఆ సమయంలో వారి శ్రీమతి అనారోగ్యముతో ఉన్నందున హుజూర్ (స)వారి మంచి చెడులు చూసుకోవడం కోసం ఉస్మాన్ రజిను ఇంటి వద్దనే ఉండమన్నారు. కాని బదర్ యుద్ధంలో పాల్గొన్న వారికి లభించు పుణ్యము మరియు యుద్ధ సంపదలో కూడ నీకు భాగం లభించును అని తెల్పినారు. ఇకపై బైఅతే రిజ్వాన్‌ను చూసుకున్నచో ఈ విషయంలో గుర్తుంచుకోవలసిన విషయ

మేమనగా, ఒకవేళ మక్కాలో హజ్రత్ ఉస్మాన్ రజికన్న ఎక్కువ గౌరవనీయులు ఎవరైన ఉన్నచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తప్పకుండా వారినే మక్కాకు రాయబారిగా పంపేవారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ రజిను రాయబారిగా పంపించారు. వారు మక్కాకు రాయబారిగా వెళ్ళిన తరువాతే బైఅతే రిజ్వాన్ చేయడం జరిగింది. అంతేగాకా బైఅతే రిజ్వాన్ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుడిచేతితో ఎడవ చేతిని చూపిస్తూ ఇది హజ్రత్ ఉస్మాన్ రజి చేయి అని అన్నారు. అంతేగాకా, తమ ఎడమ చేతిని కుడిచేతిపై పెట్టుతూ ఇది ఉస్మాన్ రజికొరకు అని తెలిపారు. హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా వివరించిన తరువాత ఆ వ్యక్తితో ఇలా అన్నారు. ఇక ఈ విషయాలను నీవు నీ వెంట తీసుకొని వెళ్ళుము, ఇవి ఆరోపణలు కావు అనే విషయాన్ని గుర్తుంచుకొనుము. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్సాహాబున్నబి (స) బాబ్ మనాకిబ్ ఉస్మాన్.... హదీస్ సంఖ్య 3698) ఇది బుఖారికి చెందిన కథనము.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలోనే మస్జిద్ నబ్వీని పునర్: నిర్మాణం చేశారు. అందులో హజ్రత్ ఉస్మాన్ రజికు భాగసామ్యపు అవకాశం లభించినది. అబూ మలిహా తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్ నబ్వీని విశాలముగా పునర్నిర్మాణం చేయడం కోసం మస్జిద్ ప్రక్కన ఉన్నటు వంటి కొంత భూమి కావలసియుండెను. ఆ భూమి మదీనాకు చెందిన ఒక అన్సార్‌ది కావున వారితో ఈ భూమికి బదులుగా అల్లాహ్ తాలా మీకు స్వర్గంలో ఒక గృహాన్ని అనుగ్రహించును అని తెల్పినా కూడ ఆ అన్సార్ ఆ భూమిని మస్జిద్ కొరకు ఇవ్వడం కోసం నిరాకరించాడు. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి ఆ భూమిని ఆ అన్సార్ నుండి 10వేల దిర్హములకు కొనుగోలు చేశారు. అలా వారు ఆ భూమిని కొనుగోలు చేసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చి ఓ రసూలుల్లాహ్ ! సల్లల్లాహు అలైహి వసల్లం నేను ఆ అన్సార్ నుండి కొనుగోలు చేసిన భూమిని మీరు నానుండి కొనుగోలు చేయండని విన్నవించుకున్నారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ రజినుండి ఆ భూమిని స్వర్గంలోని ఇంటికి బదులుగా కొనుగోలు చేశారు. ఆ విషయాన్నే తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ రజితో నీ కొరకు స్వర్గంలో ఒక గృహము ఉన్నది అని తెలిపారు. హజ్రత్ ఉస్మాన్ రజి ఇలా తెలిపారు. నేను 10వేల దిర్హములకు బదులుగా దానిని కొనుగోలు చేశాను అని తెలిపారు. ఆ తరువాత కార్యక్రమంలో ముందుగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఇటుకను పెట్టుతూ మస్జిద్ విస్తరణకు శంకుస్థాపన చేయగా, ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజిను ఆహ్వానించగా వారు కూడ ఒక ఇటుకను పెట్టారు, ఆ తరువాత హజ్రత్ఉమర్ రజిను ఆహ్వానించగా వారు కూడ ఒక ఇటుకను పెట్టారు, ఆ తరువాత హజ్రత్ ఉస్మాన్ రజిను ఆహ్వానించగా వారు కూడ ఒక ఇటుకను పెట్టారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరందరు కూడ ఒక్కొక్క ఇటుకను పెట్టండి అని అనుమతించగా అక్కడ ఉన్నటు వంటి అనుచరులందరు ఇటుకలను పెట్టారు. (మజ్మఅల్ జవాహిద్, సంపుటి 9, పుట 65, కితాబుల్ మనాకిబ్, బాబ్ మా అమిల మినల్ ఖైరి... హదీస్ 14524, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001). అలా ఆ మస్జిద్-ఏ-నబ్వీ విస్తరణ పనులు ప్రారంభించడం జరిగింది.

సుమామా బిన్ హజమ్ ఖుషైరి ఇలా తెల్పినారు: ముట్టడి చేసిన రోజు నేను అక్కడే ఉన్నాను. హజ్రత్ ఉస్మాన్ రజి తొంగిచూస్తూ ప్రజలను ఉద్దేశిస్తూ ఇలా అన్నారు. హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటిని ద్రోహులు ముట్టడి చేసిన సమయంలో వారు ఇంట్లోనుండి బయటికి తొంగిచూస్తూ ఇలా అన్నారు. నేను అల్లాహ్ మరియు ఇస్లాం ప్రమాణ పూర్తిగా మిమ్ములను అడుగుచున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చినప్పుడు కేవలం రోమా అనబడే బావి తప్ప తీయటి మంచినీటికోసం మరేది ఉండేది కాదు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరు ఆ రోమా మంచి నీటి బావిని కొనుగోలు చేయుదురు?. వారితో పాటు అనగా కొనుగోలు చేసిన వ్యక్తితో పాటు ముసల్మానులు కూడ మంచి నీటిని తోడుకొనుటకు అవకాశం కల్పించెదరు?, ఫలితముగా వారు కూడ స్వర్గంలో మంచి ఫలితమును పొందెదరు అని ప్రశ్నించగా, అందుకు నేను అనగా హజ్రత్ ఉస్మాన్ రజి ఆ బావిని నా స్వంత ధనముతో కొనుగోలు చేసి, ఆ బావి నుండి నేనే గాకా ముసల్మానులు కూడ మంచినీటిని త్రాగుటకు ఏర్పాట్లు చేశాను. కాని మీరు ఈ రోజు నన్ను ఆ బావి నుండి నీటిని త్రాగకుండా అడ్డుకుంటున్నారు. పైగా నేను సముద్రపు నీటిని త్రాగుటకు తప్పని పరిస్థితులను కల్పిస్తున్నారు అని అడుగగా, అందుకు ప్రజలు దేవుని ప్రమాణం అవును మీరు నిజమే పలికారు అని సమధానం ఇచ్చారు. మరల హజ్రత్ ఉస్మాన్ రజి ఇలా అన్నారు. నేను అల్లాహ్ మరియు ఇస్లాం సాక్షిగా అడుగుచున్నాను. నేను జైసే ఉస్రత్ అనగా తబూక్ యుద్ధం కొరకు నేను నా ధనముతో సైన్యాన్ని సిద్దము చేయలేదా?. అందుకు ప్రజలు దేవుని ప్రమాణం మీరు చెప్పినది నిజమే అని సమాధానం ఇచ్చారు. మరల వారు రజి ఇలా అడిగారు, నేను మీతో అల్లాహ్ మరియు ఇస్లాం ప్రమాణముగా అడుగుచున్నాను, మస్జిద్-ఏ నబ్వీ నమాజ్ సల్పువారితో నిండిపోతున్నప్పుడు ఎవరైతే ఫలాన వంశానికి చెందిన వారి భూమిని కొనుగోలు చేసి మస్జిద్ ప్రాంగణంలో కలుపుతారో వారికి స్వర్గములో ఉత్తమ ప్రతిఫలము లభించునని తెలుపగా, నేను ఆ భూమిని నా స్వంత ధనముతో కొనుగోలు చేసి మస్జిద్‌లో కలుపలేదా?. అలాంటిది మీరు ఇప్పుడు నన్ను ఆ మస్జిద్‌లోనే రెండు రకాతుల నమాజ్ సల్పకుండా అడ్డుకుంటున్నారా?. అందుకు ప్రజలు అల్లాహ్ ప్రమాణం! మీరు చెప్పినట్లే జరిగింది అని సమాధానం ఇచ్చారు. మరల నేను అల్లాహ్ మరియు ఇస్లాం ప్రమాణంగా అడుగుచున్నాను, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాకు చెందిన సబీర అనే పర్వతంపై నిలబడి ఉన్నప్పుడు వారి(స)తో హజ్రత్ అబూబకర్‌రజి , హజ్రత్ ఉమర్ రజిలతో పాటు నేను కూడ ఉన్నాను. పర్వతము కదలడం ప్రారంభించగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పాదాలతో పర్వతాన్ని త్రొక్కిపెట్టి ఓ సబీరా! నిలబడుము. ఎందుకనగా నీపై ఒక ప్రవక్త, ఒక సత్యవంతుడు, ఇద్దరు అమరులు ఉన్నారు అని అనలేదా?. అందుకు ప్రజలు అవును అని సమధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ ఉస్మాన్ రజి అల్లాహ్ అక్బర్ కఅబ దేవుని ప్రమాణం వారందరు నా పక్షమున సాక్ష్యమిచ్చారు. అనగా నేను అమరుడిని కాబోతున్నాను అని అర్థం. (సునన్ నిసాయి, కితాబుల్ అహ్‌బాస్, బాబ్ వఖ్ఫుల్ మసాజిద్, హదీస్ 3638).

మస్జిద్ నబ్వీ ఎక్కువ భాగం విశాలముగా నిర్మించు కార్యక్రమము హజ్రత్ ఉస్మాన్ రజి కాలంలో కూడ కొనసాగింది. కావున అందుకోసం దాని సంక్షిప్త చరిత్ర మరియు ప్రారంభకాలపు స్థితిగతులను గూర్చి మీ ముందు ప్రస్తావించెదను.ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలోనే మస్జిద్‌ను పెంచిన విషయాన్ని ముందే చెప్పడం జరిగింది. ఇందుకు చెందిన ఒక నోట్‌కూడ ఉన్నది. రబీవుల్ అవ్వల్ మొదటి హిజ్రిలో అనగా అక్టోబర్ 622వ సం॥చివరిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ శుభప్రదమైన స్వహస్తాలతో మస్జిద్‌నబ్వీకి శంఖుస్థాపన చేశారు. పునాది సుమారు మీటరున్నరా లోతుగా త్రవ్వించడం జరిగింది. పునాది కొరకు రాళ్ళతో కూడిన గోడను కట్టారు. కాని పై గోడలు మాత్రం మట్టితో సిద్దము చేసి, ఎండకు ఆరబెట్టిన ఇటుకలతో కట్టడం జరిగింది. మొత్తానికి గోడలు పచ్చి ఇటుకలతో నిర్మించడం జరిగింది. (జుస్తజూయే మదీనా, అబ్దుల్ హమీద్ ఖాద్రి, పుట 430, ఓరెంటల్ పబ్లికేషన్ పాకిస్తాన్ 2007).

మస్జిద్ నిర్మించినట్టి చరిత్రను చూసినచో నిర్మాణంతో పాటు వెడల్పు కూడ పెంచుతూపోయిన చరిత్ర మనకు కనిపిస్తుంది. మస్జిద్ గోడలు సుమారు పావుతక్కువ మీటర్ వెడల్పుగా నిర్మించసాగారు. అనగా సుమారు రెండు నుండి రెండున్నర ఫీట్లు అని అర్థం. గోడల ఎత్తు సుమారు మూడున్నర మీటర్లు గలదు. (జుస్తజూయే మదీనా, అబ్దుల్ హమీద్ ఖాద్రి, పుట 432, ఓరెంటల్ పబ్లికేషన్ పాకిస్తాన్ 2007).

మస్జిద్‌నబ్వీ షవ్వాల్ మాసం, మొదటి హిజ్రిలో పూర్తి గావించబడింది. అనగా ఏప్రిల్ 623సం॥లో పూర్తి అయినది. (జుస్తజూయే మదీనా, అబ్దుల్ హమీద్ ఖాద్రి, పుట 435, ఓరెంటల్ పబ్లికేషన్ పాకిస్తాన్ 2007).

హజ్రత్ ఖారిజా బిన్ జైద్ బిన్ సాబిత్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మస్జిద్‌ను సుమారు 35 మీటర్ల పొడువు, 30 మీటర్ల వెడల్పుతో నిర్మించారు. (జుస్తజూయే మదీనా, అబ్దుల్ హమీద్ ఖాద్రి, పుట 437-438, ఓరెంటల్ పబ్లికేషన్ పాకిస్తాన్ 2007).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలోనే మొదటిసారిగా హిజ్రి 7వ సంవత్సరము ముహర్రము మాసంలో అనగా జూన్ 628వ సం॥లో మస్జిద్ నబ్వీ పునర్: నిర్మాణం జరిగింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ యుద్ధం నుండి విజయవంతముగా తిరిగి రావడంతోనే మస్జిద్‌ను పొడిగించు కార్యక్రమమును చేపట్టారు. కాని మస్జిద్‌ను దక్షణ భాగంలో అనగా ఖిబ్లావైపు లేదా తూర్పు దిశకు మాత్రం పెంచలేదు, ఎక్కువ శాతం ఉత్తర దిశలో మరియు పడమర దిశలో పెంచడం జరిగింది. ఉత్తర దిక్కున అనుచరుల గృహాలు ఉండేవి, ఆ దిశలో ఒక అన్సారి గృహము ఉండెను. కాని అతడుతన గృహమును మస్జిద్ కొరకు ఇచ్చుటకు వెనుకడుగు వేసెను. అలాంటి పరిస్థితులలో ముందుగా తెల్పినట్లు హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి తానుగా 10వేల దినారులు చెల్లించి ఆ గృహాన్ని కొనుగోలు చేసి, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అంకితం చేశారు. అలా మొత్తానికి మస్జీద్‌ను ఉత్తర దిశలో మరియు పశ్చిమ దిశలోనే వెడల్పు చేశారు. ఈ పొడిగింపు తరువాత మస్జిద్ వైశాల్యము 50 ×50 మీటర్లుగా మారిపోయింది. (జుస్తజూయే మదీనా, అబ్దుల్ హమీద్ ఖాద్రి, పుట 446-447, ఓరెంటల్ పబ్లికేషన్ పాకిస్తాన్ 2007).

హజ్రత్ ఉమర్‌రజి కాలంలో అనగా హజ్రి 17వ సంవత్సరములో మస్జిదే నబ్వీని పొడిగించడం జరిగింది. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఈ విధముగా తెల్పినారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో మస్జిద్ పచ్చి ఇటుకలతోనే నిర్మించడం జరిగింది. పైకప్పు ఖర్జూరపు కొమ్మలు, ఆకులతో కప్పించడం జరిగింది. ఖర్జూరపు చెట్ల మొండాన్ని స్థూపంగా ఉపయోగించారు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి తమ కాలంలో ఆ మస్జిద్‌ను ఆ విధముగానే ఉంచారు. ఎలాంటి మార్పులు చేర్పులు చేయలేదు. కాని హజ్రత్ ఉమర్ రజి కాలంలో పునర్: నిర్మిణంను మరియు పొడిగింపు కార్యక్రమము చేపట్టారు. కాని దాని రూపు రేఖలు మరియు నిర్మాణంలో ఎలాంటి మార్పులు చేయలేదు. గతంలో ఉన్న పునాదులపై మరియు గతంలో ఉన్నట్లుగానే నిర్మించారు. వారు కూడ పూర్వపు నిర్మాణాన్ని ఉన్నది ఉన్నట్లుగానే ఉండనిచ్చి కేవలం మిగిలిన భాగంలోనే పొడిగించారు. పైకప్పు కూడ గతంలో మాదిరిగానే ఖర్జూరపు కొమ్మలు మరియు ఆకులతో కప్పించారు. కాని కర్ర స్థంబాలను ఉపయోగించారు. అలా హజ్రత్ ఉమర్ రజి హిజ్రి 17వ సంవత్సరములో మస్జిద్ నిర్మాణాన్ని తమ పర్యవేక్షణలో పూర్తి చేయించారు. దాని తరువాత మస్జిద్ వైశాల్యం గతంలో ఉన్నటు వంటి 50×50కు బదులుగా, 60×70 మీటర్లకు పెరిగిపోయింది. అనగా 120×140 గజాలని అర్థం. ఈ కథనము ద్వారా తెలియునదేమనగా, హజ్రత్ అబూబకర్ రజి కాలంలో కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఉన్నట్లుగానే మస్జిద్ నబ్వీ ఉన్నది. కాని హజ్రత్ ఉమర్ రజి కాలంలోనే మస్జిద్ చాలా ఎక్కువగా పెంచడం జరిగింది. (జుస్తజూయే మదీనా, అబ్దుల్ హమీద్ ఖాద్రి, పుట 459, ఓరెంటల్ పబ్లికేషన్ పాకిస్తాన్ 2007).

మరల హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలోనే మస్జిద్‌ను పొడిగించడం, నూతనంగా నిర్మించడం వంటివి జరిగాయి. ఇది హిజ్రి 29వ సంవత్సరములో జరిగింది. హజ్రత్ ఉస్మాన్ రజి మస్జిద్‌ను పొడిగించినప్పుడు దానిని అందముగా తీర్చిదిద్దడం కోసం, పటిష్టముగా ఉంచడం కోసం కంకరను ఉపయోగిస్తూ, చిత్రలేఖనములను గీయించారు. హజ్రత్ ఉస్మాన్ రజి రాతి గోడలను నిర్మించారు. ఆ రాతి గోడపై కూడ చిత్రలేఖనమును గీయించారు. మస్జిద్‌నబ్వీలో మొదటి సారిగా తెలుపుదనం కోసం సున్నంను ఉపయోగించారు. పై కప్పుకు కూడ కర్ర చెక్కలను ఉపయోగించారు. హజ్రత్ ఉస్మాన్ రజి హిజ్రి 24వ సంవత్సరములో ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు. మస్జిద్‌ను పొడిగించాలని అనుచరులు కోరుకున్నారు. వారు ప్రాంగణం చిన్నదిగా ఉన్నదని ఫిర్యాదు చేశారు, ప్రత్యేకించి జుమా నమాజ్ మరియు సమావేశాల సమయంలో మస్జిద్ బయటే నమాజ్ సల్పవలసి వచ్చేది. కావున హజ్రత్ ఉస్మాన్ రజి అనుచరులను సమావేశపర్చి సలహా కోరగా అందరు పాత మస్జిద్‌ను కూలగొట్టి మరల నూతనముగా నూతన శైలిలో నిర్మించాలని తెల్పినారు. అనగా ఉన్నటు వంటి మస్జిద్‌ను కూలగొట్టి నూతనంగా నిర్మించాలని అర్థం. ఒకరోజు హజ్రత్ ఉస్మాన్ రజి జొహర్ నమాజ్ తరువాత మెంబర్‌పై నిలబడి ప్రసంగిస్తూ ఇలా అన్నారు. సకల స్తోత్రములన్నియు అల్లాహ్‌కే చెందును. మస్జిద్‌ను కూలగొట్టి మరల నూతనముగా నిర్మించాలని భావిస్తున్నాము. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన

నోటి నుండి ఇలా విన్నాను. మస్జిద్‌ను ఎవరు నిర్మించినా అల్లాహ్ తాలా వారి కొరకు స్వర్గములో ఒక గృహాన్ని అనుగ్రహిస్తాడు. నా కంటే ముందు గడిచిన టు వంటి హ్రజత్ ఉమర్ రజి చేసిన మస్జిద్ నిర్మాణ పనులు, పొడిగింపు నా కొరకు ఆదర్శం, ఉదాహరణగా నిలుచును. నేను అనుభవజ్ఞులైన అనుచరులతో సలహాలు తీసుకున్నాను. వారందరు కూడ మస్జిద్ నబ్వీని కూలగొట్టి మరల నూతనముగా నిర్మించాలని అభిప్రాయాన్ని తెల్పినారు.

హ్రజత్ ఉస్మాన్ రజి మస్జిద్‌ను నూతనముగా నిర్మించాలనే అభిప్రాయాన్ని వ్యక్త పర్చగానే కొందరు అనుచరులు ఈ విషయంలో తమ భయాందోళనలను వ్యక్తపరిచారు. వారి దృష్టిలో కూలగొట్టడం సరికాదు. ఆ అభిప్రాయాన్ని వ్యక్తపర్చిన వారిలో మస్జిద్‌నబ్వీకి సమీపంలో ఉన్నటువంటి అనుచరులు కూడ ఉన్నారు. ఇలా పొడిగించినచో వారి గృహాలను కూడ కోల్పవలసి ఉంటుందని వారు భావించారు. కాని అధికులు మాత్రం మస్జిద్‌ను మరల నిర్మించాలనే అభిప్రాయానికి మద్దతు తెలిపారు. కేవలం కొంత మంది అనుచరులే అభ్యంతరాలను వ్యక్తపరిచారు. హ్రజత్ అఫ్లాబిన్ హమీద్ ఇలా తెలియజేశారు. హ్రజత్ ఉస్మాన్ రజి మెంబర్‌పై నిలబడి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని ప్రయత్నించి నప్పుడు మర్వాన్ బిన్ హకమ్ ఇలా అన్నారు. నిశ్చయముగా ఇదొక సత్కార్యమే, అలాంట ప్పుడు మీరు ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవలసిన అవసరం ఏమి ఉన్నది?. అందుకు హ్రజత్ ఉస్మాన్ రజి వారిని హెచ్చరించారు. హెచ్చరిస్తూ ఇలా అన్నారు. నీకు శుభములు కల్గుగాకా!, నేను ఏ విషయంలో కూడ ప్రజలను బలవంతం చేయాలని చూడను. తప్పకుండా వారి అభిప్రాయాలను నేను సేకరించాలి. మరల వారు ఇలా తెలిపారు. నేను నా అభిష్టాన్ని ప్రజలపై రుద్దాలని చూడడం లేదు, నేను ఏ పని చేసిన ప్రజల అభిష్టము మేరకే చేపట్టెదను. ఆ తరువాత వారు తమ అభిప్రాయము మేరకు ముఖ్యమైన అనుచరులను కమిటిగా ఏర్పర్చినప్పుడు, మస్జిద్‌నబ్వీకి ఉత్తర దిశలో ఉన్నటు వంటి అనుచరుల గృహాలను వారి నుండి కొనుగోలు చేసి, వారి స్థలాన్ని సేకరించడం జరిగింది. నష్టపరిహారముగా ఆయా అనుచరులకు చాలా పెద్ద మొత్తంలో నగదును చెల్లించుటకు సిద్ధముగా ఉన్నప్పటికి కొందరు అనుచరులు తమ గృహాల స్థలాన్ని ఇచ్చుటకు సిద్దముగా లేకుండెను. అలా నాలుగు సంవత్సరాలు గడిచిపోయాయి, కాని ఎలాంటి పురోగతి సాధించలేకపోయారు. హ్రజత్ ఉబైదుల్లాహ్ ఖ్వాలాని రజి ఇలా తెల్పినారు. ప్రజలు తమ గృహాలను ఇచ్చుటకు వెనుకాముందు అడుచున్నప్పుడు, కారణాలను చూపసాగారు, సమయం పెరిగిపోతూనే ఉంది. అప్పుడు హ్రజత్ ఉస్మాన్ రజి ఇలా అంటూ ఉండగా నేను విన్నాను. మీరు చాలా ఆధారాలను సేకరిస్తున్నట్లుగా నేను విన్నాను. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా విన్నానేమనగా, ఎవరైన అల్లాహ్ ప్రీతి కొరకు మస్జిద్ నిర్మాణం చేపట్టినచో అందుకు ప్రతిఫలముగా అల్లాహ్ తాలా అతనికి కూడ స్వర్గంలో అలాంటి భవనమునే అనుగ్రహించును.

అదే విధముగా హ్రజత్ మహ్మూద్ బిన్ లబీద్ రజి ఇలా తెల్పుచున్నారు. హ్రజత్ ఉస్మాన్ రజి మస్జిద్‌నబ్వీని మరల పునర్‌నిర్మాణం చేయాలని సంకల్పించుకున్నప్పుడు ప్రజలకు వారి ఆలోచనల నచ్చలేదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఉ న్నట్లుగానే మస్దిదేనబ్వీని అలాగే కొనసాగించాలని వారు పట్టుబట్టారు. అప్పుడు వారు ఇలా తెలిపారు. అల్లాహ్ ప్రీతి కొరకు ఎవరైన మస్జిద్‌ను నిర్మించినచో అందుకు ప్రతిఫలముగా అల్లాహ్ తాలా అతని కొరకు స్వర్గంలో ఒక భవనమును నిర్మించును. మొత్తానికి హ్రజత్ ఉస్మాన్ రజి ప్రజలను ఈ కార్యక్రమమును సిద్దం చేసినప్పుడు, హిజ్రి 29వ సం॥రబీఉల్ అవ్వల్ మాసంలో అనగా నవంబర్ 649వ సం॥లో, పనిని ప్రారంభించారు. నూతన నిర్మాణం కేవలం పది నెలలోనే పూర్తి అయినది. మొత్తానికి మొహర్రం హిజ్రి 30వ సంవత్సరం నాటికి మస్జిద్‌నబ్వీ పూర్తిగా సిద్ధమైనది. వారు స్వయముగా పనులను పర్యవేక్షించే వారు. పగలు ఉపవాసం ఉండేవారు, రాత్రివేళ ఒకవేళ నిద్ర వచ్చినచో మస్జిద్‌లోనే ఒక నిద్ర తీసేవారు, హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ సఫీనా రజి ఇలా తెల్పినారు. మస్జిద్‌నిర్మాణం కొరకు వారి వద్దకు మట్టిముద్దలను తీసుక వచ్చేవారు, వారు అక్కడే నిలబడి కూలిలతో పనులు చేయించేవారు, నమాజ్ సమయం కాగానే నమాజ్ సల్పేవారు, అప్పుడప్పుడు రాత్రి వేళ అక్కడే నిద్రపోయేవారు, హ్రజత్ ఉ స్మాన్ రజి మస్జిద్‌నబ్వీని దక్షణ దిశలో ఖిబ్లావైపు కూడ పెంచారు. ఆ ఖిబ్లా గోడలను నేటికి ఉన్నటువంటి పునాదుల వరకు వారే తీసుకవచ్చారు. ఉత్తరం వైపు సుమారు 50 గజాలను అనగా 25 మీటర్లు పెంచారు, పశ్చిమ దిశలో కూడ కొంత మేరకు పెంచారు, కాని తూర్పు దిశలో హుజూర్ (స) గదులు ఉన్నందున అటువైపు పెంచలేకపోయారు, ఆ తరువాత మస్జిద్‌నబ్వీ 150×160 గజాల వైశ్యాలానికి చేరుకున్నది. అనగా 75×80 మీటర్ల వైశాల్యం.

హ్రజత్ ఉస్మాన్ రజి కాలంలో మస్జిద్‌కు ఆరు ముఖద్వారాలు ఉండేవి. మొదటి సారిగా మస్దిద్‌నబ్వీకి చెందిన రాతి గోడలపై చిత్రలేఖనం గీయించారు. సున్నం వేశారు, హ్రజత్ ఖారిజా బిన్ జైద్ రజి కథనము ప్రకారం, హ్రజత్ ఉస్మాన్ రజి మస్జిద్‌నబ్వీకి తూర్పు మరియు పశ్చిమ దిశలోని గోడలకు కిటికీలు అమర్చినారు. మస్జిద్ నబ్వీని పొడిగించడం కోసం హ్రజత్ ఉస్మాన్ రజి ఈ క్రింది అనుచరుల ఇళ్ళ స్థలాలను సేకరించారు. వారిలో ముందుగా ఉమ్ముల్ మోమినీన్ హ్రజత్ హఫ్సా రజి గారి గది గలదు. అందుకు ప్రతిఫలముగా ఖిబ్లా గోడకు అనుకొని ఉన్నటు వంటి ఆగ్నే య దిశలోని ఒక గదిని ఇచ్చారు. ఒక మార్గం ద్వారా వారికి మస్జిద్‌కు వచ్చిపోవడానికి సులువైన మరియు అనుకూలమైన ఏర్పాట్లు చేశారు. అదే విధముగా హ్రజత్ జాఫర్ బిన్ అబూతాలిబ్ రజికు చెందిన వారసుల నుండి వారి సగం ఇంటిని ఒక లక్ష దిర్హాములకు కొనుగోలు చేశారు. ఆ విధముగా దారుల్ అబ్బాస్ గృహానికి చెందిన కొంత భాగం మస్జిద్‌నబ్వీలో కలిసిపోయింది. ఖిబ్లా గోడను దక్షణం వైపు పెంచడం జరిగింది. మస్జిద్ నబ్వీలో ప్రత్యేకముగా కనిపించే మార్పు ఏమిటనగా, నబ్వీ మెహ్‌రాబ్ తో పాటు ఖిబ్లా చోటును కూడ ఖిబ్లా గోడను తీసుక వెళ్ళిన చోటుకే తీసుకవెళ్ళారు. నేడు మనకు కనిపించునట్టి మెహ్‌రాబే ఉన్నచోటుకే హ్రజత్ ఉస్మాన్ మెహ్‌రాబ్‌ను తీసుకవచ్చారు. మట్టిని ముద్దలు ముద్దలుగా త్రొక్కిన ప్రాంతం, మరియు కంకరను ఉపయోగించిన ప్రాంతం, రాళ్ళతో నిర్మించిన స్థుపాలలో సీసంతో తయారు చేయించిన సువ్వలను ఉపయోగించిన ప్రాంతం, మెహ్‌రాబ్ గుర్తులను కూడ నేటికి బద్రపర్చడం జరిగింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఖర్జూరపు దిమ్మలతో ఏర్పాటు చేసిన స్థూపాల స్థానంలోనే రాతి స్థూపాలను నిర్మించు జాగ్రతలు తీసుకున్నారు.

యురోషలేంలో గోపురం కొరకు బాజ్‌నతీనీయులు ఉపయోగించిన నిర్మాణ విధానమునే మస్జిద్‌నబ్వీ నూతన నిర్మాణంలో అనుసరించారు. కర్ర వాసాలపై పైకప్పును సీసపు చెట్లతో నిర్మించడం జరిగింది. సీసంను కరిగించి, రాళ్ళ స్థంబాలపై పోయించడం జరిగింది. హ్రజత్ ఉమర్ రజి మెహ్‌రాబే నబ్వీలో నమాజ్ కొరకు ఇమామత్ చేయిస్తుండగా హత్యచేయబడ్డారు కావున ఇక ముందు ఇలాంటి ఏ దుర్ఘటనలు జరుగకుండ ఉండడం కోసం, హ్రజత్ ఉస్మాన్ రజి మెహ్‌రాబ్ స్థానంలో ఒక రక్షణ గోడను ఏర్పాటు చేశారు. (మస్జిద్‌లో వరుసల ముందు ఇమాం నిలబడి నమాజ్ చేయించడం కోసం ఏర్పాటు చేయబడిన ప్రాంతంలో మట్టి ఇటుకలతో మెంబర్ కూడ నిర్మించడం జరిగింది. అందులో పరదాలను ఏర్పాటు చేశారు. తద్వారా నమాజ్ సల్పువారు తమ ఇమాంను చూడవచ్చును. ) మస్జిద్ నబ్వీలో నిర్మించిన మొదటి రక్షణ చర్య ఇది. ఈ విధానం ఆ తరువాత కాలంలో దిమిష్కస్‌లో బనూ ఉమయ్య ఖలీఫాల రక్షణ కొరకు ప్రోటోకాల్‌గా క్రమబద్ధముగా కొనసాగుతూ వచ్చింది. (జుస్తజూయే మదీనా, అబ్దుల్ హమీద్ ఖాద్రి, పుట 463-465, ఓరెంటల్ పబ్లికేషన్ పాకిస్తాన్ 2007). (ఉర్దు లుఘాత్ తారీఖీ ఉసూల్ పర్, సంపుటి 18, పుట 492, మఖ్సూర పద అర్థం).

అనగా మెహ్‌రాబ్ ముందు కూడ ఒక అడ్డుగోడను నిర్మించి రక్షణ చర్యలు చేపట్టారు. అయినా కూడ నమాజ్ సల్పువారు ఇమాంను చూడవచ్చును. మొత్తానికి ఆ తరువాత అనేక సందర్భాలలో మస్జిదే నబ్వీని పొడిగించుకుంటూ వెళ్ళారు.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు. హ్రజత్ ఉస్మాన్ రజిను నేను హ్రజత్ సులైమాన్ (అ)ను పోల్చుతాను. వారికి కూడ భవనాలను నిర్మించాలనే ఆకాంక్ష ఉండేది. హ్రజత్ అలీరజి సమయంలో అంతర్గత కలహాలు ఉద్భవించాయి. ఒకవైపు హ్రజత్ అలీ రజి ఉండగా మరోవైపు మువియా ఉన్నారు. ఆ కలహాల వలన ముసల్మానుల రక్తం చిందించి పోయింది. 6 సంవత్సరాల వరకు ఇస్లాం కొరకు ఎలాంటి ప్రగతి కార్యక్రమాలు చేపట్టలేకపోయారు. ఇస్లాం ప్రగతి హ్రజత్ ఉస్మాన్ రజి కాలంతోనే ముగిసిపోయింది. ఆ తరువాత పరస్పర యుద్ధాలు కొనసాగాయి. (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 278).

హ్రజత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పుచున్నారు. మస్జిద్ పటిష్టముగా, శాశ్వతముగా ఉండాలనే నిబంధన ఏమియు లేదు. సాధ్యమైనంత వరకు స్థలాన్ని సేకరించి మస్జిద్ హద్దులను ఏర్పాటు చేసుకోవాలి. వెదురు లేదా మరేదైన గడ్డితో కప్పును నిర్మించవచ్చును. దేవుడు మొహమాటంను ఇష్టపడడు. ఆ౦ హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్ ఖర్జూర కొమ్మలు, ఆకులతో నిర్మించబడింది. హ్రజత్ ఉస్మాన్ రజికు భవనాలను నిర్మించాలనే ఆకాంక్ష ఉన్నందున తమ కాలంలో పటిష్టముగా నిర్మించారు. అందుకే హ్రజత్ సులైమాన్ మరియు ఉస్మాన్ ల గుణగణాలు కలుస్తాయి. బహుశా ఈ కారణం చేతనే వారు ఈ విధముగా నిర్మించారు. (మల్ఫూజాత్ సంపుటి 7, పుట 119).

మస్జిదుల్ హరామ్ విస్తరణ హిజ్రి 26వ సం॥లో జరిగినది. హిజ్రి 26వ సం॥లో హ్రజత్ ఉస్మాన్ రజి హరమ్ గుర్తులను క్రొత్తగా ఏర్పాటు చేసి, మస్జిదుల్ హరామ్‌ను విస్తరించారు. చుట్టు ప్రక్కల గృహములను కొనుగోలు చేసి వాటిని మస్జిదుల్ హరామ్‌లో కలిపి వేసిరి. కొందరు వ్యక్తులు తమ అంగీకరాముతో గృహములను విక్రయించారు. కాని కొందరు తమ గృహములను విక్రయించుటకు నిరాకరించారు. రకరకాలుగా హ్రజత్ ఉస్మాన్ రజి వారిని ఒప్పించుటకు ప్రయత్నించారు. కాని ఆ ప్రజలు తమ నిర్ణయమును వీడలేదు. తుదకు హ్రజత్ ఉస్మాన్ రజి ఆదేశముతో ఆ గృహములన్ని నేలమట్టం చేయబడెను. వాటి ధరను బైతుల్ మాల్‌లో వారు జమ చేశారు. బదులుగా ప్రజలు హ్రజత్ ఉస్మాన్ రజికు వ్యతిరేకంగా అల్లరి చేశారు. కావున వారు వారిని బంధించి జైలుకు పంపించారు. అనంతరం వారిని ఉద్దేశించి ఇట్లనారు. మీరు నాకు వ్యతిరేకంగా ఇంతగా ఎందుకు ధైర్యము చేశారో మీకు తెలసా! ఈ ధైర్యానికి కారణం కేవలం నా మృదు స్వభావమే. హ్రజత్ ఉమర్ రజి కూడ మీతో ఇలాగే వ్యవహరించారు. కాని అప్పుడు మీరు ఎలాంటి అల్లరి చేయలేక పోయారు. తర్వాత ఈ అల్లరి చేస్తున్న ప్రజల గురించి అబ్దుల్లాహ్ బిన్ ఖాలిద్ బిన్ ఉసైద్ హ్రజత్ ఉస్మాన్ రజితో చర్చించగా వారిని వారు విడుదల చేశారు. (తారీఖే తబ్రీ, సంపుటి 5, పుట 92, .. దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2002).

హిజ్రి 28వ సం॥లో హ్రజత్ ఉస్మాన్ కాలములోనే నావిక సైన్యమును కూడ సిద్ధము చేయబడెను. హ్రజత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలములో నావికా యుద్ధము చేసిన మొదటి వ్యక్తిగా అమీర్ ముఆవియహ్ బిన్ సుఫ్యాన్ నిలిచారు. హ్రజత్ ఉమర్ రజి హయాంలో కూడ అమీర్ ముఆవియహ్ నావికా యుద్ధము కొరకు అనుమతి కోరిరి. కాని వారు అనుమతి ఇవ్వలేదు. హ్రజత్ ఉస్మాన్ రజి ఖలీఫాగా నియమితులైనప్పుడు అమీర్ ముఆవియహ్ పదే పదే ఆ విషయమును ప్రస్తావించి అనుమతి కోరిరి. తుదకు హ్రజత్ ఉస్మాన్ రజి అనుమతి ఇచ్చి, ఇట్లనిరి. మీరు స్వయముగా ప్రజలను ఎన్నుకోకండి. ప్రజలలో చిట్టి వేసి వారి ఇష్టానికి వదిలి వేయండి. అనంతరం ఇష్టపూర్వకముగా పాల్గొన దలచిన వారిని మాత్రమే తమ వెంట తీసుకెళ్లండి. వారికి సహకరించండి. కావున అమీర్ ముఆవియహ్ అలాగే చేశారు. వారు అబ్దుల్లాహ్ బిన్ ఖైస్ జాసిని నావిక దళానికి సైన్యాధ్యక్షునిగా నియమించారు. వారు వేసవి కాలములో, చలి కాలములో సుమారు 50 యుద్ధములు చేశారు. ఈ యుద్ధములన్నిటిలో ఒక్క ముస్లిం సైనికుడు కూడ నీటిలో మునగలేదు, ఎలాంటి నష్టము వాటిల్ల లేదు. (తారీఖే తబ్రీ, సంపుటి 5, పుట 97, ...... ఘజ్వాతు ముఆవియా అయ్యాహ్).

ప్రవర్తనల పరంగా అందరికంటే ఎక్కువ హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హ్రజత్ ఉస్మాన్ రజి పోలి వుండిరని కథనములలో హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపినట్లు గలదు. హ్రజత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఉస్మాన్ రజి ఇట్లు ఉల్లేఖించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుమార్తె వద్దకు వచ్చిరి. వారు హ్రజత్ ఉస్మాన్ రజి తల కడుగుచున్నారు. వారిట్లు ఉపదేశించిరి. ఓ నా కుమార్తె! అబూఅబ్దుల్లాహ్ రజిఅనగా ఉస్మాన్‌తో ఇలాగే మంచిగా వ్యవహరించుము. ఎందుకనగా వారు నా అనుచరులలో అందరికంటే ఎక్కువ నాతో ప్రవర్తనల పరంగా

నన్ను పోలివున్నారు. (మజ్మూఅ జవాహిద్‌వ ముంబల్ ఫవాహిద్ సంపుటి 7, పుట 58, కితాబుల్ మనాకిబ్, బాబ్ మా జాఅ ఫి ఖులఖుహు హదీస్ 14500, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

హజ్రత్ యహ్యా బిన్  అబ్దుర్రహ్మాన్ బిన్ హాతిబ్ ఇట్లు ఉల్లేఖించారు. నా తండ్రి ఇట్లనుచుండగా నేను విన్నాను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో విషయమును పూర్తిగా చాలా అందముగా ప్రస్తావించుటలో హజ్రత్ ఉస్మాన్ రజి కంటే గొప్పవారిని నేను మరెవరిని చూడలేదు. కాని వారు ఎక్కువగా మాట్లాడక పోయేవారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 32, ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, దారుల్ అహ్‌యా అత్తారాసుల్ అరబి బెహ్‌రూత్ 1996).

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇట్లు ఉల్లేఖించారు. నేను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె అయిన హజ్రత్ రుఖయ్యహ్ రజిసేవలో హాజరైతిని. బహుశా హజ్రత్ రుఖయ్యహ్ కాక హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ రజికావచ్చును. ఎందుకనగా కథనముల ప్రకారము బదర్ యుద్ధము సందర్భమున హజ్రత్ రుఖయ్యహ్ రజి మృతి చెందారు. బదర్ యుద్ధము జరిగిన ఐదు సంవత్సరముల తర్వాత హజ్రత్ అబూహురైరహ్ విశ్వసించిరి. కావున హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ రజి కావచ్చును. ఎందుకనగా వారు హిజ్రి 9వ సంవత్సరములో మృతి చెందారు. ఏదిఏమైనప్పటికి కథనము ఇట్లు గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె అయిన హజ్రత్ ఉస్మాన్ సతీమణి సేవలోకి నేను హాజరవగా వారి చేతిలో దువ్వెన వుండెను. వారిట్లు తెలిపిరి. ఇప్పుడు నా వద్ద నుండి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వెళ్లిపోయారు. నేను వారి తలను దువ్వినాను. అప్పుడు వారు నన్ను ఇట్లడిగిరి. అబూఅబ్దుల్లాహ్ అనగా ఉస్మాన్ నీకు ఎలా అనిపించాడు. చాలా గొప్పగా అని నేను సమాధానమిచ్చితిని. బదులుగా వారిట్లనిరి. నవ్వు కూడ వారితో మర్యాదగా ప్రవర్తింపుము. ఎందుకనగా వారు నా అనుచరులలో అందరికంటే ఎక్కువ నా ప్రవర్తనలను పోలివున్నారు. (మజ్మూఅ జవాహిద్‌వ ముంబల్ ఫవాహిద్ సంపుటి 7, పుట 58, కితాబుల్ మనాకిబ్, బాబ్ మా జాఅ ఫి ఖులఖుహు హదీస్ 14501, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

ఇక్కడ హజ్రత్ ఉస్మాన్ ప్రస్తావనను ముగిస్తున్నాను. నేడు కూడ నేను కొన్ని జనాజాలు చదివిస్తాను. వారి గురించి ప్రస్తావించదలచితిని. మొదటి జనాజ ముబష్షిర్ అహ్మద్ రంగ్ ముఅల్లిమ్ గారిది. వీరు అహ్మద్ బఖ్ష్ గారి కుమారులు. మార్చి 10వ తేదీన సహజ మరణ ము పొందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరు బస్తీ రందాౘ జిల్లా డేరా ఘాజీఖాన్ నివాసులు. జన్మతః అహ్మదీయులు. 1990 సం॥లో థర్‌పార్కర్ నుండి ముఅల్లిమ్ వఖ్ఫె జదీద్‌గా తమ సేవ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం వివిధ చోట్ల ముఅల్లిమ్‌గా, ఇన్స్‌పెక్టర్‌గా వీరు పని చేశారు. వారిని ఎక్కడికి పంపినా ఎల్లప్పుడు విధేయతతో వ్యవహరించారు. ఎలాంటి సాకులు చెప్పలేదు. అంకితమును ఎల్లప్పుడు విశ్వసనీయతతో పూర్తి చేశారు. తమవారు ఇతరులు సైతం వారి గురించి ఇట్లు వ్రాశారు. చాలా శ్రమ జీవి. దుఆలు చేసేవారు. క్రమం తప్పకుండా తహజ్జుద్ చదివేవారు. మంచిగా ప్రచారము చేసేవారు. మంచి ఉపన్యాసకులు. కలిసి మెలిసి వుంవేడారు. అతిథిమర్యాదలు చేసేవారు. హాస్య స్వభావము కలిగి వుండిరి. నిరాడంబరులు. మృదుస్వభావముతో, తిన్యని పద్ధతిలో మాట్లాడేవారు. జమాఅత్ వ్యవస్థ, ఖిలాఫత్ వ్యవస్థకు వ్యతిరేకంగా ఎవరైనా ఏమైనా మాట్లాడినచో వెంటనే నగ్న ఖడ్గముగా నిలిచేవారు. అతని తప్పును సరిదిద్దనిదే అక్కడి నుండి లేదా ఆ సమావేశము నుండి నిలబడేవారు కాదు. వారి జ్ఞాపకార్థం భార్యతో పాటు ఇద్దరు కుమారులు ముగ్గురు కుమార్తెలున్నారు. వారి చిన్న కుమారుడు చి॥ షాజిల్ అహ్మద్ జామిఅహ్ అహ్మదియ్యహ్ రబ్వాలో నాలుగవ సంవత్సర విద్యార్థిగా వున్నాడు. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

మరో జనాజ అనగా ప్రస్తావన మునీర్ ఫరఖ్ గారిది. వీరు మాజీ అమీర్ జిల్లా ఇస్లామాబాద్. వీరు సుదీర్ఘ కాలము నుండి అనారోగ్యముతో బాధపడుతు మార్చి 9 వ తేదీన కెనడాలో 84 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరు 1/9 భాగము వసియ్యత్ చేసి వుండిరి. మునీర్ ఫరఖ్ అంజనీర్ గారి దాదా పేరు హజ్రత్ మున్షీ అహ్మద్ బఖ్ష్ కాగా వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులుగా వుండిరి. వారు ఖాదియాన్ వెళ్లి జల్స సాలానా 1903లో బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి. వీరి తండ్రి పేరు డాక్టర్ చౌధ్రీ అబ్దుల్ అహద్ కాగా వారు వ్యవసాయములో పి.ఎచ్.డి. చేసి వుండిరి. ఆ కాలములో పి.ఎచ్.డి. చేసుట చాలా తెలివిగల విద్యార్థుల పని మాత్రమే. వారు పి.ఎచ్.డి. చేసిరి. కొంత కాలము వరకు అమీర్ జామఅత్ లాయిల్‌పూర్‌గా సేవలందించు అనుగ్రహము పొందారు. 1944 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని అహ్మది నవయువకులు ప్రత్యేకంగా శాస్త్రజ్ఞులు ధార్మిక సేవ కొరకు ముందుకు రావాలని పిలుపునిచ్చిరి. అప్పుడు ఈ డాక్టర్ మునీర్ ఫర్ఖ్ గారి తండ్రి కూడ తమను అంకితం చేసిరి. ప్రభుత్వ ఉద్యోగము విడిచి కుటుంబ సభ్యులతో సహా ఖాదియాన్ వలస వచ్చిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని ప్రత్యక్ష పర్యవేక్షణలో ఫజ్లె ఉమర్ రిసర్చ్ ఇన్సిటిట్యూట్ ఏర్పాటయ్యెను. హుజూర్ వారిని డైరెక్టర్ ఫజ్లె ఉమర్ రిసర్చ్ ఇన్సిటిట్యూట్ గా నియమించిరి. దీనికి తోడుగా వారు తాలీముల్ ఇస్లాం కాలెజ్‌లో సైన్ టీచర్‌గా కూడ నియమించబడిరి.

ఫరఖ్ గారు యూనివర్సిటి ఆఫ్ ఇంజనీరింగ్ ఏండ్ టెక్నాలోజీ నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పట్టా పొందారు. అనంతరం వివిధ ప్రాంతాలలో పనులు చేశారు. ఆ తరువాత పాకిస్తాన్ ప్రభుత్వంలో టెలిగ్రాఫ్ అండ్ టెలిఫోన్ డిపార్ట్‌మెంట్‌లో ప్రభుత్వ ఉద్యోగం ప్రారంభించారు. ఈ ఉద్యోగ కాలంలో వారు దేశంలోని అనేక నగరాలలో సేవలందించారు. అనేక దేశాలలో పాకిస్తాన్ దేశ ప్రాతినిధ్యంను వహించారు. 1997లో డైరెక్టర్ జనరల్ పాకిస్తాన్ టెలి కమ్యూనికేషన్ లిమిటెడ్ స్థాయిలో పదవి విరమణ పొందారు. వారికి శ్రీమతి, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తేలు గలరు. అల్లాహ్ తాలా వారి సంతానాన్ని కూడ వారి అడుగుజాడలలో నడిపించుగాకా!.

రావల్‌పిండిలో ఉధ్యోగం చేస్తున్న సమయంలో అక్కడ ఖాయిద్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్యగా కూడ సేవలందించారు. ఆ కాలంలో 1974వ సంవత్సరం, అత్యంత క్లిష్టమైన సంవత్సరం. మొత్తానికి వారికి ఆ కాలంలో కూడ సేవలందించు భాగ్యము లభించినది. 1990లో నాయిబ్ అమీర్ అవ్వల్‌గా సేవలందించు భాగ్యము లభించినది. వారు పదవి విరమణ పొందిన తరువాతయే జీవితాన్ని అంకితం చేశారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాహ్‌బే  రహ్మ కాలంలో స్వయముగా జీవితాన్ని అంకితం చేయగా, హుజూర్ ఆమోదించారు. ఆ తరువాత 1999లో అమీర్ జమాఅత్‌గా ఇస్లామాబాధ్ నగరానికి మరియు జిల్లాకు కొనసాగారు. రబ్వాలో వారు డైలింగ్ సౌకర్యాన్ని నేరుగా అందించడం కొరకు వారు డిజిటల్ ఎక్స్‌చెంజ్‌ను ఏర్పాటు చేయడంలో చాలా కృషి చేశారు. అదే విధముగా మర్కజీ ఫైనాన్స్ కమిటిలో సభ్యులుగా కొనసాగారు. 1996లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ వీరిని ఫజలే ఉమర్ ఫౌండేషన్‌కు డైరెక్టర్‌గా నియమించారు. అలా వారు తమ తుది శ్వాస వరకు ఆ బాధ్యతలను నెరవేర్చారు. 1980లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ కాలంలో అన్యదేశస్తులకు అనుకూలముగా ఉండడం కోసం ఆయా దేశాల భాషలలో జల్సా సాలాన ఉపన్యాసాలను అనువాదించబడు కార్యక్రమం ప్రారంభించనప్పుడు అహ్మదీయ ఇంజనీర్ల ఒక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అందులో వారు చాలా గొప్పగా కృషి చేశారు. ఎంతో ఉత్తమైన సేవలందించు భాగ్యమును వారు పొందారు. ఆ బృందానికి పర్యవేక్షకులుగా కూడ మునీర్ ఫరఖ్ గారే కొనసాగారు. ఏప్రిల్ 1984లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ ఇంగ్లాండ్‌కు ప్రస్థానం చేసినప్పుడు ఇంగ్లాండ్ జల్సా సాలానలో కూడ ప్రతి సంవత్సరము పాల్గొనేవారు. అనువాద బాధ్యతలు వారికి అప్పగించబడేవి. ప్రజల వరకు అనువాదంను చేరవేసేవారు. ఈ బాధ్యతను కూడ వారు ఎంతో గొప్పగా నెరవేర్చినారు. చాలా బాధ్యతతో పనులు చేసేవారు. వారి పదవి కాలంలోనే ఇస్లామాబాద్‌లో భవన నిర్మాణములు చాలా ఎక్కువగా చేపట్టారు.

వారి కుమారుడొకరు ఇలా తెలిపారు: జమాఅత్ కార్యక్రమాలలో పిల్లలు కూడ పాల్గొనాలని ఎంతో ఉత్సాహ పర్చేవారు. ప్రభుత్వ ఉధ్యోగంచేస్తూ కూడ జమాఅత్ సేవలో కూడ చాలా ముందుండేవారు. ఉధ్యోగం నుండి నేరుగా జమాఅత్ కార్యాలయమునకు వచ్చేవారు, జమాఅత్ బాధ్యతలను చేపట్టేవారు. ప్రతి సంవత్సరం జల్సా సాలాన యు.కే కొరకు సెలవులను దాచిపెట్టుకునేవారు. ఉధ్యోగం చేస్తున్న సమంలో అహ్మదియ్యత్‌ను స్వీకరించడం వలన వారి నియామకం సుదూర ప్రాంతమైన డేరా ఇస్మాయిల్ ఖాన్‌లో జరిగింది. అప్పటి ప్రధాన మంత్రి భుట్టో వారిని మరల ఎన్నడు కూడ ఇస్లామాబాద్‌కు తీసుకరాకుడదని ఆదేశించారు. కాని అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారి నియామకం మరల ఇస్లామాబాద్‌లోనే జరిగింది. అక్కడి నుండే వారు పాకిస్తాన్ దేశ ప్రతినిధిగా అనేక దేశాలలో పాల్గొన్నారు. అల్లాహ్ తాలా వీరిని కూడ కరుణించుగాకా!, వీరి స్థాయిని పెంచునుగాకా!.

ప్రస్తావించబడు జనాజ బ్రిగేడియర్ రిటైర్డ్ ముహమ్మద్ లతీఫ్ గారిది. వీరు రవాల్‌పిండి జిల్లాకు మాజి అమీర్‌లు. ఫిబ్రవరి 28న 77 సంవత్సరాల వయస్సులో మృతిచెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. బ్రిడేగియర్ లతీఫ్ గారు తమ తండ్రితో పాటు సుమారు 1955లో అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. బ్రిగేడియర్ గారి తండ్రి 2000ల సంవత్సరంలో మృతిచెందారు. ఆ తరువాత వారి వంశంలోనే బ్రిగేడియర్ గారి కుటుంబం ఒక్కటే అహ్మదియ్యులుగా కొనసాగుతు వచ్చారు. వీరి జ్ఞాపకార్థం వీరి శ్రీమతితో పాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు గలరు. అల్లాహ్ తాలా వారికి కూడ వారి తండ్రి అడుగుజాడులో నడుచు భాగ్యమును కల్పించుగాకా!.

2000వ సంవత్సరంలో తమ రిటైర్‌మెంట్ తరువాతవీరు పూర్తి స్థాయిలో జమాఅత్‌కు సేవలందంచుటకు అంకితమైపోయారు. సెక్రటరి అమూరే ఆమా, నాయిబ్ అమీర్ జిల్లారావల్‌పిండిగా కొనసాగారు. 2019 నుండి 2021 మరణం వరకు రావల్‌పిండి జిల్లా అమీర్‌గా కొనసాగారు. సుమారు 20 సంవత్సరాల వరకు వారికి జమాఅత్ సేవ చేయు భాగ్యము లభించినది. ఎంతో సానుభూతి పరులు, పేదవారి పట్ల శ్రద్ధ కల్గినవారు, జమాఅత్ సేవలను దైవానుగ్రహంగా భావించి సేవలందించేవారు. తమ పిల్లలకు కూడ ఈ విషయాలనే నేర్పించేవారు. చివరి దశలో అనారోగ్యముగా ఉన్నప్పటికి కూడ మర్కజ్ నుండి ఏ పదవి దారుడు పిలిచిన వెంటనే వెళ్ళేవారు. అనారోగ్యమును పట్టించుకునేవారు కాదు. వారికి క్యాన్సర్ ఉన్నది. వైద్యం కూడ కొనసాగుచున్నది. అయినా కూడ సేవలందించుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండేవారు. ఎన్నడు కూడ కాదనలేదు. అల్లాహ్ తాలా వీరిని కూడ కరుణించుగాకా, వీరి స్థాయిని కూడ పెంచునుగాకా!.

ప్రస్తావించబడు జనాజ గౌ॥ కౌనక్ బెక్ ఉముర్ బైకౌవ్ గారిది. వీరు ఖర్గజిస్తాన్‌కు చెందిన అహ్మదీయులు. ఫిబ్రవరి 22వ తేదినా 67 సంవత్సరాల వయస్సులో మృతి

| హదీస్ వాఖ్యములు | "ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను" (అబూ దావూద్, కితాబుల్ మనాసిక్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad

దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 22, APR 2021 Issue No. 16.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. ఖర్గజిస్తాన్ నేషనల్ ప్రెసిడెంట్ ఇల్యాస్ కుబాటో ఈ విధముగా వ్రాసారు: ఈ భవదీయుడికి కౌనక్ బైకొవ్ గారితో 15 సంవత్సరాల అనుబంధము గలదు. మృతులు జమాఅత్ అహ్మదియ్య ఖర్గజిస్తాన్ ప్రారంభ అహ్మదీయులు. మృతులు 2000ల సంవత్సరంలో అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. మృతులు స్వచ్ఛమైన, వినమ్రత గల అహ్మదీయులు. జమాఅత్ కార్యక్రమాలలో తప్పకుండా పాల్గొనేవారు. క్రమతప్పకుండా జమాఅత్ చందాలలో, ఇతర ఆర్థిక ప్రోత్సహాకాలలో చురుగా భాగస్వాములయ్యేవారు. సమయానికి తమ వాగ్దానంను నెరవేర్చేవారు. సమయ పాలనగా ఐదు పూటల నమాజ్‌లను సల్పేవారు. క్రమం తప్పకుండా తహాజ్జుద్ సల్పేవారు. సోవియట్ యూనిన్ కొనసాగుచున్న కాలంలో వీరు యువకులుగా ఉండేవారు, కావున దేశంలోని గొప్పగొప్ప వ్యవస్థలలో , వ్యాపార సంస్థలలో ఉన్నత పదవులను చేపట్టారు. తమ న్యాసత్వము, మంచితనం, కృషి వలన అందురు వారిని ప్రశంసించేవారు. చివరి రోజులలో ఏ పని చేయలేని స్థితిలో పుస్తకాలను విక్రయించేవారు, ప్రత్యేకించి ఇస్లామీయ పుస్తకాలను విక్రయించేవారు. ఖర్గజిస్తాన్‌లో అహ్మదియ్య జమాఅత్‌పై ఆంక్షలు విధించుటకు ముందు వీరు జమాఅత్ పుస్తకాలు మరియు అనువాదించబడిన ఖుర్ఆన్ గ్రంథమును ప్రజలలో పంచిపెట్టేవారు. వీరి ప్రచారం వలన అనేక మందికి అహ్మదియ్య సందేశాన్ని అందించారు. మృతులు తమ జ్ఞాపకార్థముగా శ్రీమతిని ఏడు సంవత్సరాల కుమారుడిని వదిలి వెళ్ళారు. వారికి వీరు రెండవ శ్రీమతి, మొదటి శ్రీమతికి విడాకులు ఇచ్చారు. వారికి కూడ పిల్లలు ఉన్నారు, కాని బహుశా వారి పిల్లలు అహ్మదీయులు కాదు. అల్లాహ్ తాలా వీరిని కూడ కరుణించుగాకా!, వీరి స్థాయిని కూడ పెంచుగాకా!.

ముబల్లిఫ్ గారు ఇలా వ్రాసారు: రష్యన్ భాషలో ఖుర్ఆన్ కరీం అనువాదంను ప్రచురించినప్పుడు వారు కొన్ని తప్పులను గుర్తించారు. అందుకు నేను వారితో పూర్తి ఖుర్ఆన్‌ను ఒక్కసారి చదివి పొరపాట్లను గుర్తించమని కోరగా వారు కేవలం 15 రోజులలోనే పూర్తి ఖుర్ఆన్ అనువాదంను చదివి పొరపాట్లను గుర్తించారు. మరల ముఖల్లిఫ్ గారు ఇలా వ్రాసారు: నమాజ్ కొరకు ఎంతో శ్రద్ధతో వజూ చేసేవారు. వారు నమాజ్ సల్పుచుండగా చూసినచో ఈర్ష కల్గుతుంది. అజ్‌గేంబాఇఫ్‌ఆర్తుర్ గారు ఈ విధముగా వ్రాసారు: వాస్తవానికి కౌనిక్ బైయక్ గారే నాకు అహ్మదియ్య సందేశాన్ని అందించారు. నేను ప్రశ్నలు వేసినప్పుడు అద్భుతమైన సమాధానాలు ఇచ్చేవారు. వారి సమాధానాలు లాజిక్ మరియు విజ్ఞత మరియు వివేకంతో నిండి యుండును. గౌ॥ కౌనైక్ బేక్ గారు చాలా ఉత్తమ లక్షణాలను కల్గిన వారు. సహనశీలురు, మహోన్నతులు. వారి సుగుణాలు, ప్రత్యేకతలను చూసే నేను అహ్మదియ్యత్‌ను స్వీకరించాను. నేను వారిని నఫిలి రోజా ఉండాలని, దుఆలు చేయాలని సూచించగా వారు సోమవారం మరియు గురువారం క్రమం తప్పకుండా ఉపవాసాలు ఉండేవారు. వారంలో ఒక ఉపవాసంనే పాటించండి అని వారికి తెలుపగా నేను సోమవారం, గురువారం రెండు రోజులు ఉపవాసం ఉంటాను, తద్వారా వర్తమాన ఖలీఫాగారి ఆదేశాలను పాటించిన వాడినైతాను అని సమాధానం ఇచ్చేవారు. ఖిలాఫత్ పట్ల అమితమైన అభిమానం గలవారు. ఎంతో సంతోషంగా ఉండేవారు. ముందుగా తెల్పినట్లుగా ఎంతో ఆసక్తితో ప్రచారం చేసేవారు. అల్లాహ్ తాలా వారిని కూడ కరుణించుగాకా! వారి స్థాయిని అంతస్తులను పెంచుగాకా!, అల్లాహ్ తాలా మృతులందరి స్థాయిని పెంచుగాకా!, వారి సంతానానికి వారి పూర్వికులు పుణ్యమార్గములను అనుసరించు భాగ్యమును కల్గించుగాకా!. (ఆమీన్).

---

(6వ పేజి తరువాత చదవండి) ఇజ్రాయిల్ ఏర్పడిన అనంతరం వారి వంశము దమిష్క్ వలస పోయెను. మృతులు చాలా వినమ్రులైన అహ్మదీయునిగా వుండిరి. నమాజ్, ఉపవాసములను పాటించేవారు. చందాలు క్రమం తప్పకుండా చెల్లించేవారు. ఖిలాఫత్ పట్ల అభిమానము కలిగి వుండిరి. జమాఅత్ సేవా కార్యక్రమాలలో ముందంజలో వుండేవారు. పేదవారైనను ఇతరులకు సహాయము చేసేవారు. ఎంతో సానుభూతిపరులు, పుణ్యులైన వ్యక్తులు. మృతుడు ఇద్దరు భార్యలను, ముగ్గురు చిన్న కుమార్తెలను తమ జ్ఞాపకార్థం వీడారు. ఇద్దరు కుమార్తెలు వఖ్ఫె నౌలో వున్నారు.

వసీమ్ ముహమ్మద్ సదర్ జమాఅత్ ఇట్లు తెలిపిరి. వారి సేవలు అవసరమున్నప్పుడు రోగులను, క్షతగాత్రులను ఆసుపత్రికి చేర్చాలని వారికి సూచించబడేది. సిరియా పరిస్థితులు క్లిష్టంగా వున్నను వీరు నిరభ్యంతరంగా ఈ సేవలందించేవారు. కార్యవర్గ సమితి సభ్యులను పర్యటనలో తీసుకెళ్లేవారు. అవసరమొచ్చినప్పుడు సత్వరమే చేరుకొని చాలా ఆనందముతో సేవలందించేవారు. ఒక ఆసక్తితో ఈ పనులన్ని చేసేవారు. చందాలు చాలా శ్రద్ధతో చెల్లించేవారు. చివరి సం॥లో చాలా పెరిగిపోయెను. అహ్మదీయులకు ఆర్థికంగా సహాయమందించేవారు. మృతులు తమ సాదాతనము, తక్కువ మాట్లాడుట, వినయము, ప్రజా సేవ, సదుద్దేశము వలన అందరిపై మంచి ప్రభావము చూపిరి. మృతుని భార్య ఖదీజా అలీ గారిట్లనిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము నా భర్త చాలా వినమ్రులైన అహ్మదీయులు. జమాఅత్‌ను చాలా అభిమానించేవారు. ప్రజలకు సహాయము చేసి వారు చాలా సంతోషించేవారు. ఇంటి పనులలో నాకు చేదోడు వాదోడుగా వుండేది. తమ కుమార్తెలను చాలా ప్రేమించేవారు. వారి శిక్షణ పట్ల చాలా శ్రద్ధ వహించేవారు. వారితో కూర్చొని చాలా సమయము వరకు జమాఅత్ గురించి మాట్లాడేవారు. అల్లాహ్ తఆలా కృపానుసారము వారు తమ చివరి సం॥ను జమాఅత్ సేవలో గడిపిరి. ఇందుకు వారు చాలా ఆనందించేవారు. వారి చిన్నమ్మ (ఖాలా) వరుస సోదరుడు అక్రమ్ సల్మాన్ గారిట్లు తెలిపిరి. బైఅత్ కంటే ముందు కూడ మేము మృతుని గొప్ప సత్ప్రవర్తనలకు సాక్ష్యముగా వున్నాము. వారి ఆర్థిక పరిస్థితులు అంత బాగా లేకున్నను తమ పేద బంధువులకు సహాయమందించేవారు. నన్ను అత్యంత ప్రభావితం చేసిన విషయమేమనగా ఒకసారి వారికి మంచి ఉద్యోగము లభించెను. దాని వలన వారి అప్పులన్ని తీరిపోయెను. ఈ చిన్నమ్మ వరుస సోదరుడు ఇట్లు తెలుపుతున్నాడు. అనంతరం వారు ధనము ప్రోగు చేసుకునే బదులు మా పేద చిన్నమ్మలకు చాలా భారీ నగదు చెల్లించిరి. వారిట్లనేవారు. నా ఆరోగ్యము మంచిగున్నది. నాకు అప్పులు లేవు. కావున నేను ధనికుణ్ణి. కావున మిగులు ధనమును నేను అవసరమున్న వారి కొరకు ఖర్చు చేయదలచితిని. ఈ విషయము నన్ను ఆశ్చర్యానికి గురి చేసినది. ఇటువంటి ఆర్థిక సహనము, ధన త్యాగ శక్తిని నా జీవితంలో మరెవరిలో చూడలేదు. ఇంకా వారిట్లు తెలిపిరి. మేమిద్దరం బైఅత్ చేసిన తర్వాత మా బోధన, శిక్షణ, ఖిలాఫత్‌తో మమ్ములను జోడించుటకు చాలా కష్ట పడిరి. ఖిలాఫత్ శుభముల నుండి ప్రయోజనము పొందు మంచి ప్రభావిత సంఘటనలు వినిపించేవారు. తద్వారా మా హృదయములలో ఖిలాఫత్ ప్రేమ స్థాపించిరి. జామిఅహ్ కెనడాలో ఉపాధ్యాయులైన వీరి సోదరుడు ము'తజ్ ఖజఖ్ గారిట్లు తెలిపిరి. కీ॥ శే॥ నా సోదరుడు చాలా వినమ్రులు. ఖిలాఫత్‌ను చాలా ప్రేమించేవారు. మా తాత ముత్తాతలు అహ్మదీయులైనను మాకు అహ్మదియ్యత్ గురించి అంతగా అవగాహన లేకుండెను. నా సోదరుడు తమ దాద (తాత) ఖిజర్ ఖజఖ్ గారి జనాజ నమాజ్‌లో పాల్గొనుటకు హలబ్ నగరము నుండి దమిష్క్ వెళ్లిరి. అక్కడ అహ్మదీయులతో భేటి అయిరి. జమాఅత్ గురించి సంభాషించుకొనిరి. తిరిగి వచ్చిన తర్వాత నేను చూశాను. వారు సజ్దాలలో చాలా ఎక్కువ రోధించడం మొదలు పెట్టిరి. ఈ ఆకస్మిక మార్పు వలన నేను చాలా ఆశ్చర్యానికి గురైతిని. దీని కారణము అడగ్గా వారు నాకు కూడ జమాఅత్ పరిచయం చేసిరి. అనంతరం ఇట్లనిరి. నేను పరిశోధించాను. గతంలో పేరుకే అహ్మదీయులుగా వుంటిమి. కాని జమాఅత్ బోధన ఏమిటని ఇప్పుడు సరిగ్గా పరిశోధించగా ఒక దివ్య స్వప్నము చూసి మరల నేను బైఅత్ చేశాను. నా బైఅత్‌లో నా సోదరుని సత్యమార్పు కీలక పాత్ర పోషించెను. మరల అనగా ఒకటి మొదటి నుండి వంశపారపంగా ఆచారముగా అహ్మదీగా చెలిమణి అవుతుండిరి. కాని ఆచరణరూపంలో అహ్మదీయులుగా లేకుండిరి. కావున అర్థము చేసుకొని మరల బైఅత్ చేసిరి. మృతునికి ప్రచార ఉత్సాహము చాలా వుండెను. వర్తమాన ఖలీఫా కొరకు చాలా దుఆలు చేసేవారు. వసియ్యత్ వ్యవస్థలో చేరిరి. తన మృతువ్యు సమీస్తుందని మృతునికి తెలిసిపోయెను. ఆ విషయమును వారు మృతి చెందక ముందు కొన్ని రోజుల క్రితం తమ తల్లి గారికి, తమ భార్యలకు తెలియజేసిరి.

మరో జనాజ గౌ॥ ఫర్‌హత్ నసీమ్ రబ్వా గారిది. వీరు గౌ॥ ముహమ్మద్ ఇబ్రాహీమ్ హనీఫ్ గారి భార్య. మాస్టర్ గారు చౌధ్రీగా ప్రసిద్ధి చెందిరి. డిసంబర్ 26వ తేదీన 86 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతురాలి తండ్రి హ్రజత్ మియాc ఇల్మ్ దీన్ గారు, దాద హ్రజత్ మియాc ఖుత్బుద్దీన్ గారు లోధీ నన్‌గల్ జిల్లా గుర్దాస్‌పూర్ నివాసులు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు. మృతురాలు అనేక విశిష్టతలు కలిగి వుండిరి. నమాజ్, ఉపవాసములు పాటించేవారు. తహజ్జుద్ సలుపేవారు. సహనము, కృతజ్ఞత, దుఆ, సాదాతనమునకు మారు పేరు. పేదల పెన్నిధి. ఖిలాఫత్ పట్ల ఎంతో విశ్వాసము కలిగి వుండిరి. సత్యవంతురాలు. ఆర్థిక పిలుపులలో అహమహమికతో పాల్గొనేవారు. అనేకసార్లు వివిధ పిలుపులలో తమ ఆభరణములు చెల్లించు అనుగ్రహము పొందిరి. మృతురాలు వసియ్యత్ చేసిరి. వీరి జ్ఞాపకార్థం ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు. అనేక మంది మనువలు మనువరాళ్లు వున్నారు. వీరి ఇద్దరి మనుమళ్లు మురబ్బి సిల్సిలహ్‌గా కూడ వున్నారు. ఒక కుమారుడు కూడ మురబ్బి సిల్సిలహ్‌గా వున్నాడు. అల్లాహ్ తఆలా మృతురాలితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! ఈ మృతులందరితో అల్లాహ్ తఆలా క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! వీరందరి స్థాయి అంతస్థులను పెంచుగాక!.

---

**సద్కతుల్ ఫితర్ చెల్లింపులు:**

అల్ హందులిల్లాహి, శుభప్రదమైన రమజాన్ మాసం ఏప్రిల్ రెండవ వారం నుండి ప్రారంభమైనది. ఇస్లాంలో ఫిత్రాన చెల్లించుటకు ఒక ప్రామాణికం గలదు. అదేమనగా ఒక సాఅ అనగా రెండు కిలోల 750 గ్రాముల ధాన్యము. కావున జమాఅత్ సభ్యులు ఈ ప్రామాణికమును అనుసరించి రమజాన్ మాసపు మొదటి లేదా రెండవ దశకంలో సద్కతుల్ ఫితర్ చెల్లించుటకు ప్రయత్నించగలరు.

భారతదేశంలో ఉన్నటు వంటి వివిధ రాష్ట్రాలలో గోదుమలు, భియ్యం రేట్లు ఒక్కొక్క చోట ఒక్కొక్క విధముగా ఉన్నందున ప్రాంతీయ ధరలకు అనుగుణముగా ఫిత్రానాను చెల్లించగలరు. ఆంధ్రా మరియు తెలంగాణ ప్రజలకు ఈ సంవత్సరం సద్కాతుల్ ఫితర్ ఒక్కొక్కరికి 80/-గా నిర్ణయించడం జరిగింది. కావున జమాఅత్ సభ్యులందరు తప్పకుండా చెల్లించగలరు.

మీ మీ ప్రాంతములో పేదవారు, నిస్సహాయులు ఉన్నచో వసూలు చేసిన సద్కతుల్ ఫితర్ నుండి 90% వరకు ప్రాంతీయ మజ్లిస్ ఆమిలా నిర్ణయం మేరకు వారి కొరకు ఖర్చు చేయవచ్చును. మిగిలిన 10% నగదును తప్పకుండా మర్కజ్‌కు పంపించగలరు.

ఫిత్రానా నగదును మస్జిద్ మరమతుల కొరకు ఖర్చు చేయుటకు ఎట్టి పరిస్థితులలో అనుమతి ఉండదు.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz